కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం 21, మార్చి 2026 | 16 పేజీలు



## బడ్జెట్‌లో అన్ని వర్గాలకు పెద్దపీట



దళిత సంక్షేమానికి పెద్ద ఎత్తున కేటాయింపులు

దళిత, గిరిజన సమగ్రాభివృద్ధికి కాంగ్రెస్ బడ్జెట్ దిశానిర్దేశం.. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

16లో




# అకాల వర్ష బీభత్సం

## ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్,వరంగల్‌లో పంట నష్టం

కరీంనగర్ బ్యూరో,ప్రభాతవార్త: గత మూడు రోజులుగా కురిసిన అకాల వర్షాలు,ఈదురు గాలులు,వడగళ్ల వానలు ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్,వరంగల్ జిల్లాల్లో రైతులకు కన్నీరు మిగిల్చాయి. కోతకు సిద్ధంగా ఉన్న వరి, మొక్కజొన్న పంటలు నేలకొరగడంతో పాటు, మార్కెట్ యార్డుల్లో ఉన్న ధాన్యం తడిసి ముద్దయింది.

2లో



# బడి తోట.. పోషకాల బాట...

*ఆదర్శంగా నిలుస్తున్న బీర్‌పూర్ ప్రాథమిక పాఠశాల..*

*రెండేళ్లుగా సేంద్రియ సాగు.. విద్యార్థులకు పోషకాహారం*

*పాఠశాల అభివృద్ధిలో ప్రధానోపాధ్యాయులు*

*జూపాక సుదర్శన్ ప్రత్యేక కృషి*

2లో

బీర్ పూర్ ప్రభాత వార్త. చదువులమ్మ తల్లి గుడిలో అక్షరాలతో పాటు ఆరోగ్య సూత్రాలను కూడా నేర్పిస్తున్నారు ఆ ప్రధానోపాధ్యాయుడు. కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా, విద్యార్థులకు పోషకాహారం అందించాలనే లక్ష్యంతో పాఠశాల ఆవరణనే ఒక పచ్చని నందనవనంగా మార్చేశారు. జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండల కేంద్రంలోని పీ.ఎం.శ్రీ ప్రాథమిక పాఠశాల హెచ్.ఎం జూపాక సుదర్శన్ ప్రత్యేక కృషితో సాగు చేస్తున్న బడి తోట ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.

# నేడే రంజాన్...

## ముగిసిన రంజాన్ ఉపవాస దీక్షలు

## ఈద్గాల వద్ద ప్రత్యేక నమాజ్‌లు... విద్యుత్ వెలుగుల్లో మసీదులు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: ఆనంద సమయాలు చాలా ఉంటాయి మనిషి జీవితంలో... వాటిలో పండుగలు ప్రధానమైనవి. ఇవి అనాదిగా చలామణిలో ఉన్నవే. అయితే ముస్లింలు జరుపుకునే పండుగలు రెండు. ఒకటి ఈదుల్ ఫిత్ర్, ఈదుల్ అజహా... ఈదుల్ ఫిత్ర్ పండుగకు రమజాన్ నెలతో సంబంధం ఉండటంతో అదే పేరుతో రమజాన్ పండుగగా ప్రసిద్ధి గాంచింది. నిజానికి రమజాన్ అనేది సంవత్సరంలోని 12 నెలల్లో, తొమ్మిదో నెల పేరు. నెల మొత్తం ఉపవాసాలు పాటిస్తూ ఖురాన్ పఠిస్తూ, ధర్మబద్ధంగా జీవితాన్ని గడుపుతూ,దానధర్మాలు చేస్తూ, జాగారాలు చేసుకుం టూ సాగే ఉపవాస దీక్ష షవ్వాలు నెలవంక దర్శనమిచ్చిన తర్వాత చేసే నమాజ్ తో ముగిస్తుంది.



2లో

# ఇంకా పది రోజులే

*మావోయిస్టుల లొంగుబాట్లకు గడువు..*

*అగ్రనేత గణపతి.. మిశ్రీబిప్రి.. లొంగుబాటుపై అనుమానాలు.. ?*

*రెండు సంవత్సరాల కగార్ ఆపరేషన్..*

*౯౦శాతం సక్సెస్.. మావోయిస్టు పార్టీపై నిషేదం ఎత్తివేస్తారా..?*

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: భారతదేశంలో గత ఐదు దశాబ్దాల కాలంలో 16రాష్ట్రాలు, 200పైచిలుకు జిల్లాలలో నిషిద్ధ మావోయిస్టు పార్టీ, దాని అనుబంధ సంఘాలు చత్తీస్‌ఘడ్, జార్ఖండ్, ఒరిస్సా, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లాంటి రాష్ట్రాలలో సమాంతర ప్రభుత్వాలను నడిపి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకే ఒక దశలో దేశ అంతర్గత భద్రతకే ముప్పు వాటిల్లుతుందేమోనన్న దశలో కేంద్రంలోని



3లో

# అకాల వర్ష బీభత్సం

## అన్నదాతకు కన్నీరు..
## ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్,వరంగల్‌లో పంట నష్టం

**కరీంనగర్ బ్యూరో,ప్రభాతవార్త:** గత మూడు రోజులుగా కురిసిన అకాల వర్షాలు,ఈదురు గాలులు,వడగళ్ల వానలు ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్,వరంగల్ జిల్లాల్లో రైతులకు కన్నీరు మిగిల్చాయి. కోతకు సిద్ధంగా ఉన్న వరి, మొక్కజొన్న పంటలు నేలకొరగడంతో పాటు, మార్కెట్ యార్డుల్లో ఉన్న ధాన్యం తడిసి ముద్దయింది.

### ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పంట నష్టం:

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఈదురు గాలుల ధాటికి మొక్కజొన్న పంటకు తీవ్ర నష్టం వాటిల్లింది.వీణవంక, శంకరపట్నం, సైదాపూర్, కరీంనగర్ రూరల్ , కాల్వశ్రీరాంపూర్ మండలాల్లో పంట నష్టం జరిగినట్లు వ్యవసాయ శాఖ అధికారులు ప్రాథమికంగా గుర్తించారు.. కాల్వశ్రీరాంపూర్ మండలంలో సుమారు 500 ఎకరాలు, వీణవంకలో 260 ఎకరాల్లో మొక్కజొన్న దెబ్బతిన్నట్లు అధికారులు ప్రాథమిక అంచనా వేశారు.అదేవిధంగా మామిడి పూత,పిందెలు రాలిపోయాయి. సైదాపూర్ మండలంలో వరి పంటకు నష్టం జరిగింది.

### ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో:

వడగళ్ల వానతో వరి పంటకు దెబ్బతింది.. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో వడగళ్ల వాన విరుచుకుపడటంతో వేల ఎకరాల్లో పంట నష్టం జరిగింది. ముఖ్యంగా బోధన్ డివిజన్‌లోనే దాదాపు 1,520 ఎకరాల్లో పంట నష్టం జరుగగా అందులో 1,110 ఎకరాల వరి పంట ఉందనీ అధికారుల గణాంకాలు చెబుతున్నాయి..రుద్రూర్ (980 ఎకరాలు), సాలూర (360 ఎకరాలు) మండలాల్లో పంట నష్టం ఎక్కువగా ఉంది. సుమారు 891 మంది రైతులు బాధితులుగా గుర్తించబడ్డారు. ఆరబోసిన ధాన్యం వరద నీటిలో కొట్టుకుపోవడంతో రైతులు లబోదిబోమంటున్నారు.

### ఉమ్మడి వరంగల్ జిల్లా:

వరంగల్, హన్మకొండ జిల్లాల్లో ఈదురు గాలులు,వర్షం కారణంగా ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి.భీమదేవరపల్లి మండలంలో మామిడి తోటలు, మొక్కజొన్న చేలు నేలవాలాయి. వరంగల్ రూరల్ పరిధిలో కల్లాల్లో ఆరబోసిన మిర్చి, మొక్కజొన్న తడిసి ముద్దయ్యాయి.మరో రెండు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది.

### రైతుల డిమాండ్లు:

అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25,000 నుండి 30,000 వేల వరకు నష్టపరిహారం చెల్లించాలని రైతు సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి.అదేవిధంగా తడిసిన ధాన్యాన్ని కూడా నిబంధనలు సడలించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని బాధితులు కోరుతున్నారు. క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని అంచనా వేయడానికి వ్యవసాయ శాఖ అధికారులు సర్వే నిర్వహిస్తున్నారు.రైతులు వారి వివరాలను స్థానిక ఏఈఓలకు అందజేయాలని సూచించారు.పంట నష్టంపై నివేదికలు పరిశీలించిన అనంతరం,ప్రభుత్వం పరిహారంపై నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం....



# బడి తోట.. పోషకాల బాట...

## ఆదర్శంగా నిలుస్తున్న బీర్‌పూర్ ప్రాథమిక పాఠశాల..
## రెండేళ్లుగా సేంద్రియ సాగు..
## విద్యార్థులకు పోషకాహారం
## పాఠశాల అభివృద్ధిలో ప్రధానోపాధ్యాయులు
## జూపాక సుదర్శన్ ప్రత్యేక కృషి

**బీర్ పూర్ ప్రభాత వార్త.** చదువులమ్మ తల్లి గుడిలో అక్షరాలతో పాటు ఆరోగ్య సూత్రాలను కూడా నేర్పిస్తున్నారు ఆ ప్రధానోపాధ్యాయుడు. కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా, విద్యార్థులకు పోషకాహారం అందించాలనే లక్ష్యంతో పాఠశాల ఆవరణనే ఒక పచ్చని నందనవనంగా మార్చేశారు. జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండల కేంద్రంలోని పీ.ఎం.శ్రీ ప్రాథమిక పాఠశాల హెచ్.ఎం జూపాక సుదర్శన్ ప్రత్యేక కృషితో సాగు చేస్తున్న ఖబడి తోటఖ ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.

### రెండేళ్లుగా సేంద్రియ సాగు.. విద్యార్థులకు పోషకాహారం

రెండు సంవత్సరాల క్రితం ఈ పాఠశాలకు బదిలీపై వచ్చిన సుదర్శన్ గారు, గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో పోషకాహార లోపాన్ని గమనించారు. రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత అయిన ఆయన, ఈ సమస్యకు పరిష్కారంగా ఖబడి తోటఖ కు శ్రీకారం చుట్టారు. రసాయన ఎరువులు లేకుండా పూర్తి సేంద్రియ పద్ధతిలో కూరగాయలు పండిస్తూ, వాటిని మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు వడ్డిస్తున్నారు.

### వైవిధ్యమైన పంటలు పక్కా రక్షణ

పాఠశాల ఆవరణలో టమాటా, వంకాయ, బెండకాయ, బీరకాయ, సొరకాయ, కాలిఫ్లవర్, బీన్స్, క్యాబేజీ, బంగాళాదుంపలతో పాటు ఐరన్ అధికంగా ఉండే గోంగూర, పాలకూర, మెంతి, కొత్తిమీర వంటి ఆకుకూరలను సాగు చేస్తున్నారు. పశువుల దాడి నుండి మొక్కలను రక్షించడానికి చుట్టూ కంచెను కూడా ఏర్పాటు చేశారు. కూరగాయల తోటతో పాటు పాఠశాల ముందు భాగంలో ఏర్పాటు చేసిన ఫ్లవర్ గార్డెన్ ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తోంది.

### నీటి పొదుపులో స్మార్ట్ పద్ధతులు

"సేవ్ వాటర్ సేవ్ ఫ్యూచర్" నినాదంతో పాఠశాలలో నీటి సంరక్షణ చర్యలు చేపట్టారు.రెయిన్ వాటర్ హార్వెస్టింగ్,స్లాబ్ పై పడే వర్షపు నీటిని పైపుల ద్వారా ఇంకుడు గుంతలకు, తోటకు మళ్లిస్తున్నారు. అలాగే వేస్ట్ వాటర్ మేనేజ్‌మెంట్ కూడా పాటిస్తున్నారు. విద్యార్థులు చేతులు కడుక్కునే నీరు వృథా కాకుండా కాలువల ద్వారా మొక్కలకు వెళ్లేలా ఏర్పాటు చేశారు. **ఆధునిక సాగు..**తోటలో మొక్కలకు నీరందించడానికి అండర్ గ్రౌండ్ పైప్‌లైన్ మరియు స్ప్రింక్లర్ వ్యవస్థను ఏర్పాటు చేయడం విశేషం.

### చెత్త నుండే ఎరువు తయారీ

పాఠశాలలో తడి చెత్త, పొడి చెత్త కోసం విడివిడిగా కుండీలను ఏర్పాటు చేశారు. మధ్యాహ్న భోజన వ్యర్థాలను పైపు కంపోస్ట్, వర్మీ కంపోస్ట్ పద్ధతుల ద్వారా సేంద్రియ ఎరువుగా మార్చి మొక్కలకు వేస్తున్నారు. దీనివల్ల పాఠశాల ఆవరణ శుభ్రంగా ఉండటమే కాకుండా, మొక్కలకు నాణ్యమైన ఎరువు లభిస్తోంది.

### పర్యావరణ పరిరక్షణలో ప్లాస్టిక్ నిరోధించడం గురించి అవగాహన..

పర్యావరణ పరిరక్షణలో భాగంగా భాగంగా పాఠశాల ఆవరణలో ప్లాస్టిక్ కవర్లను నిషేధించడం గూర్చి విద్యార్థులచే ఆక్టివిటీస్ చేయించి అవగాహన చేశారు,ఫలితంగా పాఠశాలకు ఈ సంవత్సరంలో "రాష్ట్రస్థాయి ఉత్తమ పీఎం శ్రీ బీర్పూర్ ప్రాథమిక పాఠశాల" అవార్డు జిల్లాస్థాయిలో 5 స్టార్ తో "స్వచ్ఛ హరిత విద్యాలయ పురస్కారం" అవార్డు లు పాఠశాలకు రావడం జరిగింది.ఈ పాఠశాల నుండి ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్ రాష్ట్రస్థాయి సైన్స్ సెమినార్ కు రెండుసార్లు ఎంపికై రాష్ట్రస్థాయిలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.

### పెరిగిన విద్యార్థుల సంఖ్య..

గణితంలోనూ మెలకువలు ప్రధానోపాధ్యాయుల కృషి ఫలితంగా గతేడాది 70గా ఉన్న విద్యార్థుల సంఖ్య ఈ ఏడాది 143కి పెరిగింది. ప్రధానోపాధ్యాయులకు కృషి ఫలించి గురుకులంలో 12 మంది విద్యార్థులు ఎంపికయ్యారు.తోటలో పండిన కూరగాయలను తూకం వేయడం ద్వారా విద్యార్థులకు కిలోలు, గ్రాముల వంటి గణిత ప్రక్రియలను ప్రత్యక్షంగా విద్యార్థులకు నేర్పిస్తున్నారు. ఇప్పటివరకు పాఠశాల అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తూ విద్యార్థులకు పోషకాహారం అందిస్తూ ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్ రాష్ట్రస్థాయిలో ఇతర పాఠశాలలకు ఆదర్శంగా నిలుస్తున్నారు.పాఠశాలను ప్రైవేట్ స్కూలుకు దీటుగా విద్యార్థులకు ఒకవైపు కృత్యాధార బోధనతో నాణ్యమైన విద్యను అందిస్తూ మరొకవైపు విద్యార్థులు ఆరోగ్య సంరక్షణ కొరకు కృషి చేస్తున్నారు.

### బడి తోటలో పని చేస్తుంటే ఆనందంగా ఉంది

"బడి తోటలో కలుపు తీయడం, నీళ్లు పోయడం వంటి పనులు చేయడం మాకు అలుపుగా అనిపించదు. ఉపాధ్యాయుల సూచనలతో సేంద్రియ ఎరువులు వేస్తున్నాం. చదువుతో పాటు వ్యవసాయం గురించి తెలుసుకోవడం చాలా బాగుంది.

వై. వేదాన్సి, 4వ తరగతి విద్యార్థిని

### మా చేతులతో పండించినవి తినడం సంతోషం

"మా తోటలో పండిన కూరగాయలను మధ్యాహ్న భోజనంలో తింటుంటే చాలా సంతోషంగా ఉంటుంది. పోషకాహారం విలువను మా గురువులు వివరిస్తున్నారు. ఆడుతూ పాడుతూ తోట పని చేస్తున్నాం.

" పి. సాకేత్, 5వ తరగతి విద్యార్థి.

### ఆరోగ్యవంతమైన విద్యార్థులే నా లక్ష్యం

"నేను వ్యవసాయ కుటుంబం నుండి వచ్చిన వాడిని కావడం వల్ల నాకున్న మెలకువలను విద్యార్థుల ప్రయోజనం కోసం ఉపయోగిస్తున్నాను. విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే చదువుపై శ్రద్ధ పెట్టగలరు. పి.ఎం. శ్రీ నిధులు మరియు సహోద్యోగుల సహకారంతో ఈ బడి తోటను అభివృద్ధి చేశాం.

"జూపాక సుదర్శన్, ప్రధానోపాధ్యాయులు.

# నేడే రంజాన్...

## ముగిసిన రంజాన్ ఉపవాస దీక్షలు...
## ఈద్గాల వద్ద ప్రత్యేక నమాజ్‌లు...
## విద్యుత్ వెలుగుల్లో మసీదులు...

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** ఆనంద సమయాలు చాలా ఉంటాయి మనిషి జీవితంలో... వాటిలో పండుగలు ప్రధానమైనవి. ఇవి అనాదిగా చలామణిలో ఉన్నవే. అయితే ముస్లింలు జరుపుకునే పండుగలు రెండు. ఒకటి ఈదుల్ ఫిత్ర్, ఈదుల్ అజహా... ఈదుల్ ఫిత్ర్ పండుగకు రమజాన్ నెలతో సంబంధం ఉండటంతో అదే పేరుతో రమజాన్ పండుగగా ప్రసిద్ధి గాంచింది. నిజానికి రమజాన్ అనేది సంవత్సరంలోని 12 నెలల్లో, తొమ్మిదో నెల పేరు. నెల మొత్తం ఉపవాసాలు పాటిస్తూ ఖురాన్ పఠిస్తూ, ధర్మబద్ధంగా జీవితాన్ని గడుపుతూ,దానధర్మాలు చేస్తూ, జాగారాలు చేసుకుంటూ సాగే ఉపవాస దీక్ష షవ్వాలు నెలవంక దర్శనమిచ్చిన తర్వాత చేసే నమాజ్ తో ముగిస్తుంది. ఖఉపవాసాలన్నీ పూర్తి చేసి విరమిస్తారు ఆరోజు వారికి పండుగరోజు ఈదుల్ ఫిత్ర్ అవుతుంది. అన్నారు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం. ఈద్ పండుగ అంటే కరుణామయుడైన అల్లాహ్ కు కృతజ్ఞతలు తెలియజేయడం. ఆయన ప్రసాదించిన వరాలను గుర్తించి, ఆయ న అనుగ్రహాల్ని తలుచుకొని విశ్వాసాన్ని స్థిరపరచుకోవటం ఇంకా ధర్మాన్ని బలపరచటం. పండుగ రోజున నిరుపేదలకు ఖఫిత్రాఖ దానం చెల్లించి పేదల్లో సంతోషాన్ని నింపటం విశ్వాసుల కర్తవ్యం. ఈద్ అనేది అల్లాహ్ తరపున బహుమతులను అందుకునే రోజు.

### పండుగ రోజు నియమాలు

పండుగ రోజు వేకువ జామునే నిద్రలేచి, కాల కృత్యాలు తీర్చుకొని, తలంటు స్నానం చేసి తప్పకుండా ఫజ్ర్ నమాజ్ చదవాలి. ఉన్న వాటిలో మంచి దుస్తులు ధరించాలి. ఈద్గాకు వెళ్లే ముందు ఫిత్రా దానం చేయాలి. ఈదుగాకు వెళ్లే ముందు బేసి సంఖ్యలో ఖర్జూరాలు తినాలి. పండుగ నమాజును విశాలమైన ప్రదేశంలో ఈద్గాలో చేయడం మంచిది. ఈద్గాకు వెళ్లే దారిలో గట్టిగా తక్బీర్లు చదవాలి. "అల్లాహ్ అక్బర్, అల్లాహు అక్బర్, లాయిలాహ ఇల్లల్లాహు, వల్లాహు అక్బర్, అల్లాహు అక్బర్, వాలిల్లాహిల్ హందు.ఖ ఈద్గాకు ఒకదారి ద్వారా వెళ్లి, తిరిగి మరో దారి ద్వారా రావాలి. పండుగ రోజు తినటం, ఆనందించటం, అనుమతించబడింది. కానీ హద్దులు దాటకూడదు.

### ఈద్ నమాజ్ ఎలా చేయాలి

అందరూ ఈద్గాకు చేరుకున్న తర్వాత వరుస క్రమంలో బారులు తీరి నిలబడతారు. ఇమామ్ అగ్రభాగంలో నిలబడి ఆరు లేక 12 అదనపు తక్బీర్ల తో రెండు రకాతుల నమాజ్ చేయిస్తాడు. ప్రారంభంలో రెండు రకాతుల ఈద్ నమాజ్ సంకల్పం చేసుకున్న తర్వాత, మొదటి రకాతు నమాజ్ ప్రారంభంలో తక్బీర్ చెప్పాలి. తర్వాత ఇంకా 6 లేదా ఏడు తబీర్లు చెప్పాలి. హజ్రత్ ఆయేషా (ర) ఆధారంగా, ఈదుల్ ఫిత్ర్, ఈదుల్ అజహా నమాజుల్లో మొదటి రకాతుల్లో ఏడు తక్బీర్లు, రెండో రకాతులో ఐదు తక్బీర్లు ఉంటాయి.రుకూ తక్బీర్లు తప్ప. తర్వాత సూరే ఫాతిహా చదవాలి అదే రకాతులో సూరే ఖాఫ్ లేదా సూరే అలా చదవాలి. రెండో రకాతుకు నిలబడ్డప్పుడు అల్లాహు అక్బర్ చెప్పి పూర్తిగా నిలబడ్డ తర్వాత ఐదు తక్బీర్లు చెప్పాలి. తర్వాత సూరే ఫాతిహా చదివి తర్వాత సూరే ఖమర్ లేదా అల్ గాషియహ్ ప్రవక్త (స) చదివే వారిని అన్నారు. ఇలా నమాజులోనే అన్ని సందర్భాల్లో వెనుక బారులు తీరిన భక్తులంతా ఇమామ్ ను అనుసరిస్తారు. తరువాత ఇమాం మెంబర్ (వేదిక) ఎక్కి ఖురాన్, హదీస్ వెలుగులో ప్రస్తుత పరిస్థితులను అన్వయిస్తూ సమాజానికి మార్గదర్శకం చేస్తాడు. చివరిగా దువా చేసి ఒకరినొకరు ఆలింగనాలు చేసుకుంటూ ఈద్ ముబారక్ చెప్పుకుంటారు. తఖబలల్లాహు మిన్న వమిన్కుం(అల్లాహ్ మా నుంచి మరియు మీ నుండి మన మంచి పనులు స్వీకరించు గాక). ముస్లిం సోదరులందరూ తమ అపరాధాలు మన్నించమని, సన్మార్గంలో నడవమని, సమస్త మానవాళి సుఖ సంతోషాల తో వర్ధిల్లాలని, వ్యాధులు, కరువు కాటకాలనుండి, దారిద్రం నుండి తమను తమ దేశాన్ని యావత్ భూ ప్రపంచాన్ని రక్షించమని విశ్వ మానవాళి నంతటిని కాపాడమని కడుదీనంగా అల్లాహ్ ను వేడుకుంటారు. ఈ విధంగా ఈదుల్ ఫిత్ర్ పండుగ సమాజంలో ఒక చక్కని ప్రేమ పూరితమైన సామరస్య కుసుమాలను వికసింప చేస్తుంది. దైవభక్తిని, దైవభీతిని, బాధ్యతా భావాన్ని, జవాబుదారీతనాన్ని ఇంకా అనేక సుగుణాలను జనింప చేస్తుంది.



# పట్టుమని ఇక 10రోజులే మావోయిస్టుల లొంగుబాట్లకు గడువు..

**ఆగ్రనేత గణపతి.. మిశ్రిబిష్రి.. లొంగుబాటుపై అనుమానాలు.. ?**

**రెండు సంవత్సరాల కగార్ ఆపరేషన్..**

**90శాతం సక్సెస్.. మావోయిస్టు పార్టీపై నిషేదం ఎత్తివేస్తారా..?**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

భారతదేశంలో గత ఐదు దశాబ్దాల కాలంలో 16రాష్ట్రాలు, 200పైచిలుకు జిల్లాలలో నిషిద్ధ మావోయిస్టు పార్టీ, దాని అనుబంధ సంఘాలు చత్తీస్‌ఘడ్, జార్ఖండ్, ఒరిస్సా,

మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లాంటి రాష్ట్రాలలో సమాంతర ప్రభుత్వాలను నడిపి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకే ఒక దశలో దేశ అంతర్గత భద్రతకే ముప్పు వాటిల్లుతుందేమోనన్న దశలో కేంద్రంలోని ఎన్‌డిఏ ప్రభుత్వం దేశంలోని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు, పోలీస్ ఉన్నతాధికారులతో పలుమార్లు సమావేశాలు నిర్వహించి, మావోయిస్టు పార్టీని కూకటి వేళ్లతో 2026మార్చి 31కల్ల నామరూపం లేకుండా చేస్తామని ఆనాడు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా చేసిన ప్రకటన. ఆ వెనువెంటనే 2024 జనవరి 1నుండి ఆపరేషన్ కగార్ 1, యడాది తర్వాత ఆపరేషన్ కగార్ 2. ప్రత్యేక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భద్రత బలగాలతో పగలనక.. రేయనక.. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం సాటిలైట్ సమగ్ర సమాచారంతో దండకారణ్యాలను ఎక్కడిక్కడ జల్లెడ పట్టడంతో ఉక్కిరిబిక్కిరైన మావోయిస్టు దండకారణ్య బలగాలు కొరియర్ వ్యవస్థ దెబ్బతినడంతో చెట్టుకొకరు.. పుట్టకొకరుగా మారి రెండు సంవత్సరాల కగార్ ఆపరేషన్‌లో మావోయిస్టు పార్టీ కేంద్ర, రాష్ట్ర కమిటీల నాయకులు, పిఎల్జిఏ కమాండర్లు, డివిజన్ కమాండర్లు అనేక స్థాయిల్లో పనిచేస్తున్నవారు వందల సంఖ్యలో ఎదురుకాల్పుల్లో మృత్యువాత పడగా.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని రాష్ట్రాల పరిధిలో లొంగుబాట్లకు రెడ్ కార్పెట్ పరవడం, లొంగిపోయిన వారికి పునరావాసం కల్పించడం, కేసులు ఎత్తివేయడం, రివార్డులు

అందజేయడం లాంటి ప్రకటనలతో ఇబ్బడి, ముబ్బడిగా సుమారు రెండు-మూడు వేల పైచిలుకు మావోయిస్టులు దేశం నలుమూలాల ఆయుదాలు అప్పగించి జనజీవన స్రవంతిలో కలిసిపోయారు. దీనితో మావోయిస్టు పార్టీ 90శాతం బలహీనపడినట్లు పోలీస్ ఇంటలిజెన్స్, ఎన్ఐఏ వర్గాలు వెల్లడిస్తున్నాయి. మావోయిస్టు కేంద్ర కమిటీలోని ముప్పాల లక్ష్మణ్‌రావు అలియాస్ గణపతితో పాటు జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన మావోయిస్టు కేంద్ర కమిటీ ఆగ్రనేత మిశ్రి బిశ్రిలో పాటు పలు రాష్ట్రాల నాయకులు, ఎస్‌జెడ్‌సి మెంబర్లు ప్లాటూన్ కమాండర్‌లతో పాటు ఆగ్రనేతలకు చెందిన సెక్యూరిటీ సభ్యులు అన్ని రాష్ట్రాల పరిధిలో సుమారు 200పైచిలుకు మంది.. దండకారణ్యంలో ఉండి ఉండవచ్చునని, లొంగిపోయిన మావోయిస్టు ఆగ్రనేతలు అంటున్నారు. మావోయిస్టులు ఎవరు లొంగిపోవాలన్న, వారికి ప్రభుత్వం పునరవాసం కల్పించాలన్న, కేసులు ఎత్తివేసి జనజీవన స్రవంతిలో జీవించాలన్న, దళసభ్యుడు మొదలుకుని, కేంద్ర కమిటీ నాయకుని వరకు ప్రభుత్వాల ముందు లొంగిపోవాలంటే.. ఒక పట్టుమని 10 రోజులే గడువు ఉంటుందని, మార్చి 31తో గడువు ముగియడంతో ఇక వారిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరోసారి నిఘా వర్గాల ద్వారా గుర్తించి, వారికోసం వెటాడి, మెంటాడే పరిస్థితులు పునరావృతం అవుతాయని నిఘా వర్గాలు వెల్లడిస్తున్నాయి. రెండు సంవత్సరాల ఆపరేషన్ కగార్‌తో భద్రత బలగాలు మావోయిస్టుల ఏరివేతలో.. వారు లొంగిపోయేవిధంగా దండకారణ్యంలో ప్రతికూల పరిస్థితులు కల్పించడంలో భద్రత బలగాలు, పాలకప్రభుత్వాలు సక్సెస్ అయినవని చెప్పవల్సిందే.

**కేంద్ర కమిటీ మావోయిస్టు ఆగ్రతనేలు.. గణపతి.. మిశ్రి బిశ్రి.. లొంగుబాటు అనుమానాలే.. ?**

మావోయిస్టు కేంద్ర కమిటీ ఆగ్రనేత తెలంగాణ రాష్ట్రం పాత కరీంనగర్ జిల్లా సారంగపూర్ మండలం బీర్పూర్ గ్రామానికి చెందిన ముప్పాల లక్ష్మణ్‌రావు అలియాస్ గణపతి, జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన మరో కేంద్ర కమిటీ నాయకులు మిశ్రి భిశ్రి అలియాస్ దాదాలు మరికొంత మంది కింది క్యాడర్ ఈ మార్చి 31లోగా గడువు 10రోజులే ఉన్నప్పటికి వారు లొంగిపోతారా..? లేదా ..? అన్న అంశాలపై సర్వత్ర ఉత్కంఠ నెలకొంది. మావోయిస్టు ఆగ్రనేత గణపతి ఆ మధ్యనే నేపాల్ నుండి ఢిల్లీకి వచ్చాడని, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిల ముందు లొంగిపోతారని పుకార్లు షికార్లు చేసాయి. అయినప్పటికి గడువు ముగుస్తున్న అరణ్యంలో మహావృక్షానికి ఉన్న ఆకులు రాలిపోయాయి. కొమ్మలు, రెమ్మలు నేలకొరిగిపోయాయి. మండలు తెగిపడ్డాయి. మహావృక్షం మొదలుమాత్రం అరణ్యంలోనే మిగిలిపోయాయని ప్రజాసంఘాలు వాపోతున్నారు. తెలంగాణ రాష్ట్రానికి వచ్చే సరికి రాష్ట్ర కమిటీ నాయకులు శేఖర్ అలియాస్ మంగ్లు, చత్తీస్‌ఘడ్‌కు చెందిన పాపారావుతో పాటు మరికొందరు ఉన్నట్లు ఊహగానాలు వెలువడుతున్నాయి. ఇప్పటికి ఆగ్రనేతల లొంగుబాట్ల కోసం లొంగిపోయిన మావోయిస్టు నేతలు ఎన్ఐఏ వర్గాలు మిగతావారి లొంగుబాట్ల కోసం శతవిదాల ప్రయత్నిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఏదిఎమైనప్పటికి సుదీర్ఘకాలం జీవితాన్ని మావోయిస్టు పార్టీ కోసం దారాపోసిన ఆగ్రనేత గణపతి లొంగిపోతారన్న విషయాన్ని మేధావి వర్గాలు, ప్రజాసంఘాలు ఎంతమాత్రం విశ్వసించడం లేదు. ఆయన, ఆయనతో ఉన్న ఆ కొంతమంది దండకారణ్యంలో జీవించలేకున్న.. జనరణ్యంలో ఎక్కడో ఒక చోట ఉండిఉంటారని ఇంటలిజెన్స్ వర్గాలు వాపోతున్నాయి.

**సిన్నబోయిన.. అభయారణ్యాలు..**

దేశంలోని మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాలలో ఏకకాలంలో ఆపరేషన్ కగార్ పేరుతో భద్రత బలగాలు, వేల సంఖ్యలో దండకారణ్యాలను చుట్టుముట్టి జల్లెడ పట్టడంతో అడవిలో పోలీసుల బూట్ల చప్పుళ్లకు, తుపాకి గుల్ల మోతలకు అక్కడ మరో మనిషి లేకుండా పోయారు. ఇప్పుడు ఎక్కడ చూసిన అభయారణ్యాలలో ఆదివాసీ ప్రజలు అక్కడక్కడ అక్కడి చెట్టు, పుట్టలను, అటవి ఉత్పత్తులను సేకరించుకుని నాటి నుండి నేటిదాక జీవిస్తునే ఉన్నారు. చత్తీస్‌ఘడ్ లాంటి అంబుజ్‌ముడ్, బీజాపూర్, తెలంగాణను ఆనుకుని ఉన్న కర్రెగుట్టల వరకు తారు రోడ్లు, పోలీసుల బేస్ క్యాంపులు, విద్యుత్ వెలుగులతో దండకారణ్యంలో రహదారులు పట్టణాలను తలిపిస్తున్నాయి. కాకులు దూరని కారడవుల్లో మాత్రం మావోయిస్టుల కదలికలు, మావోయిస్టు పార్టీ సభ్యుల కదలికలు పోలీసుబూట్ల చప్పుళ్లు.. ఎదురుకాల్పుల గుండ్ల మోతలు లేక అరణ్యాలు ఆకు రాల్చే కాలం కావడంతో ఆకుల శబ్దాలతో పాటు పక్షుల కిలకిలరాగాలు, క్రూర జంతువుల అరపులు మాత్రమే వినిపిస్తున్నాయి. అరణ్యంలో అన్నలు లేక.. పోలీసుల గాలంపు లేక అనేక అరణ్యాలు గత మూడు మాసాలుగా సిన్నబోతున్నాయి.

**మావోయిస్టు పార్టీపై నిషేదం ఎత్తివేయాలి.. రాజకీయ పార్టీగా గుర్తించాలి.. దేవ్‌జీ**

మావోయిస్టు పార్టీ బలగాలు పూర్తిగా సన్నగిల్లిపోవడంతో మిగిలినవారు లొంగిపోవడం, కొంతమంది అరెస్టు కావడం, మరికొంత మంది అప్పటికే జైళ్లలో జీవితాలు గడపడం వంటి అంశాలపై ఇటీవల లొంగిపోయిన మావోయిస్టు కేంద్ర కమిటీ ఆగ్రనేత తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ సంచలన వ్యాఖ్యలు చేసారు. ఇప్పటికైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మావోయిస్టు పార్టీ, దాని అనుబంధ సంఘాలపై నిషేదం ఎత్తివేయాలని, మావోయిస్టు పార్టీని రాజకీయ పార్టీగా గుర్తించాలని ఆయన సంచలనమైన వ్యాఖ్యలు చేసారు. తాను లొంగిపోలేదని, తాను అరెస్టు అయ్యాయని దేవ్‌జీ అన్న మాటలు సంచలనం రేపాయి. సమకాలిన సమాజంలో మారిపోయిన సమాజ ఋగ్మతలకు.. పొకడలకు మావోయిస్టు పార్టీ మారకపోవడంతో జరగవల్సిన నష్టం జరిగిందని, ఇప్పుడు తుపాకి గొట్టం ద్వారా రాజ్యాధికారం అన్న విషయాన్ని వదిలేసామని, ఇక ప్రజాస్వామ్యంలో ఉన్న బ్యాలెట్ విధానానికి తాము కట్టుబడి ఉన్నామని, బ్యాలెట్ ద్వారా ప్రజల్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముందుకు సాగాలంటే మావోయిస్టు పార్టీని పాలకప్రభుత్వాలు రాజకీయ పార్టీగా గుర్తించాలని దేవ్‌జీ అన్న మాటలు.. ఆచరణలో ప్రభుత్వాలకు కష్టసాధ్యమేనని మేధావివర్గాలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి.

## ఘనంగా ప్రపంచ నీటి దినోత్సవం

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

గ్రామ సర్పంచ్ ముప్పు మహేష్ ఆధ్వర్యంలో శుక్రవారం హుజురాబాద్ మండలం కందుగుల గ్రామంలో బాల వికాస ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ఆవరణలో ప్రపంచ నీటి దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటిని పొదుపుగా వాడుకోవాలని, నీటి నిల్వలను పెంచుకోవాలని, నీటిని వృధా చేయకూడదని అన్నారు. గ్రామంలో ఉన్న లీకేజీలను సరిచేస్తామని, నీటి నిల్వలను పెంచే కార్యక్రమాలను చేపడతానని, నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడాలని అన్నారు. బాలవికాస సంస్థ రూపాయికే నీటిని అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ మండ సతీష్, వార్డు సభ్యులు అరణ్య, విజయ్, మోడ్తల సాంబయ్య, స్కూల్ హెచ్ఎం సంజీవ రెడ్డి, ఇంచార్జీ ఏ. మమత, బాలవికాస కో ఆర్డినేటర్స్ రజిత, హైమావతి, కళ్యాణి, నజీమా తదితరులు పాల్గొన్నారు.




## ఇద్దరు యువకుల అరెస్టు

మానకొండూర్, ప్రభాతవార్త:

ఇద్దరు యువకులు గంజాయి సేవిస్తుండగా పోలీసులకు పట్టుబడగా అరెస్ట్ చేసి రిమాండ్ తరలించినట్లు మానకొండూరు సీఐ శ్రీలత శుక్రవారం తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని లింగాపూర్ గ్రామా నికి చెందిన భరత్, జగ్గయ్యపల్లికి చెందిన అనిల్ రెడ్డి, అనే ఇద్దరు యువకులు మానకొండూరు మండల కేంద్రంలోని ఓ రైస్ మిల్ వద్ద గంజాయి సేవిస్తుండగా సమాచారం మేరకు వారిని పట్టుకొని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.




## దొంగల అరెస్ట్..రిమాండ్ తరలింపు

**-టౌన్ సిఐ శ్రీనివాస్**

సిరిసిల్ల టౌన్ ,ప్రభాతవార్త :



సిరిసిల్ల పట్టణంలోని సాయి నగర్ చెందిన మెరుగు లత మెడలో నుండి దొంగలించిన దొంగను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు సి ఐ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఈనెల17 న రాత్రి సమయంలో సిరిసిల్ల పట్టణ పరిధిలోని సాయినగర్ లో మేర్గు లత తన ఇంటి వద్ద గేటు బయటకు రాగా ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు ఎదో అడ్రస్ అడుగుతున్నట్లు వచ్చి మెడలో గల బంగారు పుస్తెలు బలవంతంగా తెంపుకొని పారిపోయారు. మేర్గు లత పిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. సిసి కెమెరాల ఆధారంగా నిందుతులను జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం తుర్కాశినగర్ చెందిన సయ్యద్ మోలాన , కరీంనగర్ జిల్లా రామడుగు మండలం వెధిర గ్రామం చెందిన మంగురు ప్రకాష్ యాదవ్ ను గుర్తించడం జరిగిందన్నారు . సాంకేతికత ఆధారంగా నిందుతుల సిరిసిల్ల కు వస్తున్నరన్న సమాచారం మేరకు రడుగు చౌరస్తా వద్ద నిందుతులను అదుపులోకి తీసుకొని వారి వద్ద రెండు బంగారు పుస్తెలు(4.4 గ్రాములు),ద్విచక్ర వాహనం,రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని నిందుతులను రిమాండుకి పంపించడం జరిగిందన్నారు . ప్రతి ఒక్కరు భాద్యతగా స్వీయారక్షణార్థం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని,గ్రామాలలో,పట్టణాలలో అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే డయల్ 100 కి లేదా,పోలీస్ వారికి సమాచారం అందించాలన్నారు.

## యువకుడి ఆత్మహత్య

గ్యంభీరావుపేట, ప్రభాతవార్త:



యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం గంభీరావుపేట మండలంలో చోటుచే సుకుంది. కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం ఘనపూర్ గ్రామానికి చెందిన దుంపటి వినయ్ కుమార్ (31) యువకుడు మండలం పరిధిలోని నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్టులో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వినయ్ కుమార్ మానసికంగా అతిగా ఆలోచించి ఆత్మహత్యకు పాల్పడినట్లుగా సమాచారం. గతంలో కూడా యువకుడు ఒక్కసారి ఆత్మహత్యకు పాల్పడినట్లుగా తెలుస్తుంది. కేసు నమోదు చేసు కొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు.

## గాలిపల్లిలో పిడుగుపాటుకు ఎద్దు మృతి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



మండలంలోని గాలిపల్లి గ్రామంలో కేశవేణి ఎల్లయ్య అనే రైతుకు చెందిన ఎద్దు శుక్రవారం తెల్లవారుజామున పిడుగుపాటుకు గురై మృతి చెందినట్లు వాపోయారు. వ్యవసాయ బావి వద్ద కట్టేసి ఉన్న గేదె తెల్లారే సరికి చనిపోయి ఉండటంతో రైతు రోదిస్తూ ప్రభుత్వం ఆర్థిక సాయం అందించాలని కోరారు.ఇదే రైతుకు చెందిన ఎద్దు గతములోవిద్యుత్ షాక్ తగిలి మృతి చెందిందని ప్రాంత రైతులు తెలిపారు.

## రుద్రంగిలో వామ్మో చిరుత

**పెంపుడు కుక్కపై దాడి**

**భయాందోళనలో రైతులు**

**రుద్రంగి ప్రభాత వార్త :**రుద్రంగి మండల కేంద్రంలో చిరుత పులి సంచారం కలకలం రేపుతుంది. రుద్రంగి పరిధిలోని గోరిలాల్వ ప్రాంతంలో గురువారం రాత్రి నాగారం బొర్రయ్య అనే రైతుకు చెందిన పెంపుడు కుక్కపై దాడి చేసి చంపింది. పొలం వద్ద దొడ్డిలో ఉన్న పశువుల కోసం కాపలగా రెండు పెంపుడు కుక్కలను కట్టేసి ఉంచారు. రాత్రి సమయంలో వచ్చిన చిరుత ఒక కుక్క పిల్లపై దాడి చేసి చంపినట్లు ఆనవాల్లు కనిపిస్తున్నాయి. అక్కడే గేదెలు, ఆవులు ఉండగా కుక్కపై మాత్రమే దాడి చేయగా అది చిరుతపులి పనేనని రైతులు భావిస్తున్నారు. తాను గావురంగా పెంచుకున్న కుక్క మరణించడం పట్ల రైతు బొర్రయ్య బోరున విలపించాడు. గత సంవత్సరం ఈ ప్రాంతంలోనే గేదెను చంపినట్లు రైతులు చెబుతున్నారు. అటు శ్రీ బుగ్గరాజరాజేశ్వర స్వామి పరిసర ప్రాంతంలో చిరుతలు సంచరిస్తున్నట్లు గ్రామస్థులు తెలిపారు. అటవీశాఖ అధికారులు స్పందించి చిరుతను పట్టుకోవాలని కోరుతున్నారు.




# కట్లకుంట హైస్కూల్ లో ప్రపంచ పిచ్చుకల దినోత్సవ కార్యక్రమం

**మేడిపల్లి, ప్రభాతవార్త :**

మండలంలోని కట్లకుంట జిల్లా పరిషత్ హైస్కూల్ లో ఇంటి పిచ్చుకల జనాభా క్షీ ణత గురించి అవగాహన కల్పించడం, పట్టణ పక్షులు, జీవవైవిధ్య పరిరక్షణను ప్రోత్సహించడం ఉద్దేశంతో శుక్రవారం ప్రపంచ పిచ్చుక ల దినోత్సవం నిర్వహించినట్లు జాతీయ హరిత దళం జగిత్యాల కోఆర్డినేటర్ మచ్చ రాజశేఖర్ తెలిపారు.పాఠశాల జీవ శాస్త్ర ఉపాధ్యాయుడు శ్రీధర్ మాట్లాడుతూ పిచ్చుకలు జీవ వైవిధ్యం లో వాటి పాత్ర ను కీటక నియంత్రణ లో పిచ్చుకలు కీటకాలను తింటాయని, తద్వారా తెగుళ్ల



జనాభాను నియంత్రించడంలో, పంటలను రక్షి ంచడంలో సహాయపడతాయన్నారు. మొక్కల విత్తనాలను వ్యాప్తి చేసి, వృక్షసంపద పెరుగుదలను ప్రోత్సహించడంలో సహాయపడతాయని, పిచ్చుకలు పట్టణ ప్రాంతాలలో పర్యావరణ సమతుల్యతను కాపాడటానికి దోహదపడతాయన్నారు. విద్యార్థులు పిచ్చుకల సంరక్షణ ప్రాముఖ్యతను తెలియజేస్తూ విద్యార్థులు పోస్టర్లను రూపొందించి, వాటిని పాఠశాల, స్థానిక ప్రదేశం లో ప్రదర్శించారు.పిచ్చుకలను, వాటి ఆవాసాలను రక్షి ంచడానికి విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు.అనంతరం ప్రధానోపాధ్యాయుడు హనుమాన్ సాగర్ మాట్లాడుతూ మన చుట్టూ సమాజం లో పిచ్చుకలను సంరక్షి ంచుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉన్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమాదేవి, రిహానా, ఇమాన్, సంతోష్, వైకుంఠం తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

**కోరుట్ల, ప్రభాతవార్త :**



కోరుట్లలోని రామ్ నగర్ కి చెందిన వీరమల్లి ప్రసాద్ (48) అనునతనికి కోరుట్లలోని డాగ్ బంగ్లా దగ్గర కిరణా షాపు పెట్టుకుని జీవనం కొనసాగిస్తున్నాడు. ఇతనికి ఇద్దరు కొడుకులు, ఒక కూతురు ఉండగా, ఇతని కూతురైన ఎర్రంశెట్టి రాజ్యలక్షి ్మ అను ఆమెకు ఐదు సంవత్సరాల క్రితం వివాహం కాగా ఆమెకు ఒక కొడుకు శివ నరేంద్ర మూడు సంవత్సరాలు కలడు. ఇతడికి బ్లడ్ క్యాన్సర్ రావడంతో చికిత్స గురించి అని వీరమల్లి ప్రసాద్ చాలా మంది దగ్గర అప్పులు చేసి ఇతడికి చికిత్స చేయించాడు. ఇట్టి చికిత్స కొరకు వీరమల్లి ప్రసాద్ కు రూ. 45 లక్షల అప్పు అయింది. ఇట్టి అప్పు తీర్చుటకు రెండు నెలల క్రితం ఇల్లు అమ్మినా అప్పు తీరకపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. గత మూడు రోజుల నుండి ప్రసాద్ అప్పులు ఎలా తీర్చాలని బాధపడుతూ శుక్రవారం ఉదయం 9 గంటల సమయంలో అతని భార్య అయిన వీరమల్లి కావ్యను కిరాణా షాప్ లో ఉంచి స్నానం చేసి వస్తానని ఇంటికి వెళ్లినాడు. అరగంట అయినా కానీ ప్రసాద్ ఇంకా షాప్ కి రాకపోయేసరికి ఆమె తన పెద్ద కొడుకును షాప్ లో ఉంచి ఇంటికి వెళ్లి చూసేసరికి ప్రసాద్ బెడ్ రూమ్ లో బెడ్ మీద నురగలు కక్కుకొని పడి ఉన్నాడు. వెంటనే చుట్టుపక్కల వారి సహాయంతో అతడిని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లగా డాక్టర్లు పరీక్షి ంచి చనిపోయాడని తెలిపారు. అప్పుల బాధలు భరించలేక ఏదో గుర్తుతెలియని పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడని వీరమల్లి ప్రసాద్ భార్య కావ్య ఫిర్యాదు నిమిత్తం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై చిరంజీవి వివరించారు.

## రోడ్డు ప్రమాద బాధితులను పరామర్శించిన జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**

జగిత్యాల నియోజకవర్గంలో శుక్రవారం జరిగిన పలు రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన బాధితులను జగిత్యాల జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ వారి నివాసాల్లో పరామర్శించారు. ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న ఆమె,బాధితుల ఇళ్లకు నేరుగా వెళ్లి వారిని కలిశారు.ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితి ఎలా ఉంది,చికిత్స ఎలా అందుతోంది అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు ధైర్యం చెబుతూ,త్వరగా కోలుకోవాలని ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో ఆమె వెంట బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఐల్నేని వెంకటేశ్వర్ రావు,బిఆర్ఎస్ నాయకులు మాజీ పాక్స్ డైరెక్టర్ పొచమళ్ళు,రెంటం సత్తన్న,శివ, రఘు,నీరజ్,విజయ్,యోహాన్,నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.



## కోరుట్ల పట్టణ బీజేపీ అధ్యక్షుడిగా కస్తూరి లక్ష్మీ నారాయణ

**కోరుట్ల, ప్రభాతవార్త :**



బీజేపీ కోరుట్ల పట్టణ అధ్యక్షుడిగా కస్తూరి లక్షీ ్మ నారాయణ ఎన్నికయ్యారు. బీజేపీ కోరుట్ల నియోజక వర్గ నాయకుడు డాక్టర్ అనూప్ రావు నివాసంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో నూతన అధ్యక్షుడిగా 11వ వార్డు కౌన్సిలర్ కస్తూరి లక్షి ్మ నారాయణ ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు, డాక్టర్ వై. అనూప్ రావు, రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ లక్షి ్మనారాయణకు బీజేపీ పట్టణ అధ్యక్షుడిగా నియమిస్తూ నియామక పత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోరుట్ల పట్టణంలో ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ మున్సిపల్ లో బీజేపీ వాణి బలంగా వినిపించాలని సూచించారు. బీజేపీ కోరుట్ల పట్టణ అధ్యక్షుడిగా ఎన్నికైన కస్తూరి లక్షీ ్మనారాయణ మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటా, బీజేపీ పట్టణ అధ్యక్షుడిగా నియమించిన ఇందూరు పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్, జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు, డాక్టర్ వై. అనూప్ రావు, రుద్ర శ్రీనివాస్ లకు ధన్యవాదాలు తెలిపారు. పట్టణంలో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడేందుకు ప్రతి ఒక్కర్ని కలుపుకొని పోతానన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ 27 వ వార్డు కౌన్సిలర్ తిరుమల వాసు, మెట్పల్లి పట్టణ 26 వార్డు కౌన్సిలర్, పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్, పార్లమెంట్ కో కన్వీనర్ గుంటుక సదాశివ్, పట్టణ ప్రధాన కార్యదర్శులు చెట్లపెల్లి సాగర్,ఎర్ర రాజేందర్ బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధోనికెల నవీన్, మెట్పల్లి పట్టణ ప్రధాన కార్యదర్శి సంకట విజయ్, బీజేవైఎం ఉపాధ్యక్షులు రాగం శెట్టి సాయి కృష్ణ, సీనియర్ నాయకులు తులసి కృష్ణ, బెక్కం అశోక్, రాధారాపు సత్యనారాయణ, బీజేవైఎం నాయకులు ప్రేమ్ సాగర్, రాహుల్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి జీవన్ రెడ్డిని కలిసిన ఏకలవ్య ఎరుకల సంఘం నూతన కార్యవర్గం

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని జీవన్ రెడ్డి నివాసంలో శుక్రవారం నూతనంగా ఏర్పడిన ఏకలవ్య ఎరుకల కుల సంఘ అధ్యక్షులు కార్యదర్శులు కోశాధికారులు సంఘ సభ్యులు మాజీ మంత్రి జీవన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిశారుజీవన్ రెడ్డి సంఘ సభ్యులను శాలువతో సన్మానించారు శుభాకాంక్షలు తెలిపారుప్రభుత్వం ఎరుకల ఫెడరేషన్ ఏర్పాటు చేయాలని ఎరుకల కుల సోదరులకు వారి వృత్తి రీత్యా పెట్టుబడికి తోడ్పడాలని సూచించారుఎరుకల కుల సోదరులకు తోడు ఉంటానని ఏ సమస్య ఉన్న పరిష్కారానికి మీ వెంట ఉంటా అని తెలిపారు...



## నవోదయ ప్రవేశ పరీక్షలో 2వ ర్యాంక్ సాధించిన కేపీఎస్ విద్యార్థిని

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**



కోరుట్ల పబ్లిక్ స్కూల్ విద్యార్థిని నేమూరి నిత్యశ్రీ జగిత్యాల జిల్లా స్థాయి జవహార్ నవోదయ ప్రవేశ పరీక్షలో ద్వితీయ స్థానం సాధించినదని పాఠశాల కరస్పాండెంట్ గుజ్జేటి వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేమూరి సురేష్ సంధ్య దంపతుల కుమార్తె అయిన నిత్యశ్రీ పరీక్షలో 96.25 మార్కులు సాధించి జిల్లా స్థాయిలో 2వ ర్యాంక్ సాధించినదని, కేపీస్ లో అందిస్తున్న నాణ్యమైన విద్య, క్రమశిక్షణ, ఉపాధ్యాయుల తల్లితండ్రుల ప్రోత్సాహం వల్లే ఇలాంటి అద్భుత ఫలితాలు సాధ్యమవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు నగదు రహిత వైద్య సేవల కోసం రూ.1056 కోట్లు కేటాయింపు పట్ల ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో శుక్రవారం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులకు డిజిటల్ హెల్త్ కార్డుల ద్వారా నగదు రహిత వైద్య సేవలు అందించేందుకు ఆరోగ్య శ్రీ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ. 1056 కోట్లు కేటాయించడం పట్ల ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ఉదయ ప్రసాద్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు 421 ఎంపానెల్డ్ ప్రైవేట్ ఆసుపత్రుల్లో రాజీవ్ ఆరోగ్యశ్రీ ట్రస్ట్ ద్వారా అమలు కానున్న ఈ పథకం ద్వారా సుమారు 23.51 లక్షల మందికి 1998 రకాల వ్యాధులకు నగదు రహిత వైద్య సేవలు అందించడం స్వాగతించదగిన చర్య అన్నారు. వైద్య ఆరోగ్య శాఖకు రూ.13,679 కోట్లు కేటాయించడం పట్ల కూడా కృతజ్ఞతలు తెలుపుతున్నామని, ప్రభుత్వ ఉద్యోగుల ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతున్నామన్నారు.

## బడ్జెట్లో విద్యాశాఖకు కేటాయించిన నిధుల పై హర్షం

**టి జి యు యస్ జగిత్యాల**

**జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత బడ్జెట్లతో పోలిస్తే ఈ బడ్జెట్ లో విద్య కోసం విశేషంగా పెంచడం పై తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం టి జి యు యస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు, ప్రధాన కార్యదర్శి జరుపుల గోవింద్ లు హర్షం వ్యక్తం చేశారు.ఇది రాష్ట్ర ప్రభుత్వానికి విద్యా రంగంపై అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం, ముఖ్యంగా, బడ్జెట్లో అధిక నిధులు ప్రాథమిక,ఉన్నత విద్యా స్థాయిలకు పెంచడం, ఉపాధ్యాయుల శిక్షణ, శిక్షణా పరికరాలు, బేస్డ్ టెక్నాలజీకి మరింత మద్దతు ఇవ్వడం, విద్యా నాణ్యత పెరగడంతో పాటు, ప్రతి విద్యార్థికి న్యాయమైన విద్యా అవకాశాలు అందేలా ఈ బడ్జెట్ మార్గనిర్దేశం చేస్తుంది. ప్రభుత్వం చూపిన ఈ దృష్టికోణం విద్యావ్యాప్తిలో విప్లవాత్మక మార్పును తీసుకురావడానికి,సామాజిక సమానత్వం వంటి లక్ష్యాలను సాధించడానికీ ఒక మెరుగైన దిశగా పనిచేస్తుందని అని తెలిపారు.

# విద్యాలయ భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

## -మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి, మార్చి 20, ప్రభాతవార్త:**
కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నెన్నెల మండల కేంద్రంలో కొనసాగుతున్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం అకాడమిక్ బ్లాక్ నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అనేక కార్యక్రమాలు చేపడుతుందని, ఈ క్రమంలో పాఠశాల అకాడమిక్ బ్లాక్ నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థుల హాజరు పట్టికలు, తరగతి గదులు, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడుతూ సబ్జెక్టులలో ప్రశ్నలు అడిగి వారి అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం, శుద్ధమైన త్రాగునీటితో పాటు నాణ్యమైన విద్య బోధన అందించాలని, పాఠశాలలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. గ్రామంలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, మురుగు కాలు వల వ్యవస్థ, పారిశుద్ధం సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. మండల కేంద్రం లోని నర్సరీ, సెగ్రిగేషన్ షెడ్ లను సందర్శించి మొక్కలు నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, సకాలంలో నీటిని అందించి మొక్కలను పరిరక్షించాలని తెలిపారు. ప్రతిరోజు ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్తలను వేరువేరుగా సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలని, ఉపయోగకరమైన చెత్తను వేరుచేసి సెగ్రికేషన్ షెడ్లకు తరలించాలని తెలిపారు. ఈ అంశాల సమర్థవంతమైన నిర్వహణపై నిర్వాహకులను అభినందించారు. మండలంలోని చిత్తాపూర్ గ్రామంలో గల ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించారు. విద్యార్థులకు సకాలంలో పౌష్టికాహారం అందిస్తూ నాణ్యమైన విద్య బోధన చేయాలని, విద్యార్థుల ఆరోగ్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థులతో మాట్లాడుతూ సబ్జెక్టులలో ప్రశ్నలు అడిగి, మధ్యాహ్న భోజనం



నాణ్యత, సౌకర్యాల కల్పన అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థుల పఠన సామర్థ్యాన్ని పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి మొహమ్మద్ అబ్దుల్ హై, మండల పంచాయతీ అధికారి, పంచాయితీ కార్యదర్శి, సర్పంచ్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఇండ్ల గణన విధులు సమర్థవంతంగా నిర్వహించాలి

జనగణన2027 మొదటి విడతలో భాగంగా ఇండ్ల గణన విధులు సమర్థవంతంగా నిర్వహించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ముఖ్య ప్రణాళిక అధికారి, జిల్లా జనగణన అధికారి పాపయ్య, ఉపగణాంక అధికారి, అదనపు జనగణన అధికారి రాజేందర్ లతో కలిసి మండల ప్రణాళిక గణాంక అధికారులు, సాంకేతిక సహాయకులకు జనగణన ప్రక్రియ, యాప్ నిర్వహణపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేయబోయే సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు జనాభా లెక్కల ప్రాతిపదిక ఉపయోగపడుతుందని తెలిపారు. జనగణన విధులను సక్రమంగా నిర్వహించాలని, ప్రక్రియ నిర్వహణ, సాంకేతికత వినియోగంపై అవగాహన కలిగి ఉండాలని, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి యాప్ ద్వారా జనగణన చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

**కాల్వశ్రీరాంపూర్ ప్రభాతవార్త:**



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావును ప్రభుత్వ విప్ ప్రకటించడంతో మండల కేంద్రంలో శుక్రవారం మండల కాంగ్రెస్ శ్రేణులుఅంబేద్కర్ విగ్రహం వద్ద పటాకులు కాల్చి స్వీట్ల పంపిణీ చేశారు ఈ సందర్భంగా మండల మాజీ అధ్యక్షుడు మాట్లాడుతూ పెద్దపల్లి ఎమ్మెల్యే విజా రమణారావుకు ప్రభుత్వ విప్ ప్రకటించడం సంతోషకరమని అన్నారు ఎమ్మెల్యే అంచలంచలుగా ఎదిగారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాజనవేన సదయ్ ఏఎంసి చైర్మన్ రామిడి తిరుపతి రెడ్డిఅన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ సర్పంచులు ఉపసర్పంచులు గ్రామ శాఖ అధ్యక్షులు అనుబంధ సంఘాల నాయకులు మహిళలు అభిమానులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దుతా

## సర్పంచ్ సంపత్ కుమార్

### స్టీల్ ప్లేట్లు,స్టీల్ గ్లాసుల పంపిణీ

**జూలపల్లి,ప్రభాతవార్త:**





జూలపల్లి మండలం తేలుకుంట గ్రామంలో స్వచ్ఛ శుక్రవారంలో భాగంగా గ్రామంలో ఉన్న టిఫిన్ సెంటర్లకు స్టీల్ ప్లేట్లు,స్టీల్ గ్లాసులుపంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సంపత్ కుమార్ మాట్లాడుతూ తేలుకుంట గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దడమే మా పాలకవర్గ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. అందుకు గ్రామ ప్రజలందరూ సహాయ సహకారాలు అందించాలని కోరారు. స్టీల్ ప్లేట్లు,స్టీల్ గ్లాసులు విరాళంగా అందించిన కోడూరి ప్రవీణ్ కుమార్ ను సర్పంచ్,ఉపసర్పంచ్,కార్యదర్శి, పాలకవర్గం సభ్యులందరూ అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాంపల్లి సంపత్ కుమార్,ఉప సర్పంచ్ దావు సంపత్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి సతీష్,వార్డు సభ్యులు మేకల శంకర్,గుజ్జేటి కుమార్, అడ్డగుంట కుమార్,గోడిసెల కృష్ణ, తిరుపతి,నాయకులు బోట్ల వెంకటేష్,కత్తెర్ల శ్రీనివాస్,కుమార్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# విద్యారంగాన్ని విస్మరించిన ప్రభుత్వం



**గోదావరిఖని ,ప్రభాతవార్త:**రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని విస్మరించిందని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం విమర్శించారు. అసెంబ్లీలో ప్రకటించిన బడ్జెట్‌లో విద్యకు కేవలం 8.22 శాతం మాత్రమే కేటాయించడం విద్యార్థి వ్యతిరేక విధానానికి నిదర్శనమని అన్నారు. ఎన్నికల సమయంలో 15 శాతం నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం, ఇప్పుడు అరకొరా కేటాయింపులతో సరిపెట్టుకోవడం దారుణమని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు భారీగా ఉన్నప్పటికీ తక్కువ మొత్తమే కేటాయించడం ఆందోళన కలిగిస్తోందన్నారు.

# గత ప్రభుత్వాల బాటలోనే ప్రస్తుత ప్రభుత్వం

## సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** నిరుద్యోగులను మోసం చేయడంలో గత ప్రభుత్వాల బాటలోనే ప్రస్తుత ప్రభుత్వం పయనిస్తోందని సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం తెలిపారు. శుక్రవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ పై ఆయన అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తాండ్ర సదానందం మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల వేళ యువతకు హామీ ఇచ్చిన నిరుద్యోగ భృతి గురించి బడ్జెట్ లో ఎక్కడా ప్రస్తావించకపోవడం దారుణమన్నారు. నిరుద్యోగులకు ప్రభుత్వం మరోసారి అన్యాయం చేసిందని పేర్కొన్నారు. అలాగే మహిళలకు ప్రతి నెల ఇస్తామన్న 2500 రూపాయల నగదు జమ హామీని కూడా ప్రభుత్వం పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఎన్నికల హామీలను నెరవేర్చాలని, నిరుద్యోగ భృతి మరియు మహిళలకు ఆర్థిక సహాయం అందించేలా చర్యలు తీసుకోవాలని తాండ్ర సదానందం డిమాండ్ చేశారు.

# ఆర్జీ1లో ఆర్థిక సమీక్ష సమావేశం

**గోదావరిఖని, ప్రభాతవార్త:** ఆర్జీ1 జీఎం కార్యాలయం సమావేశ హాలులో 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సమీక్ష సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన అకౌంట్ బుక్స్ ముగింపు ప్రక్రియ (ఫైనాన్షియల్ ఇయర్ క్లోజింగ్) పై అధికారులు విస్తృతంగా చర్చించారు. గనుల వారీగా పెండింగ్‌లో ఉన్న ఆర్థిక అంశాలను సమగ్రంగా పరిశీలించి, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై స్పష్టమైన దిశానిర్దేశం ఇచ్చారు. భవిష్యత్ కార్యాచరణపై కూడా విపులంగా చర్చిస్తూ, పనితీరును మరింత మెరుగుపరచాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా సీనియర్ అకౌంట్స్ అధికారి ఏ. క్రాంతి కుమార్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆర్థిక అంశాలను వివరంగా వివరించారు. ఈ సమావేశంలో ఎస్.ఓ టు జీఎం కె. చంద్రశేఖర్, జీడీకే11 ఏజెంట్ సీహెచ్ శ్రీనివాస్, డీజీఎం (ఫైనాన్స్) ఎస్. ధనలక్ష్మి బాయి, తదితరులు పాల్గొన్నారు.

# ఉచ్చారణ నైపుణ్యంతో ఆకట్టుకున్న విద్యార్థులు

## బహుమతులు అందజేసిన ఎంఈఓ ఆరేపల్లి రాజయ్య



**సుల్తానాబాద్, ప్రభాతవార్త:**
తెలంగాణ సమగ్ర శిక్ష కార్యక్రమంలో భాగంగా మండల స్థాయి రీడింగ్ ఛాంపియన్షిప్ పోటీలు శుక్రవారం స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ పఠన ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య మాట్లాడుతూ, పఠన నైపుణ్యం విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది అని పేర్కొన్నారు. ఉత్తమ ప్రదర్శన ఇచ్చిన విద్యార్థులను ఎంపిక చేసి బహుమతులు ప్రదానం చేశారు. ఫలితాల్లో తెలుగు జూనియర్ విభాగంలో బి. హిమాన్షు, ఆంగ్లంలో ఎం. సాయి సమీరా (ఎంపీపీ ఎస్, నీరుకుల్లా) ప్రథమ స్థానాలు సాధించారు. అలాగే 3, 4, 5 తరగతుల విభాగంలో తెలుగు విభాగంలో సిరివెన్నెల (ఎంపీపీ ఎస్, అల్లిపూర్), ఆంగ్లంలో ఎన్. వేద విలాసిని (ఎంపీపీ ఎస్, తొగర్రాయి) ప్రథమ స్థానాల్లో నిలిచారు. వీరు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎస్. రత్నాకర్ రెడ్డి, టి. దివాకర్, డీఆర్‌పీ ఆర్. కిరణ్ కుమార్, మండల రిసోర్స్ పర్సన్స్ వి. తిరుపతిరెడ్డి, అనిల్ కుమార్, ఎమ్.డి. మన్సూర్, తుల సుధాకర్ రావు, జె. వాణి తదితరులు పాల్గొన్నారు. వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సీఆర్‌పీలు హాజరయ్యారు.

# కొలనూరులో

# కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సంబరాలు

**ఓదెల, ప్రభాతవార్త:**
ఓదెల మండలం కొలనూరు రైల్వే గేటు వద్ద పెద్దపల్లి అభివృద్ధి ప్రదాత శాసనసభ్యులు చింతకుంట విజయ రమణరావు ను ప్రభుత్వ విప్ గా నియామకం పట్ల సీఎం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి అభినందనలు తెలిపిన సింగిల్ విండో మాజీ చైర్మన్ గోపు నారాయణరెడ్డి అలాగే విజయ రమణారావుపావని ల పెళ్లిరోజు సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరారు అనంతరం స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బైరీ రవి గౌడ్, సర్పంచ్ పల్లె కనకయ్య, మడక సర్పంచి ఆవాల ప్రసాద్,సామడిలీశంకర్, కందుల సదాశివ్ పటేల్, రాపోలు హనుమంతరావు, తోట సంతోష్ రావు,అమ్ముల బిక్షపతి,పాకాల కరుణాకర్ రెడ్డి,జంగం కొమురయ్య,గంట రమేష్ గోపు రవి తదితరులు పాల్గొన్నారు

# ఓదెల కవి రవీంద్ర చారికి ఘన సన్మానం, మెమొంటో అందజేత

**ఓదెల, ప్రభాతవార్త:**
ఉదయసాహితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు దాస్యం లక్ష్మయ్య, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు దాస్యం సేనాధిపతి ఆధ్వర్యంలోశ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పండుగను పురస్కరించుకొని గురువారం పెద్దపల్లి లోని ట్రినిటి డిగ్రీ కళాశాల లో ఉగాది కవిసమ్మేళనం నిర్వహించినారు ఈ కవి సమ్మేళనంలో ఓదెల మండల కేంద్రానికి చెందిన గవర్నర్ అవార్డు గ్రహీత బ్రాహ్మండ్లపల్లి రవీంద్ర చారి పాల్గొని "శ్రమజీవి" అనే కవిత చదివి వినిపించారు నిర్వాహకులు రవీంద్ర చారి ని శాలువాతో ఘనంగా సన్మానించి మెమొంటో అందజేశారు ఉగాది కవిసమ్మేళనం లో జిల్లాలోని 30 మంది పైగా కవులు, కయిత్రులు కవితాగానం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవీంద్ర చారి కి శుభాకాంక్షలు తెలిపి వివిధ సాహిత్య కార్యక్రమాలలో పాల్గొని ఓదెల గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని గ్రామ సర్పంచ్ కనికిరెడ్డి సతీష్ అన్నారు



# ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

## .. ..హాజరైన ప్రముఖులు.



**మెట్పల్లి అర్బన్ ప్రభాతవార్త :** మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా టీయుడబ్ల్యుజే. ఐజెయు ఆధ్వర్యంలో రంజన్ సందర్భంగా శుక్రవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. పట్టణంలోని మక్కా మసీదులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ కార్యక్రమంలో పట్టణంలోని ప్రముఖులు, విలేకరులు పాల్గొని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ. పట్టణంలో అన్ని మతాల వారు సోదరభావంతో ఉంటారని.ప్రతి పండగను అందరూ కలిసి ఆచరిస్తారని మతాలకు అతీతంగా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం సంతోషదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మాజీ ఎమ్మెల్యే టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు.కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకారి నవీన్, మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు జువాడి కృష్ణారావు, కౌన్సిలర్ లు ఖాజా అజీమ్, గుడికందుల అజయ్, నునుగొండ నరేష్, మాజీ కౌన్సిలర్ మహ్మద్ షాకీర్ సిద్ధికి, మాజీ ఎంపీపీ మారు సాయి రెడ్డి, మాజీ సర్పంచ్ కొమిరెడ్డి లింగారెడ్డి, టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షుడు చీటీ శ్రీనివాసరావు, టీయూడబ్ల్యూజే ఐజేయు మెట్ పల్లి అధ్యక్షుడు డా: బూరం సంజీవ్, జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్, ఉపాధ్యక్షులు జంగం విజయ్, అఫ్రోజ్ , జిల్లా కార్యవర్గ సభ్యులు సాజిద్ పాషా, బాసెట్టి హరీష్, గౌరవ సలహాదారులు దాసం కిషన్, క్యాషియర్ మక్సూద్, జాయింట్ సెక్రెటరీ పుంద్ర శశికాంత్ రెడ్డి, పింజర్ శివ, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి సమీయుద్దీన్, కార్యవర్గ సభ్యులు పొనగాని మహేందర్, కుర్ర రాజేందర్ ,యానం రాకేష్ ,రఫీ ఉల్లా, సోహెల్ , హైమద్, ముత్యాల రమేష్ , ఓంకారి శ్రీనివాస్,బొల్లం రాజు,మాజీ అధ్యక్షుడు ఆగ సురేష్ సభ్యులు ఆదిల్ పాషా, రమణ, ఏసమేని గణేష్, ఎండి అభిద్, శశి కుమారు, అమ్ముల ప్రవీణ్ , తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు సకాలంలో టీకాలు వేయించాలి

## పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ నరేష్.



**మెట్ పల్లి,ప్రభాతవార్త:** పాడిరైతులు పశువులకు సకాలంలో టీకాలు వేయించి, మూగ జీవాలను వ్యాధుల బారి నుండి రక్షించాలని పశు వైద్య, పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బోనగిరి నరేష్ అన్నారు. మండలంలోని చింతలపేట గ్రామంలో పశువైద్య,పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ భోనగిరి నరేష్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈసందర్భంగా టీకాలు,టాగ్స్,ఆన్లైన్ అప్లోడింగ్ వివరాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ మనీషా పటేల్ ని అడిగి తెల్సుకున్నారు. ఈ టీకాల కార్యక్రమం ఏప్రిల్ 9 వరకు కొనసాగుతుందని, ప్రభుత్వం ఉచితంగా అందజేసే ఈ టీకాలను పశుపోషకులు తప్పనిసరిగా పశువులకు వేయించాలని తెలిపారు.గాలికుంటు వ్యాధి అంటువ్యాధి,ఇది సోకిన పశువులకు తీవ్ర జ్వరం వచ్చి నీరసించిపోతాయని,ఆరు నెలలకు ఒకసారి తప్పనిసరిగా గాలికుంటూ వ్యాధి నివారణ టీకాలు వేయించాలన్నారు. ఈకార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ కొమ్మెర మనీషా పటేల్, సర్పంచ్ తొట్ల చిన్నయ్య ,ఉపసర్పంచ్ బోత్కూరి లింగారెడ్డి పశువైద్య సహాయక సిబ్బంది రమాదేవి,ఆఫీస్ సబార్డినేట్ చిరంజన్, మోహన్, పాడిరైతులు,తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ పండగకు ఏర్పాట్లు పూర్తి

## కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర నాయకులు కృష్ణారావు.



**మెట్ పల్లి,ప్రభాతవార్త:** ముస్లిం సోదరుల పవిత్ర పండగ రంజాన్ కోసం పట్టణంలోని వెంకట్రావుపేట ఈద్గా వద్ద ఏర్పాట్లు పూర్తి అయినట్లు కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. ఈసందర్భంగా వెంకట్రావుపేట వద్ద గల ఈద్గా ఈద్ స్థలాన్ని, ఏర్పాట్లను జువ్వాడి కృష్ణారావు,సిఐ అనిల్ కుమార్,ఎస్ ఐ కిరణ్ కుమార్ లు శుక్రవ్నార పరిశీలించారు.అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ..రంజాన్ పండగ కోసం ఎన్నడూ లేని విధంగా ఈద్గా వద్ద ఏర్పాట్లు ఘనంగా జరుగుతున్నాయని,ప్రభుత్వం అధిక నిధులు మంజూరి చేసి,పటిష్ట ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు, నాయకులు ముఖీమ్,అజీమ్,మహేష్, అక్తర్ జానీ, రైసొద్దీన్, వకీల్,కొమిరెడ్డి లింగారెడ్డి, నజీమ్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఉపయోగపడే సూచికల బోర్డు ఏర్పాటు

## సీనియర్ సివిల్ జడ్జి నాగేశ్వర్ రావ్



**మెట్ పల్లి కల్చరల్,ప్రభాత వార్త** మెట్ పల్లి కోర్టు భవనాల్ని సూచిస్తూ ఏర్పాటు చేసిన బోర్డుని సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రతిరోజూ కోర్టుకు వచ్చే ప్రజలకు ఉపయోగ పడే సూచిక బోర్డు ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. కోర్టుకి ఉపయోగపడే పనుల్ని చేయడంలో బార్ అసోసియేషన్ ముందు ఉండటం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమం లో జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్, అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తోగిటి రాజశేఖర్, జాయింట్ కార్యదర్శి గజేల్లి రామ్ దాస్, లైబ్రరీ సెక్రటరీ పులి నర్సయ్య, మహిళా ప్రతినిధి ఆకుల మానస, ఈసి సభ్యులు కట్టా నర్సాగౌడ్, మన్నె గంగాధర్, గురిజెల గోపి, సీనియర్ సూపరేంటెండెంట్ మురళి మరియు సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# గుత్తి కోయలకు బట్టల పంపిణీ

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::. మండలంలోని బూరుగుపేట గ్రామపంచాయతీ పరిధి ఉట్ల తోగు గొత్తి కోయలకు శుక్రవారం గ్రేస్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా బట్టలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ దేవరాజు ఏకాం బరం, జిల్లా కోఆర్డినేటర్ సత్యనారాయణ, మాట్లాడారు. అటవీ ప్రాంతంలో ఎలాంటి సౌకర్యాలు లేకుండా జీవిస్తున్న నిరుపేదలకు ట్రస్టు తరుపున సాయం అందించడం జరిగిందన్నారు. 50 మంది పిల్లలతో పాటు పెద్దవాళ్లకు రగ్గులు, దుప్పట్లు, మహిళలకు చీరలు, టవల్స్ అందించడం జరిగిందన్నారు. కార్య క్రమంలో బూర్గుపేట గ్రామ సర్పంచ్ సేద మల్లక్క సారంగం, నాయకులు భీమ్ రావు, స్వచ్ఛంద సంస్థ సభ్యులు చిర్ర గణేష్, లెక్చరర్ చిర్ర సురేష్, రత్నం సురేందర్, కేతిరి బిక్షపతి తదితరులున్నారు.

# మెట్‌పల్లి వార్త

# ఘనంగా పిచ్చుకల దినోత్సవం

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



మండలంలోని తిమ్మాపూర్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో ప్రపంచ పిచ్చుకల దినోత్సవంను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గుర్రాల విజయలక్ష్మి మాట్లాడుతూ గతంలో ప్రతి ఇంటి ఆవరణలో, పెరట్లో కిచకిచమని పిచ్చుకలు సందడి చేసేవని, ప్రస్తుత కాలంలో సెల్ఫోన్ రేడియేషన్ వల్ల, రసాయన ఎరువుల వల్ల, చెట్ల నరికివేత వల్ల, కాంక్రీట్ నిర్మాణాల వల్ల అంతరించిపోయే దశలో ఉన్నాయని, వీటిని రక్షించే బాధ్యత మన అందరిదీ అని విద్యార్థులందరికీ అవగాహన కల్పించడం జరిగింది. పాఠశాల ఉపాధ్యాయుడు తులసి వేణుగోపాల్ విద్యార్థులతో కలిసి వేసవి తాపం నుంచి పక్షులను రక్షించేవిధంగా వాడి పడేసిన ఖాళీ వాటర్ బాటిల్స్ ని ఉపయోగించి హాంగింగ్ ఫీడర్స్ ను తయారు చేసి వాటిని ఇంటి ఆవరణలో లేదా చెట్టు కొమ్మల్లో వేలాడదీస్తూ పక్షుల దాహార్తిని తీర్చాలని విద్యార్థులను కోరారు. ఇట్టి కార్యక్రమంలో హెచ్ఎం విజయలక్ష్మి, ఉపాధ్యాయులు వేణుగోపాల్, నరేష్, మంజునాథ్, వేదశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# కౌన్సిలర్ ను సన్మానించిన మున్నూరుకాపు సంఘం

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:



ఇటీవల మున్సిపల్ ఎన్నికల్లో 13 వ కౌన్సిలర్ గా ఎన్నికైన గుడికందుల అజయ్ ని రేగుంట మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సత్కరించారు.వార్డులో మంచినీటి సమస్య,స్మశాన వాటిక సుందరీకరణకు కృషి చేయాలని కోరారు.సంఘం అధ్యక్షులు న్యావనంది రఘు, గంగారం, రాజేష్, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఆర్టీసీ బస్ ఢీకొని వృద్ధుడు మృతి

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:

మెట్ పల్లి పట్టణంలోని కొత్త బస్ స్టాండ్ ఇన్ గేటు దగ్గర ఆర్టీసీ బస్సు డ్రైవర్ మారిపెల్లి నారగౌడ్ అతి వేగంగా అజాగ్రత్తగా బస్సు నడిపి నిల్చొని ఉన్న శాంతినగర్ కు చెందిన పనటి దుర్గయ్య ను శుక్రవారం ఢీ కొట్టడం తో తీవ్ర గాయాలయ్యాయి. హుటాహుటిన మెట్పల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సాయంత్రం మృతి చెందాడు.మృతుని భార్య విజయ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు.

# కాకతీయ హరిత హోటల్ వద్ద స్వచ్ఛభారత్

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::

ముఖ్య మంత్రి మరియు టూరిజం మంత్రి జూపల్లి కృష్ణారావు, టూరిజం ఎండీ క్రాంతి సూచనల మేరకు ప్రజా పాలన 99 రోజుల ప్రణాళికలో భాగంగా హరిత హోటల్ రామప్ప లో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. హరిత హోటల్ పరిసర ప్రాంతాలలో పిచ్చి మొక్కలను, చెత్త చెదారాన్ని తీసేసి శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో హరిత హోటల్ మేనేజర్ రంజిత్ కుమార్, సూపర్వైజర్ రాకేష్, హరిత హోటల్ స్టాఫ్ నర్సయ్య,రవి ,సంతోష్ ,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# జనగణన కార్యక్రమాన్ని ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలి

**భవిష్యత్తు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రణాళికకు గణాంకాలు కీలకం**

**శిక్షణ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్‌లు**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**




జనగణన కార్యక్రమాన్ని ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ లు బి. ఎస్. లత మరియు బి. రాజ గౌడ్ తెలిపారు. శుక్రవారం జనగణన 2027 కార్యక్రమం నిర్వహణలో భాగంగా తొలిదశలో నిర్వహించనున్న హౌస్ లిస్టింగ్ , హౌసింగ్ సెన్సెస్ సంబంధించి సంబంధిత అధికారులకు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న మూడు రోజుల శిక్షణ ముగింపు కార్యక్రమం నిర్వహించారు. జిల్లా అదనపు కలెక్టర్ లు మాట్లాడుతూ జనగణన తొలి దశ లో నిర్వహించాల్సిన హౌస్ లిస్టింగ్ కార్యక్రమం పై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో చెప్పిన అంశాలు ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గతంలో పలు మార్లు సామాజిక, ఆర్థిక సర్వే నిర్వహించామని, ఇందులో సమాచారం అందించడం ఐచ్ఛికమని, కానీ జనగణన కార్యక్రమంలో ప్రతి ఒక్కరు తప్పనిసరిగా సమాచారం ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. జనగణన కార్యక్రమంలో సమాచారం ఇవ్వడానికి నిరాకరించినా, తప్పుడు సమాచారం అందించిన చట్టం ప్రకారం కేసు నమోదు చేసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఎన్యుమరేటర్లకు జనగణన సంబంధించి అన్ని అంశాలలో పూర్తి అవగాహన ఉండాలని అన్నారు. జనగణన సంబంధించి అధికారులకు ఇచ్చిన మేటిరియల్ ఒకటి రెండు సార్లు చదవాలని అన్నారు. జనగణన సంబంధించి సాఫ్ట్ వేర్ పని తీరు గమనించాలని, ప్రతి ఒక్క అంశాన్ని అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని కింది స్థాయి సిబ్బందికి వదిలి పెట్టవద్దని అన్నారు. జనగణన కార్యక్రమం దేశ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రజల నివాస గృహాల వివరాలు, మౌలిక సదుపాయాల స్థితి, కుటుంబాల వివరాలు తదితర అంశాలను ఈ దశలో నమోదు చేయడం జరుగుతుందని వివరించారు. శిక్షణలో భాగంగా డేటా సేకరణ విధానం, డిజిటల్ పరికరాల వినియోగం, ఫీల్డ్ స్థాయిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. మే 11 నుంచి జనగణన కార్యక్రమం ప్రారంభమై అవకాశం ఉందని పేర్కొన్నారు. జిల్లాలో జనగణన కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా భవిష్యత్తులో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ప్రణాళికకు అవసరమైన ఖచ్చితమైన గణాంకాలు సిద్ధమవుతాయని పేర్కొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో.. ఏవో హకీమ్ మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## విద్యకు సరిపోని కేటాయింపులు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జనాకర్షక పథకాలకే తప్ప ప్రస్తుత విద్యా వ్యవస్థను బాగు చేసే విధంగా విద్యారంగానికి కేటాయింపులు లేవని స్టేట్ టీచర్స్ యూనియన్ జగిత్యాల జిల్లా శాఖ అభిప్రాయపడింది. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ పై ఎస్టీయూ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి లు బైరం హరికిరణ్, పాలేపు శివరామకృష్ణ అన్నారు. వారు మాట్లాడుతూ 2026 27 ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదించిన రూ 3,24,234 కోట్ల బడ్జెట్ లో విద్య, మానవ వనరులకు కేటాయించింది 26,674 కోట్లు మాత్రమే.. ఇది మొత్తం బడ్జెట్లో 8.2!!. ఉదయం అల్పాహారం, ఇంటర్ వరకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన ఆహ్వానించదగినదే.. గత సంవత్సరం కంటే రూ 3,566 కోట్లు అదనంగా కేటాయించినప్పటికీ పెంచిన మొత్తం బ్రేక్ ఫాస్ట్, ఇంటర్ వరకు మధ్యాహ్న భోజన పథకం విస్తరణ, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు కోసమే సరిపోకపోవచ్చు. అన్ని పాఠశాలల్లో మౌలిక వసతుల మెరుగుదల గురించి, మధ్యాహ్నభోజనం నాణ్యత పెంపు గురించి అదనపు నిధుల కేటాయింపు ప్రస్తావన లేదు. గత సంవత్సరం 7.58 శాతం కేటాయించగా, ఈ సంవత్సరం 8.22 శాతం కేటాయించారు. విద్యకు 15శాతం




కేటాయిస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టో లో పేర్కొన్న హామీ వరుసగా 3 వ సారి బడ్జెట్లో కూడా నెరవేరలేదు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ ను సమీక్షించి కనీసం 15 శాతం కేటాయించాలని ఎస్టియు డిమాండ్ చేసింది...ఉద్యోగుల ఆరోగ్య పథకానికి రూ 1056 కోట్లు కేటాయింపును స్వాగతిస్తూనే మరి పీఆర్సీ సంగతేంటి? అని ప్రశ్నించారు... ఉద్యోగుల ఆరోగ్య పథకానికి అయ్యే ఖర్చు మొత్తం రూ 1056 కోట్లు రాష్ట్ర ప్రభుత్వమే భరించి ఉద్యోగులకు, పెన్షనర్ల కు వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యులకు డిజిటల్ హెల్త్ కార్డులపై నగదు రహిత వైద్యం అందించాలని ప్రభుత్వం నిర్ణయించడాన్ని స్టేట్ టీచర్స్ యూనియన్ స్వాగతిస్తున్నదని అన్నారు.. తెలంగాణ రెండో పీఆర్సీ అమలు గురించి గానీ, అదనపు నిధుల కేటాయింపు గురించి గానీ బడ్జెట్ లో ప్రస్తావించకపోవడం ఉద్యోగ, ఉపాధ్యాయులను నిరాశకు గురిచేసిందన్నారు.

## డాక్టర్ సింగం భాస్కర్‌కు టీబీసీ జేఏసి, టాస్కాల సన్మానం

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**



అంతర్జాతీయ స్థాయిలో అరుదైన గౌరవం దక్కిన జగిత్యాల పట్టణ నేతాజీ కళాశాల అధినేత సింగం భాస్కర్ ను టీ బీసీ జేఏ సి రాష్ట్ర అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో వివిధ సంఘాల ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. శుక్రవారం జిల్లా కేంద్రం లోని సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ సమావేశ మందిరం లో డాక్టరేట్ పొందిన సింగం బాస్కర్ ను టీ బీసీ జేఏ సీ, సీనియర్ సిటిజెన్స్, పెన్షనర్స్, సంఘాలు సన్మానించాయి. ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ గత 38ఏళ్ళుగా విద్యారంగం లో భాస్కర్ విశిష్ట సేవలు అందించాడని, అనేక మంది నేతాజీ కళాశాలలో చదివిన విద్యార్థులు ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడ్డారని కొనియాడారు. ఈ కార్యక్రమం లో టీ బీసీ జేఏ సీ జిల్లా అధ్యక్షులు కొండా లక్ష్మణ్, మహిళా సంఘము అధ్యక్షురా లు గంగము జలజ, సీనియర్ సిటిజెన్స్ నేతలు గౌరిశెట్టి విశ్వనాతం, పి. సి. హన్మంత్ రెడ్డి, అశోక్ రావు, సింగం గంగాధర్, వెళముల ప్రకాష్ రావు, పెన్షనర్స్ నేతలు వీరా రెడ్డి, గంగాధర్, ఉమ్మడి జిల్లా యువజన జేఏ సీ అధ్యక్షులు దొనూరి భూమాచారి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భక్త మార్కండేయ దేవాలయం ఉగాది వేడుకలు

**జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:**



జిల్లా కేంద్రం లోని శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో, ఉగాది పర్వదినం పురస్కరించుకొని, గత రెండు సంవత్సరాలుగా అన్నమయ్య పద యజ్ఞం వారిచే, భక్తి సంగీత విభావరి కార్యక్రమం జరుగుతుంది. ఆలయ అధ్యక్షుడు బోగంగాధర్(చిన్న జీ ఆర్) కార్యదర్శి గాదాసు రాజేందర్, మరియు కార్యవర్గ సభ్యులు ఆలయ మాజీ అధ్యక్షులు ఆకుబత్తిని గౌరి శ్రీనివాస్, రేపల్లె హరికృష్ణ, గన్నేరువరం రమేష్, కిష్టంపేట రమేష్ రెడ్డి, అందె శ్రీనివాస్, తదితరులు చక్కని గానామృతాన్ని వినిపించారని, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం తెలిపారు. చక్కని సౌండ్ సిస్టంతో అన్నమయ్య భక్తి సంగీత విభావరి ఘనంగా జరిగింది. అత్ర అర్ధరాత్రి వరకు జరిగిన ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో శ్రోతలు పాల్గొని, గాయకులను అభినందించారు.




## అనుమతులు లేకుండా ప్లే స్కూల్ నిర్వహణపై ఆగ్రహం

**-అధిక ఫీజుల వసూళ్లపై ఆరోపణలు**

**-తక్షణ చర్యలకు ప్రజల డిమాండ్..**

రాయికల్ ప్రభాతవార్త:




రాయికల్ పట్టణంలో అనుమతులు లేకుండా"కేంబ్రిడ్జ్ ప్లే స్కూల్" పేరుతో విద్యాసంస్థ నిర్వహణ జరుగుతున్నట్లు సమాచారం వెలుగులోకి వచ్చింది. స్కూల్ నిర్వహణ సమయంలో విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇక ముఖ్యంగా ప్రభుత్వ ఉపాధ్యాయురాలు ప్రైవేట్ ప్లే స్కూల్ నిర్వహిస్తున్నారనే విషయం బయటపడటం చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వ సేవలో ఉంటూ ప్రైవేట్ విద్యాసంస్థ నడపడం నిబంధనలకు విరుద్ధమని విద్యా వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ విషయంపై స్థానిక విద్యాధికారులు ఇప్పటివరకు స్పందించకపోవడంపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చిన్నారుల భవిష్యత్తుతో ఆటలాడుతున్న ఈ వ్యవహారంపై వెంటనే విచారణ జరిపి, సంబంధిత వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అనుమతులు లేకుండా విద్యాసంస్థలు నడపడం, అధిక ఫీజుల వసూళ్లు జరగడం వంటి అంశాలను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకొని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## 2 లక్షల 50వేల ఎల్ఓసీ అందజేసిన ఎమ్మెల్యే

**జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:**



జగిత్యాల మండలం రూరల్ నర్సింగాపూర్ గ్రామానికి చెందిన నాగపురి సురేష్ అనే వ్యక్తి గత కొంతకాలంగా గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. సురేష్ ఆరోగ్య పరిస్థితిని, కుటుంబ ఆర్థిక స్థితిని గమనించిన గ్రామ నాయకులు ఈ విషయాన్ని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా పేద కుటుంబం పడుతున్న ఇబ్బందులను తెలుసుకున్న ఎమ్మెల్యే తక్షణమే స్పందించి, ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 2,50,000 రూపాయల విలువైన ఎల్ఓసీ పత్రాన్ని ,సురేష్ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎం సహాయనిధి ఒక వరమని పేర్కొన్నారు. మెరుగైన చికిత్స పొంది సురేష్ త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాయికల్ మాజీ ఎంపీపీ సంధ్యారాణి సురేందర్ నాయక్, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. తమ కష్టకాలంలో అండగా నిలిచి ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యేకు సురేష్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## అపర భద్రాద్రిలో.. బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించాలి.

### అధికారులు సమన్వయంతో పని చేయాలి.

### ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి.

ఇల్లందకుంట:ప్రభాతవార్త:

అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించాలని హుజురాబాద్ శాసనసభ సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి అన్నారు, శుక్రవారం ఇల్లందకుంట మండల కేంద్రంలోని, పలు శాఖల అధికారులతో బ్రహ్మోత్సవాల పై సమీక్ష సమావేశాన్ని ఆలయ నిర్వహణ అధికారి కందుల సుధాకర్ అధ్యక్షతన నిర్వహించారు, ఈ కార్యక్రమానికి హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి



కౌశిక్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ ్మ కిరణ్, తో పాటు పలువురు ఉన్నత అధికారులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 25 నుంచి వచ్చే నెల ఆరవ తేదీ వరకు, 11 రోజులు బ్రహ్మోత్సవాలపై అధికారులతో కో ఆర్డినేషన్ నిర్వహించారు, పలు శాఖల అధికారులతో మాట్లాడుతూ పోలీస్ శాఖ వారు బందోబస్తు ట్రాఫిక్ నిబంధనల గురించి మాట్లాడారు, అలాగే మునిసిపాలిటీ సిబ్బంది గ్రామపంచాయతీ శానిటేషన్, మంచినీటి సౌకర్యాన్ని అందించాలన్నారు, భక్తులకు జమ్మికుంట నుండి ఇల్లందకుంట వరకు బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని అలాగే రెండు అంబులెన్స్లు వైద్య ఆరోగ్యశాఖ వాళ్ళు ఏర్పాటు చేయాలని, కోనేరు వద్ద గజ ఈతగాళ్లను ఏర్పాటు చేయాలని, పలు శాఖల శాఖల అధికారులకు సూచించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కరీంనగర్ లోనే అతిపెద్ద దేవాలయం అయిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాల సమీక్ష సమావేశానికి కరీంనగర్ జిల్లా కలెక్టర్ సిపి అబ్దుల్ అలం రాకపోవడం చాలా బాధాకరమన్నారు, లక్ష మంది వచ్చే ఈ శ్రీరామనవమికి భక్తుల పట్ల పోలీస్ శాఖ నిరక్ష ్యల్ల వహిస్తున్నట్లుగా ఉందన్నారు, అలాగే ఇంత పెద్ద జాతరకు పది లక్షల రూపాయలను ప్రభుత్వం ద్వారా అందించాలని అడిషనల్ కలెక్టర్కు ను కోరారు, కరెంటు సిబ్బంది గానీ, జమ్మికుంట హుజురాబాద్ మున్సిపాలిటీ శానిటేషన్ విషయంలో పలు జాగ్రత్త పడాలని, వివిధ పార్టీ నాయకులు పార్టీకి సంబంధించిన ఫ్లెక్సీలు గాని కటౌట్స్ గాని ఏర్పాటు, ఏర్పాటు చేసి భక్తులకు ఇబ్బంది కలిగించోద్దన్నారు, ఎక్సైజ్ శాఖ వారు దేవాలయ ప్రాంణంగాంలో వైన్ షాపులను బ్రహ్మోత్సవాల ప్రధాన ఘట్టమైన రోజున, బందు చేయాలని పేర్కొన్నారు. అధికారులందరూ సమీక్ష సమావేశంలో ప్రతి విషయాన్ని విన్న ప్రతిదిని సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి, బి వెంకట్ రమణ, దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు, హుజరాబాద్ ఏసిపి మాధవి, హుజూరాబాద్ ఆర్డీవో రమేష్, జమ్మికుంట మున్సిపాలిటీ చైర్మన్ మోలుగు ప్రశాంత్ కుమార్, ఎమ్మార్వో భాస్కర్, సర్పంచి ధారా సురేష్, ఆలయ నిర్వహణ అధికారి కందల సుధాకర్, తో పాటు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మసీద్‌లో.. మాజీ మంత్రి ఈటల జన్మదిన వేడుకలు..

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, ప్రస్తుత మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ జన్మదినం సందర్భంగా పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాసం ఉంటున్న ముస్లిం సొదరులకు మైనార్టీ నాయకులు మహ్మద్ నసీరొద్దిన్ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలని గుల్జార్ మసీద్‌లో రంజాన్ ఉపవాసం దీక్షలు చేపట్టిన ముస్లిం సొదరులకు ఈటల రాజేందర్ జన్మదినం సందర్భంగా ఇఫ్తార్ విందు అందించారు. ఇఫ్తార్ విందు ఆలకించిన ముస్లిం సొదరులు మాజీ మంత్రి, మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ నిండునూరేళ్ల సుఖ శాంతులతో జీవించి, ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ మరిన్ని ఉన్నత పదవులు అదిరోహించాలని వారు ప్రార్థనలు చేసారు. ఈ కార్యక్రమంలో మత గురువు మౌలానా మహ్మమద్ జహీరుల్ ఖాద్రీ అరగంట పాటు ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ముస్లిం సొదరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు మహ్మద్ ఇక్బాల్, జావిద్, రుస్తుం, అఫ్జల్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.



## ఘనంగా ఎం పి ఈటెల జన్మదిన వేడుకలు.....

వీణ వంక,ప్రభాతవార్త:

వీణ వంక మండలం కేంద్రములో శుక్ర వారం మాజీ మంత్రి, మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ జన్మదిన వేడుకలు మండ బిజెపి నేతలు గాలేటి సురేందర్ రెడ్డి, పూ దరి అనిల్ ఆధ్వర్యములో ,బీజేపీ శ్రేణుల నడుమ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ ప్రజా ప్రతినిధులు, నాయకులు



కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసి, టపాసులు కాల్చి సంబరాలు చేసుకొన్నారు. అనంతరం మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ పెద్ది మళ్ళా రెడ్డి, మాజీ సర్పంచ్ గాలేటి జ్యోతి సురేందర్ రెడ్డి , మాజీ సర్పంచ్ ఎ నగంటి విజయ శ్రీనివాస్ లు మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించడంతో పాటు నియోజక వర్గ అభివృద్ధికి ఎనలేని కృషి వ్యక్తి ఈటెల అని కొనియాడారు. అంతే కాకుండా రాబోయే కాలంలో మరిన్ని పదవులు పొందాలని ఆకాక్షి ంచారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు నల్లగొని సరోజన రాజారాం, సంధ్య సందీప్, రజిత శ్రీనివాస్, సారమ్మ సారయ్య, నేత లు మారముల్ల కొమురయ్య, మోటము వెంకటేష్, ్ళు కుమార్, కుమార స్వామి, బొడిపెల్లి విష్ణు, అప్ప నీ కొమురయ్య, దాసారపు రాజు, మాడ విజేందర్ రెడ్డి, ఊడుగుల కుమార స్వామి, ఎటేపు మహేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బల్మూరి వెంకట్ కి ప్రభుత్వ విప్..

### కమలాపూర్ లో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు:

కమలాపూర్; ప్రభాత వార్త.

కమలాపూర్ మండల కేంద్రంలో డాక్టర్ ఎంఎల్సి బల్మూరి వెంకట్ కి ప్రభుత్వ విప్ గా నియమితులు అయిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని బాణ సంచా కాల్చి స్వీట్స్ పంచి సంబరాలు జరుపుకొని బల్మూరి వెంకట్ కి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కమలాపూర్ మండల అధ్యక్షుడు గుండపు చరణ్ పటేల్ మాట్లాడుతూ, పార్టీ కష్ట కాలంలో విద్యార్థి ఉద్యమ నేత గా,



హుజూరాబాద్ ఉప ఎన్నికల్లో పోటీ చేసి తర్వాత కూడా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మరియు ప్రజలకు అండగా ఉన్న నాయకుడు పార్టీ బలోపేతానికి కృషి చేసిన నాయకుడు కావున పార్టీ అధిష్టానం గుర్తించి రాబోయే ఎన్నికల్లో హుజూరాబాద్ నియోజకవర్గం నుండి పోటీకి టికెట్ ఇవ్వాలని కోరాడు. కమలాపూర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు దూడ శ్రీకాంత్ మాట్లాడుతూ, బల్మూరి కి విప్ ఇవ్వడం యువతకు కాంగ్రెస్ పార్టీ కి పెద్ద పీట వేస్తుందని అర్థం చేసుకోవచ్చు. విద్యార్థి నాయకునిగా బల్మూరి వెంకట్ యువతకి ఆదర్శంగా నిలిచారు అని అన్నాడు. ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట దేవస్థానం డైరెక్టర్ రిక్కల నారాయణ రెడ్డి, దేశరాజ్ పల్లి సర్పంచ్ మిట్టపల్లి కుమారస్వామి, మాట్ల రవీందర్, కొండా తిరుపతి, పాక రాజు, కడారి వెంకటేష్, ఎన్ఎస్యూఐ నాయకులు హనుమాన్ ప్రసాద్, బొంకూర్ కుమార్, వొళ్లాల శ్రీనివాస్, మాట్ల రాజేష్, శనిగరపు దినేష్, అంజద్, పోతిరెడ్డి ఓదెలు, గోల్కొండ దిలీప్, బోయిని శ్రీనివాస్, కట్కూరి ప్రభాకర్ రెడ్డి, ఎల్కటి అశోక్, రాజు, సాంబయ్య, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఈద్గాలో ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:

రంజాన్ పండుగ సందర్భంగా హుజురాబద్ పట్టణంలోని ఈద్గాలో చేస్తున్న ఏర్పాట్లను శుక్రవారం హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని సందర్శించి పరిశీలించారు. రంజాన్ పండుగ రోజు ప్రార్థన చేసుకునే వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్, జామే మస్జిద్ ఈద్గా, ఖబరస్తాన్ మేనేజ్ మెంట్ కమిటీ అధ్యక్షుడు ఎండి. ముజాహిద్ హుస్సేన్, మేనేజర్ భూపాల్ రెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్, సభ్యులు మహమ్మద్ ఫయజుద్దీన్, రియాసత్ అలీ, జవాన్ సుధీర్, ముస్లిం నాయకులు ఉల్ఫాత్, అబిద్ తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త

## వాటర్ లీకేజీ పనుల పరిశీలన.....

### నీటి ఎద్దడి నివారణ చర్యలు చేపట్టిన మున్సిపల్ చైర్మన్...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఆబాది జమ్మికుంటలో, జమ్మికుంట పట్టణంలోని బస్టాండ్ సమీపాన వాటర్ లీకేజీ పనులను జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మెలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) పరిశీలించి నీటి ఎద్దడి నివారణ చర్యలకు శ్రీకారం చుట్టారు. జమ్మికుంట



పట్టణ పరిధిలోనీ ఆబాది జమ్మికుంటలో ఇటీవల మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) పర్యటించిన సందర్భంగా నల్ల నీరు సమస్య ఉందని స్థానిక ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని స్థానిక కౌన్సిలర్ ఎగిత సుజాత అశోక్ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. వారు తెలిపిన వార్డులలో పరిశీలించగా పలు చోట్ల పైపులు లీకేజ్ ఉందని తెలుపగా వాటర్ సప్లయ్ సిబ్బందికి తెలుపగా వారు స్పందించి పనులు ప్రారంభించగా అట్టి పనులను చైర్మన్ పరిశీలించారు. జమ్మికుంట బస్టాండ్ సమీపంలో ఉన్న లీకేజీనీ త్వరితగతిన పూర్తిచేయాలని ప్రజలకు నీటి విషయంలో ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎగిత సుజాత అశోక్, వాటర్ సప్లై సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ..జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్)ని ఘనంగా సన్మానించిన తాపీ కార్మిక సంఘం.. .జమ్మికుంట పట్టణ పరిధిలోని నేతాజీ కార్మిక సంఘం నాయకులు మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) ని మర్యాద పూర్వకంగా వారి కార్యాలయానికి ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం అధ్యక్షుడు బిట్ల శ్రీనివాస్ ఉపాధ్యక్షుడు ఇల్లందుల భద్రయ్య మోలుగురీ శ్రీను, మైస సాంబయ్య పాల్గొన్నారు.

## ఘనంగా ఈటల జన్మదిన వేడుకలు..

### రూపాయి నాణాలతో తులాభారం..

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:

హుజూరాబాద్ నియోజకవర్గ మాజీ మంత్రి ప్రస్తుత మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ జన్మదిన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం జమ్మికుంట మాజీ సర్పంచ్ ఎర్రం రాజు సురేందర్ రాజు ఆధ్వర్యంలో రూపాయి నాణాలతో తులాభారం నిర్వహించారు. శామీర్పేట్ లోని ఈటల నివాసం ఆవరణలో నిర్వహించిన వేడుకలకు హుజురాబాద్ నియోజకవర్గం నుండి వేలాదిగా తరలి వచ్చి ఈటల కు జన్మదిన శుభాకాంక్షలు తెలపడంతోపాటు పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. హుజురాబాద్ నియోజకవర్గం తరపున సురేందర్ రాజ్ నిర్వహించిన తులాభారం అన్ని ప్రాంతాల ఈటల అభిమానులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మాజీ జెడ్పిటిసి శ్రీరామ్ శ్యామ్, ఈటల వ్యక్తిగత సహాయకులు ఎదులాపురం నరేందర్, షఫీ, రేణుకుంట్ల కుమార్, దుర్గయ్య, కొమ్ము అశోక్, ఇనుగాల రత్నాకర్, బొంతల అమరెందర్ తదితర నాయకులు పాల్గొన్నారు.



# సాధారణ కుటుంబం నుంచి ప్రజానాయకుడిగా ఎదిగిన ఈటెల

### బీజేపీ రామగుండం ఇంచార్జి కందుల సంధ్యారాణి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:





సాధారణ కుటుంబం నుంచి ప్రజానాయకుడిగా ఈటెల రాజేందర్ ఎదిగారని బీజేపీ రామగుండం ఇంచార్జి కందుల సంధ్యారాణి పేర్కొన్నారు. శుక్రవారం రామగుండం తబిత ఆశ్రమంలో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ జన్మదిన వేడుకలు ఆమె ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి ముందు నుంచే ఉద్యమంలో చురుకుగా పాల్గొని ప్రజల హక్కుల కోసం గళమెత్తిన నాయకుడు రాజేందర్ అని కొనియాడారు. వేడుకల్లో భాగంగా ఆశ్రమ చిన్నారుల మధ్య కేక్ కట్ చేసి వారికి అన్నదానం చేశారు. అనంతరం చిన్నారుల సౌకర్యార్థం 50,000 రూపాయల విలువైన కూలర్లు, ఫ్యాన్లను ఆశ్రమానికి అందజేశారు. గతంలో రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య మంత్రిగా ఆయన చేసిన సేవలు అమోఘమని, ప్రస్తుతం ఎంపీగా రైతులు, కార్మికులు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య, బోడకుంట సుభాష్, తడగొండ నరసయ్య, అరిగల శ్రావణ్, జక్కన బాలు, గోగుల రమేష్, చిలువేరు కుమార్, సిలారపు కళ్యాణ్, బూడిద హర్ష, జక్కుల పద్మ, పరకాల మురళి, అంకరి భరత్, పోరండ్ల నాగరాజు, జక్కుల ప్రవీణ్, గంగరాజు, వంశీ, బియ్యాల మహేందర్, మీస వికాస్, పైడిపల్లి విజయ్ గౌడ్, శ్రీకాంత్, సాయి, అరవింద్, సాగర్ పాల్గొన్నారు.

# యాదవ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పదేళ్లుగా సేవా కార్యక్రమాలు

### యాదవ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మారం తిరుపతి యాదవ్

పెద్దపల్లి, ప్రభాతవార్త:



యాదవ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పదేళ్లుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ట్రస్ట్ చైర్మన్ మారం తిరుపతి యాదవ్ తెలిపారు. శుక్రవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో అఖిల భారత యాదవ మహాసభ ప్రతినిధులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా మారం తిరుపతి యాదవ్ మాట్లాడుతూ గత 10 ఏళ్లుగా ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ అనేక సేవలు అందిస్తున్నామని, మార్చి 31లోగా సభ్యత్వం పొందాలని సూచించారు. అనంతరం అఖిల భారత యాదవ మహాసభ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సందనవేని రాజేందర్ మాట్లాడుతూ సంఘం బలోపేతానికి కృషి చేసే నాయకత్వానికే అవకాశం కల్పిస్తామని, జిల్లా అధ్యక్షులు మేకల మల్లేశం యాదవ్ ఆదేశాల మేరకు మండల కమిటీలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. ఏప్రిల్ 10 నుండి 13 మండల కమిటీలతో పాటు మహిళా, యువత, యోప విభాగాలను ఎంపిక చేస్తామని తెలిపారు. యాదవ విద్యార్థి వసతి గృహానికి 40 లక్షల రూపాయల విరాళం ప్రకటించిన మేకల మల్లేశం యాదవ్ కు కృతజ్ఞతలు తెలుపుతూ, భవన నిర్మాణానికి కుల బాంధవులు విరాళాలు అందించాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు చిలారపు పర్వతాలు యాదవ్, పెగడ రమేష్, గొడుగు రాజ్ కుమార్, వేల్పుల నాగరాజ్, గుంపుల ఓదెల, బత్తిని లక్ష్ మ్మణ, మారం వెంకటరమణ పాల్గొన్నారు.

# ప్రజలు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ



**సుల్తానాబాద్, ప్రభాతవార్త:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గర్రెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించనున్న ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సుల్తానాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ కోరారు. ఈ నెల 23వ తేదీ సోమవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జరిగే ఈ శిబిరంలో గైనకాలజిస్ట్, శిశు వైద్యులు, దంత వైద్యులు, నేత్ర వైద్యులు, ఆర్థోపెడిక్ వైద్యులు, సాధారణ వైద్యులు సహా ఆరుగురు స్పెషలిస్ట్ డాక్టర్లు పాల్గొని వైద్య సేవలు అందించనున్నారు. శిబిరంలో ప్రతి ఒక్కరికి సుమారు 30 రకాల ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించబడతాయని తెలిపారు. ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు వినియోగించుకొని ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి చికిత్స పొందాలని సూచించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు మున్సిపాలిటీ కట్టుబడి ఉందని, ఇలాంటి కార్యక్రమాలు మరింతగా కొనసాగుతాయని తెలిపారు.

# సుగ్లాంపల్లిలో ఘనంగా మల్లన్న బోనాలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

పట్టణంలోని సుగ్లాంపల్లి 1వ వార్డులో మల్లన్న బోనాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ హాజరై దేవుడికి ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ ఈర్ల స్వరూప శేఖర్ చైర్మన్‌ను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో అబ్బయ్య గౌడ్, సాంబయ్య తదితరులతో పాటు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి పారవశ్యంతో బోనాలు సమర్పించారు.



# ఆపరేటర్ల పట్ల అనుచిత ప్రవర్తన

### ఏఈ వైఖరిపై విచారణ జరపాలి

### యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. స్వామి



**పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:** ఆపరేటర్ల పట్ల అనుచితంగా ప్రవర్తిస్తున్న బసంత్ నగర్ ఏఈపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. స్వామి కోరారు. శుక్రవారం పెద్దపల్లి సర్కిల్ పరిధిలోని రాఘవపూర్ ఎసఈ కార్యాలయం వద్ద ఆపరేటర్లు కక్షపూరిత వేధింపులకు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఎన్. స్వామి మాట్లాడుతూ ఏఈ మానాల ప్రసాద్ సబ్ స్టేషన్ ఆపరేటర్లను ఇష్టానుసారంగా దూషిస్తూ, విధులకు ఆటంకం కలిగిస్తున్నారని వివరించారు. మద్యం మత్తులో సబ్ స్టేషన్లకు వచ్చి ఆపరేటర్లను వేధిస్తున్న ఏఈపై చర్యలు తీసుకోవాలని ఎసఈ గంగాధర్ ను కోరినట్లు తెలిపారు. ఆపరేటర్లకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కంపెనీ ప్రెసిడెంట్ జి. ఆంజనేయులు, రీజనల్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వాగు నాయక్, నర్సయ్య, డివిజన్ నాయకులు కొండయ్య, నరేష్, భిక్షపతి, మంథని డివిజన్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, దేవేందర్ మరియు యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## ముజ్జు బాయ్ కుటుంబానికి సంతాపం తెలిపిన ఎమ్మెల్యే

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** జగిత్యాల పట్టణ మైనార్టీ నాయకులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్ (మూన్ ట్రావెల్స్ ముజ్జు భాయ్) తల్లి మరణించడం చాలా బాధాకరం, వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి తల్లి ఆశీర్వాదాలు వారికి ఎల్లప్పుడూ ఉండాలని, వారికి వారి కుటుంబ సభ్యులకు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ప్రగాఢ సంతాపం తెలియజేశారు

# పెద్దపల్లి వార్త



## మహిళల సాధికారతే సమాజానికి నిజమైన బలం

ఎన్టీపీసీ, ప్రభాతవార్త:




ఎన్టీపీసీ ఆధ్వర్యంలో స్థానిక మహిళలకు నిర్వహించిన టైలరింగ్ శిక్షణ కార్యక్రమం ముగింపు వేడుక వృత్తి శిక్షణ కేంద్రం లో శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి దీప్తి మహిళా సమితి అధ్యక్షురాలు రాఖీ సమంత ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని శోభాయమానం చేశారు. ఈ సందర్భంగా శిక్షణ పొందిన మహిళలు, దీప్తి మహిళా సమితి సీనియర్ సభ్యులు, హెచ్‌ఆర్‌సీఎస్‌ఆర్ బృందం సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమంలో మాట్లాడిన ముఖ్య అతిథి రాఖీ సమంత, ఈ శిక్షణ ద్వారా మహిళలు తమ నైపుణ్యాలను సమర్థవంతంగా వినియోగించుకోవడంతో పాటు, ఉపాధి అవకాశాలను పెంపొందించుకుని ఆత్మనిర్భరత సాధించగలరని పేర్కొన్నారు.

## మండల స్థాయి క్రీడా పాఠశాల ఎంపిక పోటీలు

జూలపల్లి, ప్రభాతవార్త:



జూలపల్లి మండల కేంద్రంలో శుక్రవారం మండల స్థాయి క్రీడా పోటీలు మండల విద్యాధికారిణి కె. సరస్వతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న విద్యార్థిని, విద్యార్థులు శ్రీనిక, సిద్దార్థ్ ఇద్దరూ జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులను ఎంఈఓ కె. సరస్వతి, హెచ్ఎం లక్ష్ మ్మణ్, పిఈటి రమేష్, మహేందర్, శ్రీనివాస్ తదితరులు అభినందించారు.

## పరిశ్రమల ప్రభావిత గ్రామాలకు నేరుగా నిధులు కేటాయించాలి

గోదావరిఖని, ప్రభాతవార్త:



పరిశ్రమల ప్రభావిత ప్రాంతాలైన వీర్లపల్లి, లక్ష్మీ మ్మపురం, ఎలకలపల్లి గేట్ తదితర గ్రామపంచాయతీలకు నేరుగా సామాజిక బాధ్యత నిధులు కేటాయిం చాలని జిల్లా కల ెక్టర్‌కు కార్పొరేటర్లు వినతి పత్రం సమర్పిం చారు. ఈ గ్రామాల్లో మౌలిక వసతులు, త్రాగు నీరు, రహదారులు, పారిశుద్ధం, విద్యుత్ వంటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని పేర్కొన్నారు. పరిశ్రమల వల్ల కాలుష్యం పెరిగి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున, వారికి ఉపశమనం కలిగించే చర్యలు అవసరమని తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు కందుల స్వరూప సతీష్, కన్నూరి భాగ్యలక్ష్మి, శంకర్ కలెక్టర్‌ను కలిసి సమస్యలను వివరించి, ప్రభావిత ప్రాంతాల అభివృద్ధికి నేరుగా నిధులు కేటాయించాలని కోరారు.

## ఎల్కలపల్లి అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

### కలెక్టర్‌కు సర్పంచ్ వినతి



**ఎన్టీపీసీ ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లాలోని ఎల్కలపల్లి గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని గ్రామ సర్పంచ్ ఎరుకల అంజి జిల్లా కలెక్టర్ కోయ హర్షకు వినతిపత్రం అందజేశారు. గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, రహదారులు, నీటి సమస్యలు వంటి అంశాల పరిష్కారం కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిట్టబోయిన రాజ్ కుమార్, గ్రామస్తులు మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్పై ఎమ్మెల్సీ ఎల్ రమణ తీవ్ర అసంతృప్తి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



తెలంగాణ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌పై బీఆర్ఎస్ శాసనమండలి సభ్యులు ఎల్. రమణ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు."ఈ బడ్జెట్ రాష్ట్ర ప్రజలను తీవ్ర నిరాశకు గురిచేసింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలతో పాటు నిరుద్యోగులు, మహిళలు, వృద్ధుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారు. బీసీలకు ఇచ్చిన హామీలకు చట్టబద్ధత కల్పిస్తామని చెప్పిన ప్రభుత్వం మాట నిలబెట్టుకోలేదు. ముదిరాజులు, మున్నూరు కాపులు, గొల్ల కుర్మలు, చేనేత మరియు గీత కార్మికులతో పాటు ఇతర బీసీ కులాలకు మొండిచేయి చూపింది" అని ఆయన విమర్శించారు.ఎన్నికల ముందు ప్రకటించిన 'ఆరు గ్యారెంటీలు' బడ్జెట్‌లో ఎక్కడా కనిపించకపోవడం గమనార్హమని, వాటికి తగిన నిధుల కేటాయింపులు చేయకపోవడం ప్రజలను మోసం చేయడమేనని అన్నారు. గత బడ్జెట్‌లో రూ. 56 వేల కోట్లు కేటాయించి, ఈసారి దానిని రూ. 50 వేల కోట్లకు తగ్గించడం దారుణమని పేర్కొన్నారు. వంద రోజుల్లో అమలు చేస్తామని ఇచ్చిన హామీలు ఎందుకు నెరవేర్చలేదో ప్రభుత్వం వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో కేసీఆర్ సంపద సృష్టించి పేదలకు పంచుతూ సంక్షేమ స్వర్ణయుగాన్ని తీసుకువచ్చారని గుర్తు చేశారు. అయితే ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ హయాంలో ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్లకే నియామక పత్రాలు అందిస్తూ తామే 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని చెప్పుకోవడం ప్రజలను తప్పుదోవ పట్టించడమేనని విమర్శించారు. పెన్షన్ల పెంపు కోసం ఎదురుచూస్తున్న ప్రజలను కూడా ప్రభుత్వం నిరాశపరుస్తోందని అన్నారు.చేనేత రంగంపై కూడా ప్రభుత్వం పూర్తిగా నిరక్ష్యం చూపుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన "నేతన్న బీమా", "నేతన్నకు చేయూత", "చేనేత మిత్ర", "నేతన్నలకు భరోసా" వంటి పథకాలు చేనేత కార్మికుల జీవన ప్రమాణాలను గణనీయంగా మెరుగుపరిచాయని తెలిపారు. చేనేత కార్మికులకు రూ. 1 లక్ష వరకు రుణమాఫీ చేయడంతో పాటు పావలా వడ్డీకే రుణాలు అందించిన విషయం గుర్తు చేశారు.కానీ ప్రస్తుత ప్రభుత్వం చేనేత రుణమాఫీ పేరుతో అరకొర నిధులు విడుదల చేసి, మున్సిపాలిటీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కేవలం పట్టణ ప్రాంత చేనేత కార్మికులకు మాత్రమే లబ్ధి చేకూర్చి, గ్రామీణ నేతన్నలను విస్మరించిందని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా రుణమాఫీ కోసం ఇంకా రూ. 16 కోట్ల విడుదలకు ఉత్తర్వులు ఉన్నప్పటికీ, నేటి వరకు నిధులు విడుదల కాలేదని తెలిపారు.అదేవిధంగా "నేతన్నలకు భరోసా" పథకం కింద జియో ట్యాగ్ చేసిన మగ్గాలపై పనిచేసే కార్మికులకు ఏటా రూ 18,000, అనుబంధ కార్మికులకు రూ 6,000 ఆర్థిక సాయం అందిస్తామని హామీ ఇచ్చి రెండు సంవత్సరాలు గడిచిపోయినా, ఇప్పటికీ అమలు జరగకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు.పేద వర్గాలకు, చేనేత కార్మికులకు, బీసీలకు న్యాయం చేయకుండా మోసం చేసిన ఈ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పే సమయం ఆసన్నమైందని ఎల్. రమణ హెచ్చరించారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ప్రకటన పట్ల హర్షం

చొప్పదండి ప్రభాతవార్త:





తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజన ఏర్పాటు చేస్తున్నట్లు ,,ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క అసెంబ్లీలో బడ్జెట్ సమావేశం సందర్భంగా ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ,తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష ,కార్యదర్శులు డాక్టర్ వస్కుల శ్రీనివాస్ డాక్టర్ కొప్పిశెట్టి సురేష్ జిల్లా అధ్యక్షులు ఎన్ ప్రేమ్ సాగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్నం భోజన పథకం విస్తరింప చేయాలని గత సంవత్సరం క్రితమే తమ సంఘం నుంచి స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యాశాఖ మంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్ళడం జరిగిందని, దీని లాభాల గురించి కూడా వివరించడం జరిగిందని తెలిపారు .తెలంగాణ తొలి విద్య కమిషన్ చైర్మన్ దృష్టికి కూడా తీసుకువెళ్లడం జరిగిందని తెలిపారు. దీనివల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల లో చదివే సుమారు రెండు లక్షల మంది విద్యార్థిని విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుందని విద్యార్థిని విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి ఈ పథకం తోడ్పడుతుందని తెలిపారు

# ఉద్యోగ, ఉపాధ్యాయుల హెల్త్ స్కీం, బడ్జెట్ కేటాయింపుపై ఆర్.యు.పి.పి జగిత్యాల జిల్లా శాఖ హర్షం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



రాష్ట్రంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల కోసం నూతన ఎంప్లాయిస్ హెల్త్ స్కీం ప్రకటించి దానికి బడ్జెట్ కేటాయించడం హర్షణీయమని రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ తెలిపారు. 202627 వార్షిక బడ్జెట్‌పై స్పందిస్తూ, ప్రీప్రైమరీ నుంచి ఇంటర్ వరకు బ్రేక్‌ఫాస్ట్ పథకం, జూనియర్ కళాశాలలకు మధ్యాహ్న భోజన విస్తరణ, గురుకులాలు-వసతి గృహాల్లో వంటశాలల ఆధునీకరణకు నిధుల కేటాయింపును ఆయన స్వాగతించారు. అయితే మొత్తం రూ.3,24,234 కోట్ల బడ్జెట్‌లో విద్యారంగానికి కేవలం రూ.26,674 కోట్లు (8.22!!) మాత్రమే కేటాయించడం ఆందోళనకరమన్నారు. గత ఏడాదితో పోలిస్తే కేవలం 0.65!! పెంపు ఉండటం సరిపోదని, కొఠారి కమిషన్ సూచించిన 30!! మరియు మేనిఫెస్టోలో పేర్కొన్న 15!! కంటే చాలా తక్కువగా ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వ, పంచాయతీరాజ్, ఆశ్రమ, మోడల్, గురుకుల, కేజీబీవీ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి తగిన నిధులు కేటాయించాలని కోరారు. అలాగే 01.07.2023 నుంచి అమలు చేయాల్సిన పిఆర్సి, నాలుగు డీఏలు, పెండింగ్ బిల్లులు, సమగ్ర శిక్ష, కేజీబీవీల కాంట్రాక్ట్ ఉద్యోగులు, ఉపాధ్యాయుల వేతనాల పెంపు వంటి అంశాలను బడ్జెట్‌లో ప్రస్తావించకపోవడం నిరాశ కలిగించిందన్నారు. విద్యారంగానికి మరింత ప్రాధాన్యం ఇచ్చి కేటాయింపులు గణనీయంగా పెంచాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

# చొప్పదండి వార్త



# జనసేన పార్టీ సభ్యత్వ నమోదు గడువు 24 వరకు పెంపు

మల్యాల/ ప్రభాతవార్త



జనసేన పార్టీ క్రియాశీల సభ్యత్వ నమోదుకు ఈనెల 24 వరకు గడువు పొడిగించినట్లు నియోజకవర్గ ఇన్చార్జ్ బ్నెక్క జనార్ధన్ తెలిపారు, పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దూర దృష్టితో పార్టీ సభ్యత్వం పొందిన వారికి కుటుంబ భద్రత కోసం 5 లక్షల బీమా కల్పించడం జరిగిందని, కొత్తగా సభ్యత్వం తీసుకునేవారు, రెన్యువల్ చేసుకునేవారు ఈ నెల 24 లోగా సభ్యత్వాలు పొందాలని, జనసేన ఉద్యమంలో పాల్గొనాలని నూతన సభ్యత్వ దారులను ఆహ్వానిస్తున్నట్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు,

# బండి సంజయ్ పరామర్శ

రామడుగు ప్రభాతవార్త :



మండలంలోనివెలిచాల గ్రామానికి చెందిన కళ్లేపల్లి పరశురామ్ సామాజిక సంఘసంస్కర్త ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో లో గాయపడి భుజం ఫ్రాక్చర్ ఆపరేషన్ చేసుకుని కరీంనగర్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు విషయం తెలుసుకున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. మెరుగైన వైద్య సేవలను అందించాలని వైద్యులకు సూచించారు.

# సిమెంటు రోడ్డునిర్మాణ పనులు ప్రారంభం

రామడుగు ప్రభాతవార్త :



రామడుగు మండలం లోని లక్ష్మీపూర్ గ్రామంలో ఉపాధి హామీ నిధులు 10 లక్షలు మంజూరు కాగా సిమెంటు రోడ్డునిర్మాణ పనులను సర్పంచ్ దేవ అనంతరెడ్డి ప్రారంభించారు. గ్రామంలోని పలు కాలనీలో ఈ సిమెంట్ రహదారులను నిర్మాణాలను ప్రారంభించారు

# ఘనంగా కవి సమ్మేళనం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



పరాభవ నామ ఉగాది" సందర్భంగా జగిత్యాల "శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో "కవి సమ్మేళనం డాక్టర్ గుండి శ్రీనివాస శర్మ తో "ఘనంగా నిర్వహించారు .ఆ సమ్మేళనం లో ఉగాది పేరుతో ఈ సమాజంలోని కుళ్ళును, ప్రకృతికి విరుద్ధంగా నడిస్తే ఏమైపోతుందో అనే విషయాలపై కవితా గానం చేసినాను,ఆ ఆలయ కమిటీ పెద్దలు, పేరు మోసిన రాజకీయనాయకులు, వ్యాపార వేత్తలు, పంచాంగం పఠనం చేసిన పండితులు నంబి చిన్న స్వామి తో కలిసి నాకు దుర్గామాత మెమెంటో, మరియు శాలువాతో సన్మానించినారు.

# ఆస్తి పన్ను చెల్లింపులపై అవగాహన జప్తు చర్యలు

..జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:




పట్టణ ప్రజలందరికీ తెలియజేయునది ఏమనగా, మున్సిపాలిటీ అభివృద్ధికి ఆస్తి పన్ను ప్రధాన ఆదాయ వనరుగా ఉంటుంది. ఈ నిధుల ద్వారా పారిశుద్ధం, తాగునీరు, వీధి దీపాలు వంటి మౌలిక వసతులు మెరుగుపరచబడుతున్నాయి.ప్రస్తుతం భారీ స్థాయిలో ఆస్తి పన్ను బకాయిలు ఉన్నప్పటికీ, పన్నులు చెల్లించకుండా నిరక్ష్యం చూపుతున్న ఆస్తి యజమానులకు రెడ్ నోటీసులు జారీ చేస్తున్నాము అయినప్పటికీ స్పందన లేని సందర్భాలలో, మున్సిపాలిటీ చట్టాల ప్రకారం ఆస్తుల జప్తు చర్యలు చేపట్టబడతాయి.జప్తు చర్యల అమలుకు ప్రత్యేక వాహనాన్ని ఏర్పాటు చేసినాము. సంబంధిత ఆస్తి యజమానులు సహకరించగలరు.అందువల్ల, బకాయిలు ఉన్న ఆస్తి యజమానులు తక్షణమే తమ పన్ను బకాయిలను చెల్లించి, జరిమానాలు మరియు జప్తు వంటి కఠిన చర్యలను నివారించగలరు.పట్టణ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా ఆస్తి పన్నును సమయానికి చెల్లించి మున్సిపాలిటీకి సహకరించగలరు.

# రంజాన్ ప్రార్థన కోసం ఈద్గా వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి

వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

ఈద్గా వద్ద ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

**వేములవాడ టౌన్, ప్రభాతవార్త:**రంజాన్ పండుగ సందర్భంగా వేములవాడ పట్టణంలోని ఈద్గా వద్ద మున్సిపల్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. ప్రార్థనలకు వచ్చే ముస్లిం సోదర సోదరీమణులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, శుభ్రత, లైటింగ్, పార్కింగ్ వంటి అన్ని వసతులను సమకూర్చుతున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ఈద్గా వద్ద జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. అక్కడి సిబ్బందికి అవసరమైన సూచనలు ఇచ్చి, అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ ముస్లిం సోదర సోదరీమణులు ప్రశాంతంగా, ఆనందంగా పండుగ ను



జరుపుకునేందుకు మున్సిపాలిటీ తరఫున అన్ని విధాలా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అలాగే రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ తో పాటు కౌన్సిలర్లు, స్థానిక నాయకులు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

# గంగిరెద్దుల కాలనీని ఫ్రెండ్లీ కాలనీగా తీర్చిదిద్దుటకు చర్యలు

బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు చందన

చందుర్తి ప్రభాతవార్త:

కుందుర్తి మండలం సనుగుల గంగిరెద్దుల కాలనీ ఫ్రెండ్లీ కాలనీగా తీర్చిదిద్దడమే కాకుండా కాలనీ ప్రజల అభ్యున్నతికి ప్రత్యేక కృషి చేస్తామని తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు మర్రిపల్లి చందన అన్నారు, చందుర్తి మండలం సనుగుల గంగిరెద్దుల కాలనీలో శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంచార జాతులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు, కాలనీలో చాలామందికి ఆధార్ కార్డులు గుర్తింపు కార్డు లేకపోవడంతో ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేశారు, సంచార జాతులు ప్రభుత్వ పాఠశాలలను, అంగన్వాడి కేంద్రలను సద్వినియోగం చేసుకోవాలన్నారు, కాలనీ ప్రజల సమస్యలను తెలుసుకొని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామన్నారు, బాల్యవివాహాలు, బాల కార్మిక వ్యవస్థ



నివారణకు చర్యలు చేపడతామన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి బోడిగే లావణ్య అనిల్, జిల్లా శిశు సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, ఎంపీడీవో రాధ, జిల్లా బాలల పరిరక్షణ అధికారి కవిత, ఐ సి డి ఎస్ ఏసిడిపిఓ సుచరిత, సూపర్వైజర్ శంకరమ్మ, ఎస్సై జిల్లెల రమేష్ ఉపాధ్యాయులు సత్యనారాయణ, కట్కూరి ముఖేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాలికల వసతి భవన నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి

రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు చందన



**రుద్రంగి ప్రభాతవార్త** :గిరిజన బాలికల వసతి భవన నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని. రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు మర్రిపెల్లి చందన అన్నారు. రుద్రంగి మండలం గైది గుట్ట తండాలో నిర్మిస్తున్న గిరిజన బాలికల వసతి భవన నిర్మాణాన్ని శుక్రవారం ఆమే పరిశీలించారు. అలాగే మధ్యాహ్న బోజనం పరిశీలించి విద్యార్థులతో కలసి బోజనం చేసారు. అనంతరం ఆమే మాట్లాడుతూ.. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వసతి గృహాన్ని పరిశీలించామని, విద్యార్థుల సమస్యలు తెలుసుకున్నామని, పరీక్షలు జరుగుతున్న నేపధ్యంలో విద్యార్థులు ఒత్తిడికి లోను కాకుండా పరిక్షలు రాసి మంచి ఉత్తీర్ణత సాదించాలని విద్యార్థులకు సూచించారు. బాలల హక్కుల పరిరక్షణ కోసం తమ వంతు కృషి ఉంటుందన్నారు. చందన వెంట జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, ఐసిడిఎస్, సిడిపివో సౌందర్య ఉన్నారు.

## మైనార్టీల సంక్షేమం కాంగ్రెస్ లక్ష్యం

కొనరావుపేటలో ఇఫ్తార్ విందు

**ప్రభాతవార్త కోనరావుపేట** మైనార్టీల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఫిరోజ్ పాషా అన్నారు శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రభుత్వ ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు కార్యక్రమం నిర్వహించారు ముస్లింల సామూహిక ప్రార్థనలు చేసి ఉపవాస దీక్షలు విరమించారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వరలక్ష్మి ్మ మార్కెట్ చైర్మన్ కచ్చకాయలు ఎల్లయ్య వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్ సర్పంచ్ లక్ష్మారెడ్డి మార్కెట్ డైరెక్టర్లు అజమ్ పాషా. వెంకన్న. లింబయ్య సాసాల మల్లారెడ్డి ప్రభాకర్ రెడ్డి నాయకులు చేపూరి గంగాధర్ బండ నరసయ్య ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు



## భయపడకుండా షీటీమ్స్‌కు ఫిర్యాదు చేయాలి

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండల పోలీస్ స్టేషన్ పరిధిలోగల పలు ప్రభుత్వ పాఠశాలలను షీ టీమ్స్ బృందం ఈరోజు సందర్శించి విద్యార్థులకు అవగాహన కల్పించారు విద్యార్థులపై వేధింపులు పెరుగుతున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు ఏ విధమైన ఇబ్బందులు ఎదురైన భయపడకుండా షీ టీమ్స్‌కు ఫిర్యాదు చేయాలని కోరారు షీ టీమ్స్ మహిళల భద్రత కోసం ప్రత్యేకంగా పనిచేస్తున్నాయి సమస్యలను వెంటనే తెలియజేస్తే త్వరగా చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది విద్యార్థినిలు ధైర్యంగా ముందుకు వచ్చి తమ హక్కులను కాపాడుకోవాలని సూచించారు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే గారి సూచనల మేరకు జిల్లా షి టీమ్ ప్రతిరోజు విద్యాసంస్థలు మహిళలు పనిచేసే ప్రదేశాలను సందర్శిస్తూ .. గుడ్ టచ్ / బ్యాడ్ టచ్. ర్యాగింగ్ పోక్సో చట్టం షీ టీం సేవలు మహిళా చట్టాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తుందని తెలిపారు ఎవరైనా వేధింపులకు గురైతే షీ టీమ్ నంబరు 8712656425 కు ఫిర్యాదు చేయాలని నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఫిర్యాదుదారుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని సూచించారు ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఏఎస్ఐ ప్రమీల రవి సిబ్బంది శ్రీలత ప్రియాంక శ్రీనివాస్ పాల్గొన్నారు.

## చెరువుల్లో గోదావరి జలాలు నింపండి

ఈ ఈ కి సర్పంచ్ అరవిందరావు వినతి

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:** గ్రామంలో ఉన్న చెరువు, కుంట ల్లో గోదావరి జలాలు నింపాలని సర్పంచ్ జలగం అరవిందరావు కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని నీటిపారుదల శాఖ ఈ ఈ కిషోర్ కు కొలనూరు గ్రామ సర్పంచ్ అరవిందరావు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని కుమ్మరి కుంట, ఊర



చెరువులోకి మలకపేట రిజర్వాయర్ నుంచి గోదావరి జలాలు నింపి ఆయకట్టు పొలాలకు నీరు అందించాలన్నారు. ఆయన వెంట స్థానిక రైతులు ఉన్నారు.

వేములవాడ వార్త



## జన గణనలో సీనియారిటీ ఉపాధ్యాయులను తీసుకోవాలి

వేములవాడ పిఆర్‌టియు నాయకులు

వేములవాడ తాసిల్దార్‌కు వినతిపత్రం



వేములవాడ టౌన్, ప్రభాతవార్త: వేసవి సెలవులో ప్రభుత్వం చేపడుతున్న ఇండ్లగనన మరియు జనగణన లో ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లుగా ఉపాధ్యాయులను సీనియార్టీ ప్రాతిపదిక తీసుకోవాలని మండల పిఆర్టియు శాఖ నాయకులు తాసిల్దార్ జయంత్ కుమార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు వేములవాడ పట్టణం లేదా వివిధ గ్రామాలలో జరగబోవు సర్వేలో అదే పట్టణం లేదా గ్రామానికి చెందిన ఉపాధ్యాయులను కేటాయించి ఇంకా అవసరమైతేనే వేరే గ్రామంలోని ఉపాధ్యాయులను తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేటెడ్ అధ్యక్షులు చిప్ప యాదగిరి, జిల్లా అసోసియేటర్ అధ్యక్షులు మాడిశెట్టి మహేష్ , వేములవాడ పట్టణ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు లావు కిరణ్ కుమార్, శ్రీపతి రాంప్రభు మరియు వేములవాడ గ్రామీణ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కోటోజు రమేష్, గడప మధుకర్ మరియు కార్యవర్గ సభ్యులు మహేష్, రాజేశం లు పాల్గొన్నారు.

## భక్తులు మెచ్చేలా రాముని కళ్యాణం

**- ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించిన ఈవో రమాదేవి**

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ రాజన్న క్షేత్రంలో శ్రీ రామనవమి వేడుకలను భక్తుల సౌకర్యార్థం ఘనంగా నిర్వహించాలని, భక్తులు మెచ్చేలా రాముని కళ్యాణ చేపట్టాలని ఆలయ ఈవో ఎల్.రమాదేవి సూచించారు. శుక్రవారం వేములవాడలో ఆలయ సిబ్బందితో జరిగిన సమావేశంలో ఈ నెల 27న జరుగనున్న శ్రీ రామ నవమి కళ్యాణోత్సవ ఏర్పాట్లను ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని క్యూలైన్ల నిర్వహణ, తాగునీరు, పారిశుద్ధ్యంపై రాజీ పడకుండా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. పార్కింగ్ ఇబ్బందులు తలెత్తకుండా పోలీసు శాఖతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. వేడుకలకు వచ్చే ప్రతి భక్తుడి స్వామివారి ప్రసాదం అందేలా ఏర్పాట్లు చేయాలన్నారు. సమన్వయ లోపం లేకుండా పని చేసి కళ్యాణోత్సవాన్ని విజయవంతం చేయాలని ఈవో రమాదేవి పిలుపునిచ్చారు.

## వేములవాడ రాజన్న క్షేత్రంలో రామాయణ పారాయణాలు

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ సీతారామ నవరాత్రి ఉత్సవాలు రెండవ రోజుకు చేరుకున్నాయి. శుక్రవారం ఆలయ అర్చకులు, వేద పండితులు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ సీతారాముల స్వామివారికి, శ్రీ లక్ష్మి అనంత పద్మనాభ స్వామి వారికి పంచోపనిషత్తు విధానంలో అభిషేకాలు జరిగాయి. రాజన్న ఆలయ అభివృద్ధిని కాంక్షిస్తూ అర్చకులు ఏకాంత పూజలు, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయంలో నిరంతర రామాయణ పారయణం, శ్రీ రామ గీత పఠనం కొనసాగుతున్నాయి. సాయంత్రం వేళ శంకర మఠంలో భక్తుల కోసం రామయణ ప్రవచనాలు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ వేడుకల్లో ఆలయ అధికారులు, అర్చకులు, సిబ్బంది పాల్గొని స్వామివారి సేవలో తరించారు.

# నిర్ణీత గడువులోగా అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

కేజీబీవీలో నూతనంగా మాడ్యులర్ కిచెన్ ప్రారంభం

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

రామగిరి ప్రభాతవార్త: నిర్ణీత గడువులోగా చేపట్టిన అభివృద్ధి పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం రామగిరి మండలంలోని కేజీబీవీ విద్యాలయం, నూతనంగా నిర్మించడానికి సిద్ధంగా ఉన్న తహసిల్దార్ భవన స్థలం కలెక్టర్ పరిశీలించారు. రామగిరి మండలంలోని వన్నూరు గ్రామం లో గల కేజీబీవీ బాలికల పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన మాడ్యులర్ కిచెన్ ను ప్రారంభించారు. స్టీమ్ రైస్ బాయిలర్, ఆటోమేటిక్ రోటి మేకర్, ఇడ్లీ బాయిలర్, ఎల్.పీ.జి గ్యాస్ లైన్, 18 డైనింగ్ టేబుల్స్ లను సీఎస్ఆర్ నిధులతో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.



కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని సూచించారు. రామగిరి తహసిల్దార్ కార్యాలయం నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించాలని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట రామగిరి తహసిల్దార్ వర్నాంది సుమన్, ఈఈ పంచాయతీ రాజ్ శంకరయ్య, ఏఈ లు అనుదీప్, వరలక్ష్మి, సర్వేయర్ అనిల్ గౌడ్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మంథనిలో ఉచిత మెగా వైద్య శిబిరం

సీతారామ సేవాసదన్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు



మంథని ప్రభాతవార్త: ప్రజల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా కిమ్స్ హాస్పిటల్స్ సహకారంతో శ్రీ సీతారామ సేవా సదన్, మంథని ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నారు . స్థానిక శ్రీ సీతారామ సేవా సదన్ ప్రాంగణంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఈ శిబిరం కొనసాగుతుందని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని శ్రీ సీతారామ సేవా సదన్ అధ్యక్షులు కె వి ఎల్ ఎన్ హరిబాబు, ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల గణపతి ఉపాధ్యక్షులు శ్రీనివాస్ సహాయ కార్యదర్శి ప్రహ్లాద్ కోశాధికారి అంబరీశ తెలిపారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ శిబిరంలో వివిధ వైద్య విభాగాలకు చెందిన హైదరాబాదులో నిపుణులైన డాక్టర్లు పాల్గొని రోగులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచిత మందులు పంపిణీ చేసి, అవసరమైన సలహాలు, సూచనలు అందించనున్నారు. ముఖ్యంగా డాక్టర్ బి. సాయి ఫణి చంద్ర (సీనియర్ కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ సర్జన్ హెడ్ రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్స్) డాక్టర్ శ్వేతా పెండ్యాల (సీనియర్ కన్సల్టెంట్ న్యూరో సర్జన్ స్పైన్ సర్జన్), డాక్టర్ విశాల్ కుమార్ చిటికేశి (సీనియర్ కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ పల్మనాలజిస్ట్), డాక్టర్ నవ్యశ్రీ యనిగల్ల (కన్సల్టెంట్ పీడియాట్రిక్ హీమాటో ఆంకాలజిస్ట్ ట్రాన్స్‌ప్లాంట్ ఫిజీషియన్), డాక్టర్ డిడ్డి హరిప్రకాష్ (సీనియర్ కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ ఆర్థ్రోస్కోపిక్ రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్), డాక్టర్ రోషన్ కుమార్ జైస్వాల్ (కన్సల్టెంట్ పీడియాట్రిక్ ఆర్థోపెడిక్ కాంప్లెక్స్ ట్రామా సర్జన్), డాక్టర్ నవ వికాస్ యు. కంటి అండ్ టీం (చీఫ్ సీనియర్ కన్సల్టెంట్ ఫిజీషియన్), డాక్టర్ గ. కిషోర్ గల్లా (కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్), డాక్టర్ శ్రీ వర్ధన్ జూస్తి (కన్సల్టెంట్ మెడికల్ ఆంకాలజిస్ట్), డాక్టర్ సాయి స్నేహిత వెలుగులేటి (కన్సల్టెంట్ యూరోగైనకాలజిస్ట్ లాపరోస్కోపిక్ సర్జన్), డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ సాయికుమార్ తదితరులు పాల్గొననున్నారు. ఈ సందర్భంగా రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు ఉచిత మందుల పంపిణీ కూడా జరగనుంది. పలు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగులకు ప్రత్యేక మార్గదర్శనం అందించనున్నారు. మంథని ప్రాంతవాసులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని వారు కోరారు.

## బడ్జెట్‌లో విద్యా రంగానికి నిధుల కేటాయింపు నిరాశాజనకం

పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు రత్నం రమేష్



ముత్తారం, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లో విద్యా రంగానికి చేసిన కేటాయింపులు నిరాశాజనకంగా ఉన్నాయని జార్జిరెడ్డి పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు రత్నం రమేష్ పేర్కొన్నారు. శుక్రవారం అసెంబ్లీలో ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన 3,24,234 కోట్ల బడ్జెట్‌లో విద్యా రంగానికి కేవలం 26,674 కోట్లు (8.22 శాతం) మాత్రమే కేటాయించడం అన్యాయమని విమర్శించారు. ఈ సందర్భంగా రత్నం రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 8500 కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్‌మెంట్ మరియు స్కాలర్‌షిప్ నిధులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటి విడుదలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వకపోవడం సరికాదన్నారు. కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో 15 శాతం నిధులు ఇస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు తానే నియమించిన విద్యా కమిషన్ సిఫార్సు చేసిన 18 శాతాన్ని కూడా అమలు చేయకపోవడం ప్రభుత్వ వైఖరిని తెలియజేస్తోందని మండిపడ్డారు. కొఠారి కమిషన్ సూచించిన విధంగా బడ్జెట్‌లో కనీసం 20 నుండి 30 శాతం నిధులు కేటాయించాలని, లేనిపక్షంలో విద్యార్థి పోరాటాలను తీవ్రతరం చేస్తామని రమేష్ హెచ్చరించారు.

## లక్కారం గ్రామ ప్రజలకు అందుబాటులోకి వారసంత

ముత్తారం, ప్రభాతవార్త: ముత్తారం మండలం లక్కారం గ్రామంలో వారసంత ప్రారంభమైంది. శుక్రవారం జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో సర్పంచ్ అత్త చంద్రమౌళి, ఎఎంసి మాజీ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ రాజ్‌కుమార్ పాల్గొని సంతను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారసంత ద్వారా చుట్టుపక్కల ప్రాంతాల వారికి ఉపాధి లభించడమే కాకుండా, గ్రామస్థులకు తక్కువ ధరకే వస్తువులు లభిస్తాయని పేర్కొన్నారు. ప్రతి వారం క్రమం తప్పకుండా సంత నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరేష్, రాజ బాబు, కొమురయ్య, రమేష్, సారయ్య, మ ల్లేష్, మధునయ్య, శంకర్, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా శ్రీనివాస్

మంథని ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ సహాయ కార్యదర్శిగా గా మాజీ సర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆయిలి శ్రీనివాస్ ను నియమించారు. శుక్రవారం జిల్లా అధ్యక్షులు మక్కాన్ సింగ్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీనుబాబు కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## బాధితులకు బాసటగా... ఆన్ సైట్ ఎఫ్.ఐ.ఆర్ నమోదు

బాధితులకు సత్వర పోలీస్ సేవలు అందించడమే తమ లక్ష్యం

ఎస్సై తాడవేణి శ్రీనివాస్

రామగిరి ప్రభాతవార్త:



బాధితులకు సత్వర పోలీస్ సేవలు అందించడమే తమ లక్ష్యమని రామగిరి ఎస్సై తాడవేణి శ్రీనివాస్ అన్నారు. పోలీసు సేవలను ప్రజలకు మరింత చేరువ చేస్తూ ఆన్ సైట్ ఎఫ్.ఐ.ఆర్ కార్యక్రమంలో భాగంగా రామగిరి పోలీసులు కీలక అడుగు వేశారు. బాధితురాలు ఫిర్యాదు చేయడానికి స్టేషన్‌కు వచ్చే అవసరం లేకుండా వారు ఉన్న చోటికే వెళ్లి కేసు నమోదు చేశారు. మండలంలోని నాగేపల్లి గ్రామానికి చెందిన మట్ట రాజయ్య(48) అనే భవన నిర్మాణ మేస్త్రీ రాజాపూర్ గ్రామంలో ఉరి వేసుకుని ఆత్మహత్య కు పాల్పడ్డ విషయాన్ని బాధిత కుటుంబ సభ్యులు రామగిరి పోలీసుల దృష్టికి తీసుకెళ్లారు. సమాచారం అందుకున్న వెంటనే రామగిరి ఎస్సై తాడవేని శ్రీనివాస్ తన సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకున్నారు. బాధితురాలు మృతుడి రాజయ్య భార్య ఓదమ్మ వద్ద నుండి ఫిర్యాదును స్వీకరించి, అక్కడికక్కడే ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేశారు. అనంతరం ఆ ఎఫ్.ఐ.ఆర్ పత్రాన్ని బాధితురాలికి అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ తాడవేని శ్రీనివాస్ మాట్లాడుతూ.. బాధితులకు సత్వర పోలీసు సేవలు అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. 'ఆన్ సైట్ ఎఫ్.ఐ.ఆర్ కార్యక్రమం ద్వారా బాధితులు పోలీస్ స్టేషన్ లకు వెళ్లే అవసరం లేకుండా వారి వద్దకే వచ్చి ఫిర్యాదు స్వీకరించి ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.

# మంథని వార్త

## వ్యాధి సోకిన పశువులను మంద నుండి వేరుగా ఉంచాలి

ముత్తారం పశువైద్యాధికారి డాక్టర్ కళ్యాణి

దర్యాపూర్‌లో పశువులకు గాలికుంటు నివారణ టీకాల పంపిణీ



ముత్తారం, ప్రభాతవార్త: వ్యాధి సోకిన పశువులను మంద నుండి వేరుగా ఉంచాలని ముత్తారం పశువైద్యాధికారి డాక్టర్ కళ్యాణి తెలిపారు. శుక్రవారం ముత్తారం మండలం దర్యాపూర్ గ్రామంలో గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాపెల్లి రాజయ్య ఈ టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పశువైద్యాధికారి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళ్యాణి మాట్లాడుతూ పశువులకు ఈ వ్యాధి రావడం వల్ల డెక్కల మధ్యలో పుండ్లు కావడం, నోటి నుండి సొల్లు రావడం జరుగుతుందని వివరించారు. జ్వరం ఎక్కువగా రావడం వల్ల మేత తీసుకోక పాలు దిగుబడి తగ్గి పశువు చనిపోయే అవకాశాలు ఉంటాయని హెచ్చరించారు. ఈ వ్యాధిని నివారించడానికి ప్రతి ఒక్క రైతు తమ పశువులకు టీకాలు వేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కలవేన సమ్మక్క శెరాలు, వార్డు సభ్యులు మరియు రైతులు పాల్గొన్నారు.

## నల్లాలకు బిరడాలు ఏర్పాటు చేసుకోవాలి

కమిషనర్ మనోహర్



మంథని ప్రభాతవార్త: మంథని మున్సిపాలిటి పరిధిలోని ప్రజలు వారి ఇంటి నల్లాలకు బిరడాలు (ఆన్, ఆఫ్), నల్లా మిషన్ భగీరథ నల్లాలకు బిరడాలు (ఆన్, ఆఫ్) పెట్టుకోవా లని మున్సిపల్ కమిషనర్ మనోహర్ తెలిపారు. ప్రజలు ఇంటి నల్లాల సంపులు శుభ్రంగా ఉంచుకొని జాగ్రత్త చర్యలు తీసుకోకపోవడం తో పేరుక పోయిన నాచు, మట్టి మరియు మురికి వల్ల నల్లాల ద్వారా మురికి నీరు , నీరు వాసన వచ్చే ప్రమాదములు ఉన్నాయని ఆయన తెలిపారు. అలాగే త్రాగు నీరు వృధాగా పోవటంతో వేసవి కాలము దృష్టిలో ఉంచుకొని త్రాగు నీటిని పొదుపుగా వాడుకొని తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. లేని యెడల మున్సిపల్ చట్ట ప్రకారం జరిమాన విధించి చర్యలు తీసుకో బడుతుందని తెలిపారు.

## గద్దలపల్లి పీహెచ్సీలో ఉచిత వైద్య శిబిరం

మంథని రూరల్ ప్రభాతవార్త: మండలంలోని గద్దలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సుమారు 350 మంది ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించినట్లు గద్దలపల్లి వైద్య అధికారి సిహెచ్ మాధురి తెలిపారు. శిబిరంలో జనరల్ ఫిజీషియన్, మహిళల వైద్య నిపుణులు, కంటి వైద్యులు, దంత వైద్యులు, పిల్లల వైద్యులు పాల్గొని సేవలు అందించారు. అలాగే అవసరమైన వారికి మందులు అందించడంతో పాటు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పోగుల లావణ్య మహేందర్, గద్దలపల్లి సర్పంచ్ తొంబురపు సుజాత తిరుపతి, వైద్యులు పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్న భక్తులు

గొల్లపల్లి, ప్రభాతవార్త :

గొల్లపల్లి మండలంలోని చిలువకోడూరు, రంగధాముని పల్లి, తిరుమలపూర్ ల లోని దేవాలయాలలో ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తుండడంతో ఆయా గ్రామాలతో పాటు మండల వ్యాప్తంగా పండగ వాతావరణం నెలకొంది భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామి వార్లకు మొక్కులు చెల్లించుకున్నారు. చిలువకోడూరులో ఈ నెల 16వ తేదీ నుంచి ప్రారంభమైన శ్రీ రామలింగేశ్వర స్వామి జాతర ఉత్సవాలు శుక్రవారం 5వ రోజు సందర్భంగా గ్రామంలో ఘనంగా రథోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. తిరుమలాపూర్ లోని గుండు మల్లన్న స్వామి ఆలయంలో భక్తిశ్రద్ధలతో మల్లన్న స్వామికి పట్నం వేసి బోనాలు తీసి మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే రంగధాముని పల్లిలో స్వయంభుగా వెలసిన శ్రీ రంగనాయక స్వామి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా స్వామివారి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో మండలంలోని చుట్టుపక్కల ప్రాంతాల నుండి భక్తులు తమ కుటుంబ సభ్యులతో పెద్ద ఎత్తున తరలివచ్చి



స్వామివారి దర్శనం చేసుకుని మొక్కలు చెల్లించుకున్నారు. పాడిపంటలు సక్రమంగా పండి అందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమాలలో ఆలయ కమిటీ చిల్వా, రంగదాముని పల్లి, తిరుమలాపూర్ చైర్మన్ లు దాసరి తిరుపతి గౌడ్, గడ్డం తిరుపతి రెడ్డి, ఉస్కేమల్ల లచ్చయ్య, సర్పంచులు రంగదాముని పల్లి జెల్ల అఖిల అనిల్ యాదవ్, తిరుమలాపూర్ కాశ అంజలి గంగాధర్, ఉపసర్పంచులు దీటి మహేష్, ఎనగందుల శ్రీనివాస్, మస్కం ఆంజనేయులు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు

## ముస్లింలకు రంజాన్ తోఫాలు పంపిణీ

గొల్లపల్లి, ప్రభాతవార్త:



పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రంజాన్ తోఫాలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా పంపిణీ చేశారు. మండల కేంద్రంతో పాటు చిలువకోడూరు గ్రామంలో ముస్లిం సోదరులకు ఈ తోఫాలు అందజేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు నిశాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ముస్లింల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ వారి అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. పండుగలు అన్ని వర్గాల ప్రజలను కలిపే బంధంగా నిలుస్తాయని, రంజాన్ మాసం సోదరభావం, దాతృత్వానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. తోఫాల పంపిణీ అనంతరం ముస్లిం సోదరులకు ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ బీమ సంతోష్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దాసరి తిరుపతి గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాపల్లి గంగన్న, చిర్ర దిలీప్, చెవులమద్ది గంగాధర్, రమేష్, మల్లేష్, విక్రమ్, గంగమల్లు, గంగాధర నరేష్, ఆవుల ప్రవీణ్, జేరిపోతుల కొమరయ్య, నేరెళ్ల మహేష్, రామడుగు తిరుపతి, తూర్పాటి అంజన్న, తుడుం నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడించిన ఆశావర్కర్లు

ధర్మపురి, ప్రభాతవార్త:



తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆశా వర్కర్లు ధర్మపురి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని శుక్రవారం ముట్టడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశా వర్కర్లకు రూ.18 వేలు ఫిక్స్డ్ వేతనం నిర్ణయించాలని, రూ.50 లక్షలు బీమా సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. పదవి విరమణ సమయంలో రూ.5 లక్షలు చెల్లించాలని, ఏడాదికి 20 రోజులు వేతనంతో కూడిన సెలవులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

## అర్థశాస్త్రంలో శేకల్ల వాసికి డాక్టరేట్



**బుగ్గారం ప్రభాతవార్త** జగిత్యాల జిల్లా బుగ్గారం మండలంలోని శేకల్ల గ్రామానికి చెందిన అరికెల జగన్ అర్థశాస్త్ర విభాగంలో డాక్టరేట్ (పీహెచ్.డి) పొందారు. ఆయనకు కాకతీయ యూనివర్సిటీ పీహెచ్.డి పట్టాను ప్రకటించింది. అరికెల జగన్, అర్థశాస్త్రంలో పరిశోధక విద్యార్థిగా, అర్థశాస్త్ర విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ మరియు తెలంగాణ తొలి ఉన్నత విద్యామండలి మాజీ చైర్మన్ ప్రొఫెసర్ తుమ్మల పాపి రెడ్డి పర్యవేక్షణలో "ఆదివాసి గిరిజనుల సామాజిక, ఆర్థిక అభివృద్ధి – తెలంగాణలో ఒక అధ్యయనం" అనే అంశంపై విశ్లేషణాత్మకంగా పరిశోధన నిర్వహించారు. ఈ పరిశోధనలో గిరిజన ప్రాంతాల అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రభావం, జీవన ప్రమాణాల మార్పులు వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించినట్లు తెలిసింది. పరిశోధన ప్రాముఖ్యతను గుర్తించిన విశ్వవిద్యాలయం ఆయనకు డాక్టరేట్ అవార్డును మంజూరు చేసింది. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం పరీక్ష నియంత్రణాధికారి ప్రొఫెసర్ కట్ల రాజేందర్ పీహెచ్.డి పట్టాను అధికారికంగా ప్రకటించారు. అరికెల జగన్ సాధించిన ఈ విజయంపై గ్రామస్థులు, బంధుమిత్రులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనను అభినందించారు.

## డబుల్ బెడ్ రూమ్, ఇందిరమ్మ ఇళ్లు వెంటనే పంపిణీ చేయాలి

సీపీఎంజిల్లా కార్యదర్శి ముషం రమేష్ డిమాండ్




**సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:** నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్, ఇందిరమ్మ ఇళ్లను తక్షణమే పంపిణీ చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ముషం రమేష్ డిమాండ్ చేశారు. స్థానిక అమృతలాల్ శుక్ల కార్మిక భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. శాంతినగర్‌లో నాలుగేళ్ల క్రితం నిర్మించిన ఇళ్ల పంపిణీకి నోచుకోక అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలుగా మారాయన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 106 మంది లబ్ధిదారులను ఎంపిక చేసినా ఇళ్లు ఇవ్వలేదని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లయినా పంపిణీ చేయకపోవడం దారుణమన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్ల హామీ కూడా అమలు కాలేదన్నారు. వెంటనే శాంతినగర్, మాండెపల్లి, పెద్దూరులలోని ఖాళీ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పంపిణీ చేయాలని, లేకుంటే పేదలతో కలిసి సీపీఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీపీఎం నాయకులు ఎగమంటి ఎల్లారెడ్డి, ఎలిగేటి రాజశేఖర్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ కు ఘన స్వాగతం పలికిన పార్టీ శ్రేణులు

నిలువెత్తు గజమాలతో సన్మానం

భారీగా కొనసాగిన బైక్ ర్యాలీ



**సుల్తానాబాద్, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో అసెంబ్లీ ప్రభుత్వ విప్ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం పెద్దపల్లి కి వస్తున్న ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కు పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. సుల్తానాబాద్ మండలం దుబ్బపల్లి వద్ద సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, ముస్త్యాల రవీందర్, పార్టీ శ్రేణులు బాణాసంచా పేల్చి భారీ బైకురాలి తో ఘన స్వాగతం పలికారు. బానసంచా పేలుస్తూ ఉత్సాహంగా ర్యాలీ కొనసాగింది మండలంలోని భూపతిపూర్, గర్రెపల్లి, కాట్నపల్లి, శాస్త్రి నగర్ ల తో పాటు సుల్తానాబాద్ వరకు ర్యాలీ ని కొనసాగించారు. మాజీ ఎంపీటీసీ పల్ల సురేష్ క్రేన్ సహాయంతో నిలువెత్తు గజ మాల వేయగా పలువురు శాలువాలు గజ మాలలు, అందించి సత్కరించారు. తెలంగాణ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం బైక్ ర్యాలీ పెద్దపల్లి కి కొనసాగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ అంతటి పుష్పలత, మున్సిపల్ కౌన్సిలర్లు, పెద్ద సంఖ్యలో మండలంలోని పార్టీ శ్రేణులతో పాటు విజ్జన అభిమానులు పాల్గొన్నారు.

## ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ

ప్రభాతవార్త చందుర్తి



చందుర్తి మండల కేంద్రంలో ముస్లింలకు గ్రామ సర్పంచ్ పులి సత్యం గౌడ్ ముస్లిం తోఫాను శుక్ర వారం రాత్రి పంపిణీ చేశారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం లకు ఇఫ్తార్ విందులను, రంజాన్ తోఫాను అందజేయగా వాటిని సర్పంచ్ పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గొట్టే ప్రభాకర్ మైనార్టీ నాయకులు సలీం, పారుక్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం కుటుంబాలకు తోఫా కిట్ల పంపిణీ

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని తాసిల్దార్ కార్యాలయంలో ముస్లిం కుటుంబాలకు మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ తోప కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ రాములు గౌడ్ మాట్లాడుతూ అన్ని వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఆనంద్ కుమార్, ఆర్ ఐ లు శ్రీనివాస్, జమున, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఒరుగల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మేకల మల్లయ్య, చాట్ల విజయభాస్కర్, చెట్ల కిషన్, నంచర్ల ఉప సర్పంచ్ శ్యామ్ సుందర్ రెడ్డి, నాయకులు కడారి తిరుపతి, ధనియాల సురేష్, మూల రామ్ రెడ్డి, రాజ్ కుమార్, రాజేందర్ తడగొండ కుమార్, కుంటాల విష్ణు, కేతవేణి సంజీవ్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సుద్దాలలో రైతు బజారు ప్రారంభం

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

ప్రజలకు మేలైనా కూరగాయలు తక్కువ ధరలకే లభించేలా రైతు బజార్ ను ప్రారంభించామని సర్పంచ్ కుంటెల్లి నాగరాజు తెలిపారు. శుక్రవారం మండలంలోని సుద్దాల గ్రామంలో నూతనంగా రైతు బజార్ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ తక్కువ ధరలకే తాజా కూరగాయలను గ్రామస్తులకు అందించేందుకు ఈ మార్కెట్ దోహదపడుతుందన్నారు. ప్రతి శుక్రవారం ఏర్పాటుచేసే ఈ మార్కెట్ కు వివిధ ప్రాంతాల్లో పండించిన తాజా కూరగాయలను రైతులు తీసుకువచ్చి విక్రయిస్తారని, వీటిని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సాయికిరణ్, వార్డు సభ్యులు, కుల పెద్దలు, రైతులు పాల్గొన్నారు.



# బడ్జెట్‌లో అన్ని వర్గాలకు పెద్దపీట

-దళిత సంక్షేమానికి పెద్ద ఎత్తున కేటాయింపులు
-అంబేద్కర్ నాలెడ్జ్ టవర్‌తో దళిత విద్యార్థుల జీవితాల్లో ఉజ్వల భవిష్యత్తు
-దళిత, గిరిజన సమగ్రాభివృద్ధికి కాంగ్రెస్ బడ్జెట్ దిశానిర్దేశం
-ఎస్సీ, ఎస్టీ సంక్షేమానికి రూ.19,721 కోట్లు
-దివ్యాంగుల వివాహాలకు రూ.2 లక్షల నగదు ప్రోత్సాహకం
-సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఈ బడ్జెట్లో అన్ని వర్గాలకు పెద్ద పీట వేయడంతో పాటుదళిత, గిరిజన, అట్టడుగు వర్గాల సాధికారతను కేంద్రబిందువుగా చేసుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దూరదృష్టి, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క సమర్థ నాయకత్వంలో రూపొందించిన 202627 బడ్జెట్ సమగ్రాభివృద్ధికి మార్గదర్శిగా నిలుస్తుందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. ఇది కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ ప్రతిపాదించిన సామాజిక న్యాయం, సమాన అవకాశాల లక్ష్యాలను ప్రతిబింబించే బడ్జెట్ అని ఆయన అన్నారు.షెడ్యూల్డ్ కులాలకు రూ.11,784 కోట్లు, షెడ్యూల్డ్ తెగలకు రూ.7,935 కోట్లు కలిపి మొత్తం రూ.19,721 కోట్ల భారీ కేటాయింపులు చేయడం ద్వారా అట్టడుగు వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు.హైదరాబాద్‌లో లోయర్ ట్యాంక్ బండ్ వద్ద ఆధునిక సదుపాయాలతో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నాలెడ్జ టవర్ నిర్మాణం చేపడుతున్నామని, అలాగే కాచిగూడ మోళి అడ్డ వద్ద బాబు జగ్జీవన్ రామ్ కళాశాల విద్యార్థి వసతి భవన్ ను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఈ కేంద్రాల్లో దళిత విద్యార్థులకు అత్యున్నత స్థాయి కోచింగ్ అందించి సివిల్స్ వంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో ర్యాంకులు సాధించేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా దళిత సామాజిక మౌలిక వసతుల అభివృద్ధికి రూ.368 కోట్ల 27 లక్షల వ్యయంతో 910 ఎస్సీ కమ్యూనిటీ హాళ్లు, అంబేద్కర్ భవనాలు, విగ్రహాలు మంజూరు చేయడం జరిగిందని వెల్లడించారు.సంక్షేమంలో భాగంగా దివ్యాంగుల వివాహాలను ప్రోత్సహిస్తూ రూ.2 లక్షల నగదు కానుక అందించడం ప్రభుత్వం సామాజిక బాధ్యతను చాటుతున్నదని అన్నారు.ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం రూపకల్పన చేసి రూ.4,000 కోట్లు ప్రతిపాదించడం ఈ బడ్జెట్ ప్రత్యేకతగా పేర్కొన్నారు. అలాగే చేయూత పథకం కింద అర్హులైన వారికి 2 లక్షల కొత్త పెన్షన్లు మంజూరు చేస్తూ రూ.14,861 కోట్లు కేటాయించడం ప్రజల జీవన భద్రతకు పెద్ద అడుగని తెలిపారు.విద్య రంగంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌లో ప్రీ ప్రైమరీ నుంచి 12వ తరగతి వరకు 1,500 మంది విద్యార్థులకు ఉచిత విద్య అందించేందుకు రూ.500 కోట్లు ప్రతిపాదించామని చెప్పారు. విద్యార్థుల పోషణ కోసం కొత్తగా అల్పాహారం పథకాన్ని ప్రవేశపెట్టి, వారానికి మూడు రోజులు పాలు, మిగతా రోజులు రాగి జావ అందించేందుకు రూ.800 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు.ఆరోగ్య రంగంలో 23.50 లక్షల మందికి నగదు రహిత ఆరోగ్య భద్రత పథకం ప్రవేశపెట్టడం గొప్ప ముందడుగు అని మంత్రి పేర్కొన్నారు.ఉద్యోగులు, పెన్షనర్ల భద్రతకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. ప్రమాద బీమా పథకం కింద ప్రమాద మరణం సంభవించినట్లయితే రూ.1.20 కోట్లు, టర్మ్ ఇన్సూరెన్స్ కింద రూ.10 లక్షలు, విమాన ప్రమాదంలో అదనంగా రూ.2 కోట్ల కవరేజ్ లభించేలా రూపకల్పన చేయడం జరిగిందన్నారు. ఈ పథకం ద్వారా 7.57 లక్షల ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ఈ రెండు పథకాల కోసం రూ.1,056 కోట్లు ప్రతిపాదించామని వెల్లడించారు.గత ప్రభుత్వ కాలంలో అధిక వడ్డీతో తీసుకున్న రుణాలను పునర్వ్యవస్థీకరించి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క కీలక పాత్ర పోషించారని మంత్రి కొనియాడారు."ఈ బడ్జెట్ కేవలం లెక్కల పత్రం కాదు.. ఇది సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, సంక్షేమం కలగలిపిన అభివృద్ధి దిశగా తెలంగాణను ముందుకు నడిపించే కార్యాచరణ ప్రణాళిక" అని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు.

# మంత్రి ఇల్లు ముట్టడి

## -ఆశా వర్కర్ల ఆందోళన

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:





కరీంనగర్ మంకమ్మతోటలో మంత్రి పొన్నం ప్రభాకర్ నివాసాన్ని శుక్రవారం ఆశా కార్యకర్తలు ముట్టడించడం ఉద్రిక్తతకు దారితీసింది. తమ డిమాండ్ల పరిష్కారం కోరుతూ పెద్ద ఎత్తున చేరుకున్న ఆశా వర్కర్లను పోలీసులు అడ్డుకునే ప్రయత్నంలో చోటుచేసుకున్న తోపులాటలో కొందరు ఆశా కార్యకర్తలకు గాయాలు అయినట్టు సమాచారం. పోలీసులు,ఆశా కార్యకర్తలను అదుపులోకి తీసుకుని పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌కు తరలించారు. పరిస్థితి అదుపులోకి తీసుకురావడానికి మంత్రి తరఫున ఆశా వర్కర్లతో చర్చలు జరిపి కార్యాలయ సిబ్బంది వినతిపత్రం స్వీకరించారు.

### అక్రమ అరెస్టులు ఆపాలి

సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముకుందరెడ్డి మాట్లాడుతూ ఆశా వర్కర్లు వారి సమస్యల పరిష్కారం కోసం సంవత్సరాలుగా పోరాటం చేస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదని ఆరోపించారు. అక్రమ అరెస్టులు, నిర్బంధాలతో పాలన కొనసాగించడం సరైంది కాదన్నారు. ఆశా వర్కర్లకు నిర్దిష్ట వేతనం రూ.18,000 ఇవ్వాలని, జీతాలు సమయానికి చెల్లించాలని, పని భారం తగ్గించాలని డిమాండ్ చేశారు.

### హామీలు అమలు చేయాలి

ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మారెళ్ల శ్రీలత మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన రూ.18,000 వేతన హామీని వెంటనే అమలు చేయాలని కోరారు. కేంద్రం ప్రకటించిన పారితోషక పెంపును రాష్ట్రంలో అమలు చేయాలని, ఇన్సూరెన్స్, పీఎఫ్, ఈఎస్ఐ వంటి సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులు, సర్వేలు, ఎన్నికల డ్యూటీ చెల్లింపులు వెంటనే ఇవ్వాలని స్పష్టం చేశారు. ఈ ఆందోళనలో సీఐటీయూ నాయకులు, ఆశా వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు, సుమారు 300 మంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలని ఆందోళనకారులు హెచ్చరించారు.

# రామగుండం కాంగ్రెస్‌లో కోఆప్షన్ కలకలం

## ఐదుగురికే పరిమితం..ఆశావహుల్లో ఆందోళన

గోదావరిఖని ,ప్రభాతవార్త:

మున్సిపల్ కార్పొరేషన్‌లో కోఆప్షన్ సభ్యుల ఎంపికపై రామగుండం కాంగ్రెస్ పార్టీలో కలకలం రేగుతోంది. కోఆప్షన్ పదవులపై ఆశలు పెట్టుకున్న ఆశావహుల సంఖ్య ఎక్కువగా ఉండగా, కేవలం ఐదుగురికే అవకాశం ఉండటంతో అంతర్గత అసంతృప్తి పెరుగుతోంది.మున్సిపల్ ఎన్నికల సమయంలో బీ ఫారం ఆశించి నిరాశ చెందిన సుమారు 30 మంది నేతలకు కోఆప్షన్ పదవులు ఇస్తామని స్థానిక ఎమ్మెల్యే భరోసా ఇచ్చినట్లు తెలుస్తోంది. అదే ఆశతో ఉన్నవారికి తాజా పరిణామాలు షాక్ ఇచ్చాయి. పాత విధానంలోనే ఐదుగురు కోఆప్షన్ సభ్యులను ఎంపిక చేయాలని ఉత్తర్వులు రావడంతో ఆశావహుల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారింది.కోఆప్షన్ సభ్యుల్లో ఇద్దరు మహిళలకు చోటు కల్పించాల్సి ఉంటుంది. అందులో ఒకరు మైనార్టీ, మరొకరు సాధారణ వర్గానికి చెందాలి. మాజీ కార్పొరేటర్లు, మున్సిపల్ పరిపాలనపై అనుభవం ఉన్నవారు, కార్పొరేషన్‌కు న్యాయవాదులుగా సేవలందించినవారు, రిటైర్డ్ అధికారులు అర్హులుగా పరిగణించనున్నారు. మొదటి కౌన్సిల్ సమావేశం అనంతరం రెండు నెలల్లో ఎన్నిక ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంది. త్వరలోనే కమిషనర్ నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశం ఉంది. అనంతరం మేయర్, కార్పొరేటర్లు ఓటింగ్ ద్వారా కోఆప్షన్ సభ్యులను ఎన్నుకోనున్నారు.ఇప్పటికే మేయర్ ఎన్నిక తర్వాత పార్టీ కార్పొరేటర్లలో అసంతృప్తి నెలకొన్న నేపథ్యంలో, ఈ కోఆప్షన్ వ్యవహారం మరింత ముసలంకు దారితీస్తుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. కోఆప్షన్ పదవులపై ఆశలు పెట్టుకున్న పలువురు నేతలు తీవ్ర నిరాశకు గురవుతున్నట్లు సమాచారం. ఎమ్మెల్యే ఇచ్చిన హామీలపై కూడా కొందరు బహిరంగంగా అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది.ఈ పరిణామాలు పార్టీ భవిష్యత్తుపై ప్రభావం చూపుతాయా అన్న ఉత్కంఠ నెలకొంది.

# ఆరోగ్య లక్ష్మి పాలు.. నీటి పాలు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:

మండలంలోని మొట్లపల్లి గ్రామంలోని చిన్నారులకు అందవలసిన ఆరోగ్య పాల ప్యాకెట్లను,కాలువలో పారబోసిన సంఘటన వెలుగులోకి వచ్చింది. చిన్నారులకు గర్భిణీలకు సమతుల్య పోషకాహారాన్ని అందించేదుకు , ప్రభుత్వం సంపూర్ణ పోషణ పథకం అమలులో భాగంగా అంగన్వాడి కేంద్రాలకు ఆరోగ్య పాలన పంపిణీ చేస్తుంది. గర్భిణీలకు, చిన్నారులకు అందవలసిన పాలను అంగన్వాడీ నిర్వాహకులు ప్రజలకు అందివ్వకుండా నీటిపాలు చేస్తున్నారని సర్పంచ్ తుల మనోహర్ రావు పేర్కొన్నారు. అంగన్వాడి ఆరోగ్య లక్ష్మీపాలు,నీటి పాలు చేయడం లో అంతర్యం ఏమిటి అన్నది అర్థం కావడం లేదని,ప్రభుత్వం మహిళల ఆరోగ్య కోసం అంగన్వాడి ద్వారా సంబంధిత అధికారుల నిరక్ష్యం వలన అంగన్వాడీ నిర్వాహకులు ఇలాంటి సంఘటనలకు పాల్పడుతున్నారని తీవ్రంగా ఖండించారు. నేరుగా నీటిపాలైన పాల ప్యాకెట్లను చూస్తే, సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపం కొట్టొచ్చినట్లు కనబడుతుందని వారు అన్నారు. అధికారులు ప్రభుత్వ పాల ప్యాకెట్లను,నీటిపాలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని వారు పేర్కొన్నారు.స్థానికులు చూసి తీవ్ర అగ్రహం వ్యక్తం చేస్తూన్నారు.



## ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపిన

## ప్రభుత్వ విప్,పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణరావు

పెద్దపల్లి, ప్రభాతవార్త:

తెలంగాణ ప్రభుత్వ విప్‌గా నియమితులైన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినీ, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించినందుకు వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇతర సహచర ప్రభుత్వ విప్ సభ్యులు కూడా పాల్గొని ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు.



# చర్యలు తప్పవు

## -అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీ

గోదావరిఖని ,ప్రభాతవార్త:



ఆస్తి పన్ను చెల్లించని బడా బకాయదారులపై రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటున్నట్లు అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) ,రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు బడా బకాయదారుల జాబితా తయారు చేసి తదుపరి చర్యల నిమిత్తం జిల్లా కలెక్టర్ గారికి సమర్పించినట్లు ఆమె తెలిపారు. రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం సదరు ఆస్తులను జప్తు చేసి వేలం వేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. వేలం ద్వారా వచ్చిన ఆదాయంతో బకాయలు పూడ్చుకోవడం జరుగుతుందని అన్నారు. చివరి హెచ్చరికగా రెడ్ నోటీసులు జారీ చేసినప్పటికీ స్పందించని వారి పై ఈ కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.కాగా శని , ఆది వారాలు సెలవు దినాలైన ప్పటికీ రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలోని కౌంటర్లు యధాతధంగా పని చేస్తాయని ఆమె తెలిపారు.

## ప్రజా వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి..

### సిపిఎం జిల్లా కార్యదర్శి వాసుదేవ రెడ్డి

జమ్మికుంట/హుజూరాబాద్, (ప్రభాతవార్త) :

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక చట్టాలు తెచ్చి దేశ సంపదను కార్పొరేట్లకు, బహుళ జాతి సంస్థలకు అప్పగించే ప్రయత్నం చేస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి ఆరోపించారు. శుక్రవారం రోజున జమ్మికుంట పార్టీ కార్యాలయంలో మండల కమిటీ సమావేశం కామ్రేడ్ సతీష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా



వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విత్తన, విద్యుత్ చట్టాలు తెచ్చిందని, బహుళ జాతి సంస్థల ఉపయోగపడే విధంగా చట్టం రూపొందించారన్నారు. రైతాంగాన్ని భూమి నుండి వేరు చేసే కుయుక్తులు పన్నుతుందన్నారు. స్వాతంత్రానికి పూర్వం కార్మిక వర్గం పోరాడి సాధించిన 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చిందని ఇది కార్మిక వర్గాన్ని మరింత కట్టు బానిసలుగా చేసే చట్టాలే అన్నారు. మహాత్మ గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి విబిజి రాంజీ చట్టాన్ని తెచ్చారని, ఇది ముమ్మాటికి వ్యవసాయ కూలీల కడుపు కొట్టే చట్టమన్నారు. యధావిధిగా పాత చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తూ దేశభక్తి పేరుతో కులాల మధ్య,మతాల మధ్య చిచ్చు పెడుతూ రాజకీయ పబ్బం గడుపుకుంటుందన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు అనేక హామీలు ఇచ్చిందని హామీలు కొన్ని నెరవేర్చినప్పటికీ మిగతావి నెరవేర్చడంలో పూర్తిగా వైఫల్యం చెందారన్నారు. మహిళలకు నెలకు 2,500, నిరుద్యోగ భృతి, అన్ని పంటలకు బోనస్ బోగస్సానే ఉందన్నారు. కష్టజీవులు, కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని ఈనెల 24న జిల్లా కలెక్టరేట్ ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎక్కడికి ఆక్కడ స్థానిక సమస్యలపై ఆందోళన పోరాటాలు నిర్వహించాలన్నారు. భగత్ సింగ్ వర్ధంతిని పురస్కరించుకొని ప్రతి పార్టీ శాఖ ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమాలు, సెమినార్లు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు కొప్పుల శంకర్, మండల కమిటీ సభ్యులు దండిగారి సతీష్, బాసిర సంపత్ రావు, వడ్లూరి కిషోర్, భైరం సమ్మయ్య, రాచపల్లి తిరుపతి, గడ్డం శోభన్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఆలయ చైర్మన్ ఇంగిలే రామారావు... ..

### మహిళా సిబ్బందికి చీరల పంపిణీ...

జమ్మికుంట టౌన్ (ప్రభాతవార్త)

అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో విధులు నిర్వహిస్తున్న మహిళా సిబ్బందికి ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు మానవత దృక్పథంతో శుక్రవారం ఆలయ



ప్రాంగణంలో చీరలు పంపిణీ పంపిణీ చేశారు. ఆలయంలో పనిచేస్తున్న ఐదు మంది మహిళా సిబ్బందికి ఆలయ చైర్మన్ రామారావు తన సొంత డబ్బులతో చీరలను కొనుగోలు చేసి వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని ఆలయంలో పనిచేస్తున్న మహిళా సిబ్బందికి చీరలు అందించాలని ఒక చిన్న సదుద్దేశంతో వారికి శ్రీరామనవమి కానుకగా అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు గోడిశాల పరమేష్, నారాయణ రెడ్డి దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై మృతితో కోరపల్లిలో విషాదఛాయలు...

జమ్మికుంట టౌన్ (ప్రభాతవార్త)



ఎస్సై సాంబయ్య (60) మృతితో కోరపల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామానికి చెందిన తాళ్లపల్లి సాంబయ్య గౌడ్ ఎస్సై గా సిరిసిల్లలో విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. బ్రెయిన్ స్ట్రోక్ కు గురైన ఆయనను చికిత్స నిమిత్తం హైదరాబాద్ యశోద ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి భార్య ఇద్దరు కుమారులు ఒక కూతురు ఉన్నారు. ఆయన అకాల మరణం పట్ల బంధుమిత్రులు గ్రామస్తులు సంతాపం వ్యక్తం చేశారు.

## పంటల పై రైతులకు అవగాహన సదస్సు..

వీణ వంక,(ప్రభాత వార్త)

వీణ వంక మండలం వల్భాపూర్ రైతు వేదికలో శుక్రవారం రైతులకు పంటలపై ఆత్మ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు జరిగింది. ఈసందర్భంగా



కెవికె శాస్త్ర వేత్త శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వరి లో కాండం తొలుచు పురుగు నివారణకు పద్ధతులు, జింక్ లోప నివారణకు పద్ధతులు, పచ్చి రొట్టె ఎరువుల ప్రాముఖ్యత పై వివరించాడు. ఇదిలా ఉండగామొక్క జొన్న లో కత్తెర పురుగు నివారణ పద్ధతుల పై వివరించాడు. నానో యూరియా, నానో డి ఎ పి వాడు విధానం పై ఇఫ్కో కంపెనీ మేనేజర్ బాలాజీ వివరించాడు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి గణేష్, సర్పంచ్ అందే శ్రీమతి, ఉప సర్పంచ్ ల ఫోరం ల అధ్యక్షుడు నా మని విజేందర్, మార్కెట్ డైరెక్టర్ శ్రీపతి రెడ్డి, విస్తరణాది కారి సంగీత తో పాటు వల్భాపూర్, బేతిగల్, కనపర్తి గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా ఈటెల రాజేందర్ జన్మదిన వేడుకలు..

కమలాపూర్: (ప్రభాతవార్త)

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో మాజీ మంత్రి, మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శ్రీ సీతారామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలు ఒకరికొకరు తినిపించుకుని ఆనందం వ్యక్తం చేశారు. తదనంతరం కమలాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. రోగుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా సర్పంచ్ పబ్బు సతీష్ మాట్లాడుతూ, ఈటెల రాజేందర్ పుట్టినరోజు సందర్భంగా రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించామని తెలిపారు. ఆయన ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని, ప్రజలకు మరింత సేవ చేయాలని దేవుడిని ప్రార్థించామని చెప్పారు. ఈటెల రాజేందర్ నాయకత్వంలో, రాష్ట్ర అభివృద్ధితో పాటు నియోజకవర్గ అభివృద్ధి, ముఖ్యంగా బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం సేవ చేసేందుకు భగవంతుడు ఆయన్ని శక్తివంతునిగా చేయాలని కోరుకున్నట్లు తెలిపారు. ఆయన సేవలు ప్రజలకు ఎల్లప్పుడూ ఉపయోగపడతాయి" అని సర్పంచ్ పబ్బు సతీష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. "ఈటెల రాజేందర్ జన్మదినం సందర్భంగా ప్రజలకు సేవ చేయడానికి మేము కూడా సిద్ధంగా ఉన్నాం" అని పార్టీ నాయకులు పేర్కొన్నారు.



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఆరోగ్య ఉప కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి...

జమ్మికుంట టౌన్ (ప్రభాతవార్త)

జమ్మికుంట మండలంలోని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, తనుగుల ఆరోగ్య ఉప కేంద్రాన్ని, జమ్మికుంట ఆరోగ్య ఉప కేంద్రం 2 ను శుక్రవారంజిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది హాజరు రిజిస్టర్ ను, ఫార్మసీ రూమ్ ను, లేబర్ రూమ్ ను రికార్డులను పరిశీలించారు. తనిఖీలో భాగంగా ఆరోగ్యశాఖ సిబ్బందికి క్రింది విషయాలపై దిశా నిర్దేశం చేశారు. అందులో 1. ఎన్ సి డి క్లినిక్స్ ను పగడ్బందీగా నిర్వహించాలి అందులో ఎన్ సి డి పరీక్షలు హైపర్ టెన్షన్, డయాబెటిస్, బ్రెస్ట్ క్యాన్సర్ ,ఓరల్ క్యాన్సర్



సర్వైకల్ క్యాన్సర్ వంటి పరీక్షలు నిర్వహించాలి. 2. లెప్రసి సర్వేను ఆశా కార్యకర్తలు ప్రతి గ్రామంలో విధిగా నిర్వహించి ప్రాథమిక దశలో గుర్తించాలి. టీబీ వ్యాధి నిర్ధారణ కొరకు ఏసిఎఫ్ క్యాంపులు పెట్టి, స్పూటం శాంపుల్స్ సేకరించాలి. 3. హెచ్ పి వి వాక్సినేషన్ కు అర్హులైన బాలికలను వ్యాక్సిన్ వేసుకునే విధంగా వారికి అవగాహన కల్పించాలని, 4. ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలని సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, వేసవికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ముఖ్యంగా వడదెబ్బ పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, సిబ్బంది సమయపాలన పాటించాలని విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. బీపీ, షుగర్ మందులు ప్రైవేటుగా వాడేవారిని ప్రభుత్వం అందించే మందులనే వాడే విధంగా ప్రోత్సహించాలని ప్రభుత్వ మందులు సమర్థవంతంగా పనిచేస్తాయని, అభా కార్డ్స్ ను ఇంప్రూవ్ చేయాలని ప్రజలందరూ ప్రభుత్వ వైద్యాన్ని వినియోగించుకునేలా ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ తులసీదాస్, డాక్టర్ కార్తీక్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సదానందం, హెల్త్ ఎడ్యుకేటర్లు పంజాల ప్రతాప్ గౌడ్, ఆడిదెల మోహన్ రెడ్డి సూపర్వైజర్ సదానందం ఫార్మసిస్ట్ రాజ శ్రీధర్ రావు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి మల్కాజ్గిరి ఎంపీ ఈటెలకు జన్మదిన శుభాకాంక్షలు వెల్లువ...

జమ్మికుంట టౌన్ (ప్రభాతవార్త)

మాజీ మంత్రి ప్రస్తుత మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ కు జన్మదిన శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ఆయన జన్మదిన్న సందర్భంగా జమ్మికుంట పట్టణంతోపాటు మండలంలోని పలు గ్రామాల నుండి బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు హైదరాబాద్ కు తరలి వెళ్లి హైదరాబాదులోని తన నివాసంలో ఈటెల రాజేందర్ ను మర్యాదపూర్వకంగా కలిసి బొకేలు అందజేసి శాలువాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## పేద ముస్లింలకు రంజాన్ కానుకల పంపిణీ..

**వీణ వంక,(ప్రభాత వార్త:**

వీణ వంక మండలం లోని పలు గ్రామాల్లోని పేద ముస్లిం లకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పక్షాన



వీణ వంక మండల కేంద్రములో మాజీ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శుక్రవారం ఈద్ కానుకల గిఫ్ట్ ప్యాక్లను పంపిణీ చేశాడు. అనంతరం హుస్సేన్ మాట్లాడుతూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి పొన్నం,నియోజక వర్గ ఇంచార్జి ప్రణవ్ లు అన్ని వర్గాల పేదలకు,ముస్లిం మైనారిటీ లకు అండగా ఉంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ పరిశీలకుడు నర్సయ్య,నాయకులు భాషమియ, చంద్,సోహెల్, కంకణాల జగదీశ్వర్ రెడ్డి,రఫీ,అజ్జు ,జులుఫుకర్ తో తదితరులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్ ను వ్యతిరేకిస్తూ అఖిలపక్ష సమావేశం

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

ఈనెల 22వ తేది ఆదివారం హుజురాబాద్ వివిఆర్ ఫంక్షన్ హాల్ లో డంపింగ్ యార్డ్ ఏర్పాట్లు నిరసిస్తూ అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు డంపింగ్ యార్డ్ వ్యతిరేక అఖిలపక్ష కమిటి ప్రకటించింది. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ హుజురాబాద్ కు సమీపంలోని సిర్సపల్లి గ్రామ పరిధిలో ఏర్పాటు కానున్న డంపింగ్ యార్డ్ వల్ల ఏర్పడనున్న విషపూరితమైన కాలుష్యం వల్ల సిర్సపల్లి గ్రామం, హుజురాబాద్ పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల ప్రజల జీవించే హక్కు కు ప్రమాదమేర్పడుతుందని అన్నారు. పశు,పక్షులకు మనుగడ లేకుండా పోతుందని, వ్యవసాయ ఉత్పత్తులు విషపూరితం కానున్నాయని అన్నారు. రాబోయే కాలంలో వచ్చే ప్రమాదకర పరిస్థితిని మనందరం సంఘటితంగా అడ్డుకోకపోతే డంపింగ్ యార్డ్ ను ఏర్పాటు చేస్తారని అన్నారు. రాజకీయాలకతీతంగా ఏర్పాటు చేసే రౌండ్ టేబుల్ సమావేశానికి హుజురాబాద్ ప్రాంత అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాలు, కుల సంఘాలు, వృత్తి సంఘాలు, వ్యాపార, వాణిజ్య సంఘాలు, అన్ని ఉపాధ్యాయ, ఉద్యోగ, కార్మిక, విద్యార్థి సంఘాల బాధ్యులు హాజరుకావాలని కోరారు.

## 14 సంవత్సరాలు నిండిన బాలికలకు హెచ్.పి.వి వ్యాక్సిన్ వేయించాలి

**-- డాక్టర్ వెంకట రమణ**

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

14 సంవత్సరాలు నిండిన బాలికల్లో గర్భాశయ క్యాన్సర్ రాకుండా ఉండేందుకు రూపొందించిన హెచ్.పి.వి వ్యాక్సిన్ వేయించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డాక్టర్ వెంకట రమణ అన్నారు. శుక్రవారం హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో నిర్వహిస్తున్న హెచ్.పి.వి వ్యాక్సిన్ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఇప్పటి వరకు ఎంత మంది వ్యాక్సిన్ వేసుకున్నారు, ఇంకా ఎంత మంది వ్యాక్సిన్ వేసుకోవాల్సి ఉంది అన్న విషయాన్ని వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందిని అడిగి తెలుసుకొని రిజిస్టర్ లను పరిశీలించారు. 14 సంవత్సరములు నిండిన బాలికలను వ్యాక్సిన్ సెంటర్ కి తరలించి హెచ్.పి.వి టీకా తీసుకునేటట్లు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. స్కూళ్లలో 14 సంవత్సరాల నిండిన బాలికలను హెచ్.పి.వి వ్యాక్సిన్ వేసుకునేటట్లు మోటివేట్ చేయాలని, వారిలో ఉన్న అపోహలను తొలగించాలని అన్నారు.

**-- చెల్పూర్ పి.హెచ్.సి తనిఖీ...**

హుజురాబాద్ మండలం చెల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వ్యాక్సిన్ కోల్డ్చెన్ స్టేటస్, లేబర్ రూమ్, మందుల స్టోర్ రూమ్ లను సందర్శించారు. నార్మల్ డెలివరీ లను ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిపేటట్లు సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పి.హెచ్.సి వైద్యాధికారి డాక్టర్ తులసీదాస్, సిహెచ్ఓ సదానందం, డిస్ట్రిక్ హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ గౌడ్, హెచ్ఈఓ విజయేందర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



## నేడు కమలాపూర్ మండలానికి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్ రాక..

### స్వాగతం పలకనున్న కాంగ్రెస్ శ్రేణులు...

**కమలాపూర్: ప్రభుత్వ వార్త.**



హుజురాబాద్ నియోజకవర్గం కమలాపూర్ మండలానికి మొదటిసారిగా విచ్చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్కు స్వాగతం సుస్వాగతం. ఆయన నేడు అనగా 210326 శనివారం రోజున ఉదయం 10 గంటలకు అంబాల క్రాస్ రోడ్, కమలాపూర్ మండలానికి విచ్చేస్తున్నారు. బల్మూరి వెంకట్!! తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి అంకితమైన నాయకుడు. ఆయన ప్రభుత్వ విప్గా నియమితులైనందుకు హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు సంతోషిస్తున్నారు. ఆయన నాయకత్వంలో హుజురాబాద్ నియోజకవర్గం అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నాం. ఈ సందర్భంగా, కమలాపూర్ మండల ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని బల్మూరి వెంకట్ కి స్వాగతం పలుకుతారని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆశిస్తున్నారు.

## వయోధికులకు టాస్క ఆసరా

**సీనియర్ సిటిజెన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్.**

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**

సీనియర్ సిటిజెన్లకు (వయో వృద్ధులు )తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ ఆసరాగా ఉందని, రాష్ట్ర అధ్యక్షులు పి. నర్సింహా రావు ఆధ్వర్యంలో రాష్ట్రములోని అన్ని జిల్లాల్లో పిల్లలనిరాదరణకు గురవుతున్న వృద్ధ తల్లి దండ్రుల సమస్యల పరిష్కారం కు కృషి చేస్తున్నామని టాస్క రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో సీనియర్ సిటిజెన్స్ కౌన్సిలింగ్ కేంద్రంలో వయోధి కుల సంరక్షణ, పోషణ చట్టం పై వివిధ సంఘాల ప్రతినిధులకు టాస్క జిల్లా శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో టాస్క జిల్లా కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు 71వ జన్మదిన వేడుకలు, తమిళ్ కల్చరల్ యూనివర్సిటీ వారి గౌరవ డాక్టరేట్ అవార్డు పొందిన జగిత్యాల నేతాజీ వృత్తి విద్యా కళాశాల అధినేత సింగం భాస్కర్ ను ఘనంగా సన్మానించారు.

## ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అభినందనీయం

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలుచేస్తున్నట్లు ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క అసెంబ్లీలో ప్రకటించడం అభినందనీయమనితెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ 475 జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు కొట్టాల తిరుపతిరెడ్డి, ప్రధానకార్యదర్శి అత్తినేని శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. దీనివల్ల సుమారు రెండు లక్షల మంది పేద విద్యార్థినీ, విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుందని, హాజరుశాతం పెరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా టి జి జెఎల్ 475 ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్కళాశాలలో విద్యార్థినులకు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘనాయకులు కంకణాల శ్రీనివాస్, జైపాల్ రెడ్డి, శ్రీహరి, రచన, జానకి, సునీత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు



**జూలపల్లి,ప్రభాతవార్త:**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు కు ప్రభుత్వ విప్ ప్రకటించడంతో జూలపల్లి మండల కేంద్రంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు టపాసులు పేల్చి, స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పుల్లూరి వేణుగోపాల రావు,కొమ్ము పోశాలు,దారబోయిన నరసింహ యాదవ్,బండి స్వామి,కోరకంటి హరికిషన్,పొన్నం రమేష్, కందుకూరి అంజయ్య,గొట్టం హనుమంత రెడ్డి,అడవాల తిరుపతి,దారవేణి మహేందర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నిధులు ఉన్నాయి.. హద్దులు చూపండి

### రోడ్డు పనులు నిలిచిపోవడంతో తహసీల్దార్కు వినతిపత్రం అందించిన వార్డు సభ్యులు



**రాయికల్ ప్రభాతవార్త:**

మంజూరైన నిధులు ఉన్నప్పటికీ భూమి సరిహద్దుల వివాదంతో రోడ్డు పనులు నిలిచిపోవడంతో మైతాపూర్ గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు.సమస్యను వెంటనే పరిష్కరించి పనులు పూర్తిచేయాలని కోరుతూ స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు.మైతాపూర్ గ్రామంలోని శ్రీ గిరిగుట్ట (గన్నేగుట్ట)పై సుమారు ముప్పై ఏళ్ల క్రితం నిర్మించిన కనకదుర్గాదేవి ఆలయానికి మెయిన్ రోడ్డునుంచి సిమెంట్ రహదారి నిర్మాణానికి రాజ్యసభ సభ్యులు దామోదరరావు తన నిధుల నుంచి రూ.15 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ నిధులతో రహదారి పనులు ప్రారంభమైనప్పటికీ,మధ్యలో భూమి పట్టాదారులు అడ్డుపడటంతో పనులు నిలిచిపోయినట్లు పేర్కొన్నారు.భూమి సరిహద్దుల విషయంలో స్పష్టత లేకపోవడంతో వివాదం నెలకొన్నదని,రెవెన్యూ శాఖ అధికారులు,సర్వే అధికారులు గ్రామానికి వచ్చి సరిహద్దులు నిర్ణయిస్తే సమస్యకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు.లేనిపక్షంలో మంజూరైన నిధులు వినియోగం కాకుండా తిరిగి వెనక్కి వెళ్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.గిరిగుట్టపై ఉన్న కనకదుర్గమ్మ ఆలయానికి పరిసర గ్రామాల నుంచి, ఇతర ప్రాంతాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో వస్తుంటారని, రహదారి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. భక్తుల రాకపోకలకు అనుకూలంగా వెంటనే రహదారి నిర్మాణం పూర్తి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఈ నేపథ్యంలో భూమి సరిహద్దుల సమస్యను తక్షణమే పరిష్కరించి రహదారి పనులు పూర్తి చేయాలని వార్డు సభ్యులు బత్తిని శ్రీనివాస్, తొగిటి నవీన్,అనుమల్ల రమ,బూస గంగామల్లయ్య,భూపల్లి పరమేష్, స్థానిక నాయకులు సత్యనారాయ కలిసి తహసీల్దార్ను కోరారు.

## రంజాన్ పండుగ సందర్భంగా తోఫా పంపిణీ

**తంగళ్ళపల్లి,(ప్రభాతవార్త:**



తంగళ్ళపల్లి మండలం రాళ్లపేట గాంధీనగర్ గ్రామంలో ముస్లిం సోదర సోదరిమణులకు రాష్ట్ర ప్రభుత్వం అందించే తోఫా ను గ్రామ కాంగ్రెస్ నాయకులు అందజేశారు.ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ ఎంతో పవిత్రమైనదని,నెల రోజులు ఉప వాస దీక్షలు భక్తి శ్రద్ధలతో పాటించే ముస్లిం సోదరులకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈద్ ముబారక్ అనే తోఫాలను అందజేయడం జరుగుతుందని నేతలు పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజక వర్గ ఇంచార్జ్ కే కే మహేందర్ రెడ్డి ఆదేశానుసారం రంజాన్ పండుగ తోఫా లను పంపిణీ చేయడం జరిగిందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా సేవాదళ్ సెక్రెటరీ బాబోలి,కాంగ్రెస్ మైనారిటీ మండల అధ్యక్షుడు ఇక్బాల్,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గణాది కిషన్,సీనియర్ నాయకులు రాములు,ఇమామ్ ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణాభివృద్ధికి పన్నులు చెల్లించి సహకరించండి

**వేములవాడ టౌన్, ప్రభాతవార్త:**

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఈ నెలాఖరుతో ముగియనున్న నేపథ్యంలో, మున్సిపాలిటీకి రావాల్సిన ఆస్తిపన్ను బకాయిలను వంద శాతం వసూలు చేయాలని వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అధికారులను ఆదేశించారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో రెవెన్యూ, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

## బిజ్జన్న ప్రభుత్వ విప్ నియామకం పట్ల కాంగ్రెస్ సంబరాలు.

ఓదెల, ప్రభాతవార్త:



పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు కు ప్రభుత్వ విపు గా నియామకం అయిన సందర్భంగా ఓదెల మండల కేంద్రంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బాణాసంచ కాల్సి స్వీట్లు వంచి సంబరాలు చేసుకున్నారు ఈ సందర్భంగా ప్రేమ్ సాగర్ రెడ్డి మాట్లాడుతూ పెద్దపల్లి అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణరావును ప్రభుత్వ విప్ గా నియామకం పట్ల సీఎం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ పెద్దపల్లి నియోజకవర్గానికి ఎంతో అభివృద్ధి చేసిన ఘనత విజ్జన్న కె దక్కిందని మొట్టమొదటిసారిగా ప్రభుత్వ విప్పు ఇయ్యడం పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలకు ఎంతో సంతోషంగా ఉందని ఓదెల మండలం అభివృద్ధి మరింత చేసేందుకు అవకాశం ఉంటుందని అన్నారు సింగిల్ విండో మాజీ చైర్మన్ గోపు నారాయణరెడ్డి అలాగే విజయ రమణారావుపావని గార్ల పెళ్లిరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరారు అనంతరం స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో ఓదెల మల్లన్న చైర్మన్ చీకట్ల మొండయ్య, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, సర్పంచులు గంగిశెట్టి ప్రభాకర్, తంగళ్ళపల్లి నరసింహారెడ్డి, అల్వాల ప్రసాద్, మాజీ వైస్ ఎంపీపీ అంబాల కొమురయ్య,మాజీ ఎంపిటిసిలు బోడకుంట శంకర్,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బైరీ రవి గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు సిరిశెట్టి రాహుల్ గౌడ్,జిల్లా కార్యదర్శి తీర్థాల వీరయ్య ఉప సర్పంచ్ రెడ్డి రజనీకాంత్, గోపతి శ్రీలత ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు తీర్థాల రాజా రామ్, కానీ గంటి శంకరయ్య, అల్లం సతీష్, వంగ రాయమల్లు, రాపల్లి రాజయ్య, నాగపురి రవి, కొండ్ర లక్ష్మణ్, గొర్ల శ్రీనివాస్, దూలం సదానందం, అప్పని తిరుపతి, ముద్దసాని కిరణ్,రాచర్ల రాకేష్ ,పిట్టల నర్సింగం , రాచర్ల రమేష్ రాచర్ల ఓదెలు మాట్ల కుమారస్వామి వివిధ గ్రామాల సర్పంచులు మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## 24న మండల స్థాయి క్రీడా పాఠశాల ప్రవేశాలకు ఎంపిక పోటీలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

సుల్తానాబాద్ మండల స్థాయి క్రీడా పాఠశాలలో 4వ తరగతి ప్రవేశాల కోసం ఎంపిక పోటీలు ఈ నెల 24వ తేదీన ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య తెలిపారు.ఈ మేరకు శుక్రవారం మండలంలోని ఎం.ఆర్.సి కేంద్రంలో వ్యాయామ ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎంపిక పోటీల్లో పాల్గొనే విద్యార్థులు ప్రస్తుతం 3వ తరగతి చదువుతూ ఉండాలని, 2017 సెప్టెంబర్ 1 నుంచి 2018 ఆగస్టు 31 మధ్య జన్మించి ఉండాలని స్పష్టం చేశారు.అభ్యర్థులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకొని, అవసరమైన ధ్రువపత్రాలతో ఈ నెల 24న ఉదయం 8 గంటలకు హాజరు కావాలని సూచించారు. మండల స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు మార్చి 28 నుంచి ఏప్రిల్ 1 వరకు జరిగే పెద్దపల్లి జిల్లా స్థాయి ఎంపిక పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.ఈ సమావేశంలో వ్యాయామ ఉపాధ్యాయులు డి.సంధ్యారాణి, సి.హెచ్.శ్రీవాణి, ఆసియా, టి.ప్రణయ్, జి.వెంకటేష్, ఏ.సరోజ తదితరులు పాల్గొన్నారు.మరిన్ని వివరాల కోసం 9494721982, 991278364, 9618336976, 9959779827 ఫోన్ నంబర్లను సంప్రదించాలని అధికారులు తెలిపారు.

## ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని సందర్శించిన రైతులు

**వేములవాడ రూరల్ ప్రభాతవార్త** వేములవాడ రూరల్ మండలంలోని బొల్లారం క్లస్టర్ లోని సుమారు 50 మంది రైతులు మరియు వ్యవసాయ విస్తరణ అధికారి దీపిక ఈ రోజున సిద్దిపేట జిల్లాలోని రైతు మహోత్సవ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట్ గ్రామంలో నిర్వహించిన రైతు మహోత్సవం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది రైతులకు ఆయిల్ పంటల సాగు నూనె తయారీ పై ప్రదర్శనలు నిర్వహించారు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు ప్రోత్సాహాలు గురించి వివరించారు

## జీడీకే 1,3 ఇంక్లైన్‌లో సౌకర్యా ప్రారంభం

ఉద్యోగుల విశ్రాంతికి సమావేశ హాలు, ఆర్.ఓ ప్లాంట్

గోదావరిఖని ,ప్రభాతవార్త:



జీడీకే 1 మరియు 3 ఇంక్లైన్‌లో ఉద్యోగుల సౌకర్యాల అభివృద్ధికి భాగంగా సమావేశ హాలు మరియు ఆర్.ఓ వాటర్ ప్లాంట్‌ను ఆర్జీ1 జీఎం డి. లలిత్ కుమార్ శుక్రవారం ప్రారంభించారు. ప్రత్యేక పూజ కార్యక్రమం అనంతరం రిబ్బన్ కత్తిరించి ఈ సదుపాయాలను అందుబాటులోకి తీసుకొచ్చారు.ఇప్పటికే ఉన్న సమావేశ హాలును మరమ్మతులు చేసి ఆధునికీకరించినట్లు అధికారులు తెలిపారు. ఈ హాలు ఉద్యోగులు విశ్రాంతి తీసుకోవడానికి, సమావేశాలు నిర్వహించుకోవడానికి ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అలాగే ఏర్పాటు చేసిన ఆర్.ఓ ప్లాంట్ ద్వారా శుద్ధమైన తాగునీరు ఉద్యోగులకు నిరంతరం అందుబాటులో ఉంటుందని జీఎం వివరించారు.ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు, భద్రతా ప్రమాణాలను సాధించేందుకు ఉద్యోగులు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. సురక్షి త విధానాలను పాటిస్తూ ఉత్పత్తి పెంపుపై దృష్టి సారించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం ఎఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, ఏజెంట్ యల్. రమేష్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, గని మేనేజర్ సుదీర్ జక్కుల్‌వార్, గ్రూప్ ఇంజనీర్ ఓదెలు, రక్షణ అధికారి ఎన్. శ్రీను, పిట్ సెక్రటరీ ఎం. శ్రీనివాస్‌తో పాటు యూనియన్ నాయకులు, ఉద్యోగులు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లతో పేదల కల సాకారం

రామగుండం మేయర్ మహంకాళి స్వామి

ఎన్టీపీసీ,ప్రభాతవార్త:



రామగుండం నగరంలో పేదల గృహస్వప్నాలకు నాంది పలికే విధంగా 23వ డివిజన్‌లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి నగర మేయర్ మహంకాళి స్వామి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రతి అర్హ కుటుంబానికి సొంత ఇల్లు కలగాలని ప్రభుత్వం సంకల్పంతో ముందుకు సాగుతోంది అని తెలిపారు. 23వ డివిజన్ కార్పొరేటర్ సునీత రాజిరెడ్డి ఆధ్వర్యంలో ముగ్గు వేసి ఇళ్ల నిర్మాణ పనులకు శుభారంభం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు ఆసిఫ్ ఖాన్, యూత్ నాయకులు పల్లె హరీష్ రెడ్డి, కుమార్, అంజి కుమార్, సీనియర్ నాయకులు పోచం, పెనుగొండ మల్లేశం పాల్గొన్నారు. లబ్ధిదారులు చుక్క రాములు, స్వరూపతో పాటు కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని ఉత్సాహంగా విజయవంతం చేశారు.

## బండపల్లి కి చేరిన గోదావరి జలాలు

చందుర్తి ప్రభాతవార్త

చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి శ్రీపాద గోదావరి జలాలు శుక్రవారం చేరాయి, వేసవిలో పంటలు ఎండిపోకుండా ప్రభుత్వం గోదావరి జలాలను వదలడంతో చందుర్తి, మల్యాల మీదిగా బండపల్లి చెరువులోకి గోదావరి జలాలు చేరాయి, గోదావరి జలాలను బండపల్లి సర్పంచ్ కటకం మల్లేశం, కిష్టంపేట సర్పంచ్ మోకినపల్లి దేవరాజు పూజలు చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బండపల్లి,కిష్టంపేట గ్రామాలకు గోదావరి జలాలను విడుదలకు కృషి చేసిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో నాయకులు ఏనుగుల లచ్చిరెడ్డి, లింగంపల్లి బాబు, పల్లపు ఇసాక్ తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడి సేవలు వినియోగించాలి

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలం అబ్బాపూర్ గ్రామంలో శుక్రవారం అంగన్వాడీ కేంద్రంలో సిబిఈ ఈవెంట్ లో భాగంగా అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించి మహిళా శిశు సంక్షేమ శాఖ సేవల గురించి అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అంగన్వాడీ సూపర్వైజర్ తోట లక్ష్మి, జిల్లా మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త దయా అరుణ మాట్లాడుతూ పుట్టబోయే బిడ్డ నుండి వృద్ధులకు అందుబాటులో ఉన్న సేవలు వాటి వినియోగం,ఉన్నత విద్య ప్రాముఖ్యత,మత్తు పదార్థాల వల్ల కలుగుతున్న నష్టాలు,అంగవైకల్యంతో బాధపడుతున్న విద్యార్థులకు కేడర్ నో ద్వారా ఉచిత విద్యను అందిస్తున్నట్లు తెలియజేశారు.అలాగే టోల్ ఫ్రీ నెంబర్లు 1098,181,155326,14567,15100, 112, 14416 వినియోగం గురించి తెలియజేసి,బాలల రక్షణ, సంరక్షణ సేవల తో పాటు గ్రామాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు పాలుపంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం కరుణ,ఆశాలు వనజ,శ్యామల,అంగన్వాడీ టీచర్ సత్తెమ్మ,గర్భిణీలు,బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## జనాకర్షణే తప్ప వాస్తవికత లేని బడ్జెట్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జనాకర్షక పథకాలకే తప్ప ప్రస్తుత వ్యవస్థను బాగుచేసే విధంగా విద్యారంగానికి కేటాయింపులు లేవని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తిరుకోవెల శ్యామ్ సుందర్, అంబటి భుమేశ్వర్ అభిప్రాయప డ్డారు. 2026 27 ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదించిన రూ 3,24,234 కోట్ల బడ్జెట్ లో విద్య, మానవ వనరులకు కేటాయించింది 26,674 కోట్లు మాత్రమే. ఇది మొత్తం బడ్జెట్లో 8.2 శాతం ఉదయం అల్పాహారం, ఇంటర్ వరకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన ఆహ్వానించిందగిందే. గత సంవత్సరం కంటే రూ 3,566 కోట్లు అదనంగా కేటాయించినప్పటికీ పెంచిన మొత్తం బ్రేక్ ఫాస్ట్, ఇంటర్ వరకు మధ్యాహ్న భోజన పథకం విస్తరణ, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు కోసమే సరిపోవచ్చు. అన్ని పాఠశాలల్లో మౌలిక వసతుల మెరుగుదల గురించి, మధ్యాహ్నభోజనం నాణ్యత పెంపుగురించి అదనపు నిధుల కేటాయింపు ప్రస్తావన లేదు. గత సంవత్సరం 7.58 శాతం కేటాయించగా, ఈ సంవత్సరం 8.22 శాతం కేటాయించారు. విద్యకు 15శాతం కేటాయిస్తామని మేనిఫెస్టోలో పేర్కొన్న హామీ వరుసగా 3వ బడ్జెట్లో కూడా నెరవేరలేదు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ ను సమీక్షి ంచి కనీసం 15 శాతం కేటాయించాలని టిఎస్ యుటిఎఫ్ డిమాండ్ చేసింది.

## అంగన్వాడీ కేంద్రంలో అన్న ప్రసన్న కార్యక్రమం

**వేములవాడ రూరల్ ప్రభాతవార్త** వేములవాడ రూరల్ మండలం లోని లింగంపల్లి గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఆరు నెలలు పూర్తి చేసుకున్న నలుగురు పిల్లలకు అన్న ప్రసన్న చేయడం జరిగింది పిల్లలకు పోషక ఆహారం ప్రాముఖ్యత పై తల్లులకు అవగాహన కల్పించారు పిల్లల ఆరోగ్యానికి సరైన ఆహారం ఎంత ముఖ్యమో వివరించారు పిల్లలకు మొదటి అన్నం పెట్టే ఈ కార్యక్రమంలో పిల్లలు వాళ్ళ తల్లిదండ్రులు పాల్గొన్నారు పోషకాహారం శుభ్రతపై అంగన్వాడి సిబ్బంది అవగాహన కల్పించారు పిల్లల ఆరోగ్య అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సేవలను గ్రామ సర్పంచ్ సామ తిరుపతి రెడ్డి ఆశా వర్కర్ గురగళ్ళ మారుత వివో ప్రతినిధులు ఆకుల మమత ఆకుల రేణుక మరియు అంగన్వాడి టీచర్ కొలిపాక వాణిశ్రీ ఆయా దేవమ్మ పిల్లలు వాళ్ళ యొక్క తల్లిదండ్రులు ఈ యొక్క కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు

## నవోదయ సీటు సాధించిన మల్లారం సర్కారు బడి విద్యార్థి

**వేములవాడ రూరల్ ప్రభాతవార్త** వేములవాడ రూరల్ మండలంలోని మల్లారం గ్రామ పరిధి లోని రాజనగర్ కు చెందిన హర్షవర్ధన్ ను సర్పంచ్ సంగం అర్పిత వీరారెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపినారు నవోదయ ప్రవేశ పరీక్షలో 88.75 మార్కులు సాధించి మల్లారం గ్రామానికి వన్నె తెచ్చారు గత ఏడాది గ్రామస్తులు మరియు పిల్లల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సమిష్టి సహకారంతో సొంత నిధులు వెచ్చించి పునం ప్రారంభించామని తెలిపారు పాఠశాల నాణ్యతను గుర్తించి ప్రక్క గ్రామమైన జయవరం నుండి 25 మంది విద్యార్థులు రావడం వల్ల ప్రస్తుతం 40 మంది విద్యార్థులతో పాఠశాల విజయవంతంగా నడుస్తుందనిపేర్కొన్నారు విద్యార్థులకు ఉచితంగా స్పోర్ట్స్ యూనిఫామ్ తో పాటు ఱీది. తీది స్కాలర్షిప్ ఇప్పించడం జరుగుతుందని వివరించారు నవోదయ స్పెషల్ క్లాసులు నిర్వహించిన ప్రధాన ఉపాధ్యాయులు లింగంపల్లి రాజు మరియు వకుల మేడం గ్రామ సర్పంచ్ ప్రత్యేకంగా అభినందించారు

# విద్యుత్ వినియోగదారులకు మెరుగైన విద్యుత్ అందించడమే లక్ష్యం

నూతన ట్రాన్స్ఫర్లను ప్రారంభించిన డి ఈ ప్రభాకర్

రామగిరి ప్రభాతవార్త



విద్యుత్ వినియోగదాలకు ఎలాంటి ఆటంకం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేయడమే లక్ష్యమని డి ఈ ప్రభాకర్ అన్నారు. రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోని నూతనంగా ఏర్పాటు చేసిన మూడు, 25 కె.వి సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్లను శుక్రవారం సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో లో వోల్టేజ్ తో వినియోగదారులునిరంతరంగా ఇబ్బందులు ఎదుర్కోవడంతో తమదృష్టికి గ్రామ సర్పంచ్ తీసుకురావడంతో వెంటనే నూతనంగా మూడు ట్రాన్స్ఫర్లను మంజూరు చేసి ప్రారంభించడం జరిగిందని దీంతో వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిరంతరంగా విద్యుత్ సరఫరా జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడి ఈ,వెంకట సత్యనారాయణ, ఏ ఈ, కే. మహేందర్ రెడ్డి , సబ్ ఇంజనీర్ కు.సతీష్ పటేల్, లైన్ ఇన్స్పెక్టర్ ఉడుత భూమయ్య , సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ మోలానా,లైన్ మెన్ ఆకుల శ్రీనివాస్, శివకుమార్, ఏ ఎల్ ఎం ప్రభాకర్, వార్డు సభ్యులు కొట్టే నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# అలరించిన ఉగాది కవి సమ్మేళనం

కవిత గానంతో ఆకట్టుకున్న తిరుపతి

రామగిరి ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఉగాది పండుగను పురస్కరించుకొని ఉగాది కవి సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. గురువారం పట్టణంలోని ట్రినిటీ డిగ్రీ కళాశాల ఆవరణలో ఉదయ సాహితీ, తెలంగాణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించగా పలువురు కవులు తమ కవితలను వినిపించి ఉగాది పండుగ విశిష్టతను చాటారు.ఈ కవి సమ్మేళనంలో మంథని జేఎన్టీయూ కళాశాల సెక్యూరిటీ విభాగంలో విధులు నిర్వహించే కవి బియ్యన తిరుపతి ఉగాది పండుగపై రచించిన కవితను గానం చేసి సభికులను మంత్ర ముగ్ధుల్ని చేశారు. ఆయన కవిత్వానికి సభలోని సాహితీ ప్రేమికులు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఉదయ సాహితీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు దాస్యం లక్ష్మయ్య, కవయిత్రి పురీమల సునంద బియ్యన తిరుపతిని అభినందించి జ్ఞాపికను అందించి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రచయితల సంఘం అధ్యక్షులు ఏలేశ్వరం వెంకటేశ్వర్లు, అరసం రాష్ట్ర అధ్యక్షులు వేల్పుల నారాయణ, నూనె రాజేశం తదితర సాహితీ ప్రముఖులు పాల్గొన్నారు

# మంథనిలో సివిల్ సప్లయి అధికారులు ఆకస్మిక తనిఖీలు

- 6 గృహ గ్యాస్ సిలిండర్లు సీజ్

మంథని ప్రభాతవార్త:



మంథని పట్టణంలోని సివిల్ సప్లయి అధికారులు శుక్రవారం వివిధ హోటళ్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో గృహ వినియోగానికి మాత్రమే అనుమతించబడిన గ్యాస్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు ఉపయోగిస్తున్నట్లు గుర్తించారు.ఈ సందర్భంగా మొత్తం 6 గృహ గ్యాస్ సిలిండర్లను అధికారులు స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన 6 హోటళ్లపై కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.ఈ తనిఖీలలో డీటీసీస్ జి. రవీందర్ రెడ్డి, సివిల్ సప్లయి ఇన్స్పెక్టర్ ఎం. వెంకట రాజిరెడ్డి, గిర్దావర్ ఈ. అనిల్ రెడ్డి రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.అధికారులు మాట్లాడుతూ గృహ గ్యాస్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు వినియోగించడం చట్టవిరుద్ధమని, ఇలాంటి చర్యలు కొనసాగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# నిర్ణీత గడువులోగా అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**మంథని ప్రభాతవార్త** ;నిర్ణీత గడువులోగా చేపట్టిన అభివృద్ధి పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.శుక్రవారం ఆయన మంథని పట్టణ పరిధిలో విస్తృతంగా పర్యటించారు. మంథని పట్టణంలోని సంగీత పాఠశాల, మున్సిపల్ కార్యాలయ, జూనియర్ బాయ్స్ స్కూల్, సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో జరుగుతున్న నిర్మాణ పనులను పరిశీలించారు. మంథని పట్టణం లోని షెడ్యూలు కులాల బాలికల వసతి గృహం, ప్రభుత్వ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మంథని సంగీత స్కూల్ ప్రిన్సిపాల్ సూచనల మేరకు అభివృద్ధి పనులను 15 రోజులలో పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. పట్టణంలో నూతనంగా చేపడుతున్న పురపాలక కార్యాలయ నిర్మాణ పనులు నిర్దిష్ట గడువు లోగా పూర్తయ్యే విధంగా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. మంథని లోని జూనియర్ బాయ్స్ స్కూల్ లో పెండింగ్ ఉన్న చిన్న చిన్న నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి మంత్రి చేతుల మీదుగా ప్రారంభించేందుకు సన్నద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గురుకుల పాఠశాలలో స్టేజి, డార్మటరీ, డైనింగ్ హాల్ వంటి అభివృద్ధి పనులు పూర్తి చేసామని, పాత స్కూలు భవనం, హస్టల్ కు అవసరమైన మరమ్మతులు చేయించి పెయింటింగ్ వేయాలని కలెక్టర్ సూచించారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ రిన్నోవేషన్ భాగంగా పెయింటింగ్, అంతర్గత సిసి రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. నూతనంగా నిర్మిస్తున్న 50 పడకల ఆసుపత్రి పనులు స్లాబ్ దశలో ఉన్నాయని వీటిని గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్,టిజిఎంఎస్ఐడిసి ఈఈ విక్రమ్, ఈఈ పంచాయతీ రాజ్ శంకరయ్య, ఏఈ లు అనుదీప్,వరలక్ష్మి ్రి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నవోదయ ఫలితాలలో మెరిసిన కృష్ణవేణి వికాసాలు

రామగిరి ప్రభాతవార్త:



2026..27 విద్యా సంవత్సరం నకు జవహర్ నవోదయ విద్యాలయ 6వ తరగతి ప్రవేశ అర్హత పరీక్షలో రామగిరి మండలం కల్వచర్ల లోని కృష్ణవేణి వికాసాలు అర్హత సాధించి సీటు సాధించుకున్నారు. కృష్ణవేణి వికాసాలు నవోదయ విద్యాలయ అర్హత సాధించి, సీటు సాధించిన బోడిగే ప్రజ్ఞయ, గరిగంటి మురారి, బాలసాని హార్దిక్ లను పాఠశాల ఆవరణలో శుక్రవారం కరస్పాండెంట్ చందుపట్ల.తిరుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు బర్ల.శ్రీనివాస్ అభినందించారు. నవోదయ ప్రవేశ పరీక్షలో అర్హత సాధించడం మామూలు విషయం కాదని దానికి ఎంతో శ్రమించాలని అలా కష్టపడి అర్హత సాధించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పాఠశాలకు అలాగే మీ గ్రామానికి మంచి పేరు తీసుకువచ్చారని విద్యార్థులను కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ శ్రీధర్ బాబు, రంజిత్ రెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# భక్తి భావంతో ముందుకొచ్చిన దాతలు

ఆదివరాహస్వామి ఆలయానికి లక్ష రూపాయల విరాళం

రామగిరి ప్రభాతవార్త:



కమాన్‌పూర్ మండల కేంద్రంలోని శ్రీ స్వయంభు ఆదివరాహస్వామి ఆలయ అభివృద్ధి కోసం భక్తుల నుంచి విరాళాలు అందుతున్నాయి. ఈ క్రమంలో కరీంనగర్ జిల్లా కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామానికి చెందిన గుజ్జ నివేదిత – సుధాకర్ రావు దంపతులు రూ.1,00,016(ఒక లక్ష 16 రూపాయలు)లను ఆలయ అభివృద్ధి నిమిత్తం విరాళంగా అందజేశారు.శుక్రవారం ఆలయాన్ని దర్శించుకున్న వారి కుటుంబం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం విరాళాన్ని కమాన్‌పూర్ గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ చేతికి అందజేశారు. ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించడం పట్ల దాతలు సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ, గుజ్జ నివేదిత – సుధాకర్ రావు దంపతులు చూపిన సేవాభావం అభినందనీయం అని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధి సామూహిక బాధ్యతగా ప్రతి భక్తుడు భావించాలని, ఇలాంటి దాతల సహకారంతోనే ఆలయాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లగలమని తెలిపారు. ఇకమీదట కూడా భక్తులు ముందుకు వచ్చి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని, ఆలయానికి అవసరమైన సదుపాయాల విస్తరణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు , పైప్‌లైన్ కు ఎలాంటి నష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలి

కొత్త రోడ్డు రక్షణ పై కాంగ్రెస్ నాయకులు ఆందోళన

**రామగిరి ప్రభాతవార్త** రామగిరి మండలం, కల్వచర్ల గ్రామంలో ఇటీవల నిర్మించిన 18 ఫీట్ల వెడల్పు రోడ్డు రక్షణపై తక్షణమే చర్యలు తీసుకోవాలని గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం రామగిరి మండల ఎంపిడిఓ, బద్రి శైలజ రాణి మరియు గ్రామ సెక్రటరీ శ్రీధర్ కు వినతి పత్రంఅందజేశారు .అనంతరం మాట్లాడుతూ గ్రామ ప్రజల దీర్ఘకాలిక రవాణా సమస్యలను దృష్టిలో ఉంచుకుని, రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో సుమారు రూ. 2.6 కోట్ల వ్యయంతో ఈ రహదారి నిర్మాణం చేపట్టడం జరిగిందని,ప్రస్తుతం అదే రోడ్డు పక్కన వాటర్ పైప్‌లైన్ పనుల నిమిత్తం తవ్వకాలు కొనసాగుతున్నాయి. ఈ తవ్వకాల వల్ల కొత్తగా నిర్మించిన రోడ్డు దెబ్బతినే ప్రమాదం ఉందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ముఖ్యంగా వర్షాకాలంలో మరియు భారీ వాహనాల రాకపోకల సమయంలో రోడ్డు కుంగిపోవడం లేదా కూలిపోవడం వంటి ప్రమాదాలు తలెత్తే అవకాశముందని వారు పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో, పైప్‌లైన్ పనులను రోడ్డు నుండి కొంత దూరంగా మార్చి వేయాలని, అలాగే ఇప్పటికే తవ్విన ప్రాంతాలను సిమెంట్ కంకరతో బలంగా పూడ్చి రోడ్డును పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు. రోడ్డు మరియు పైప్‌లైన్ రెండింటికీ భవిష్యత్తులో ఎలాంటి నష్టం కలగకుండా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ విషయంపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.లేనిచో ఇట్టి విషయాన్ని రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు మరియు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రెండ్ల కృష్ణమూర్తి, సీనియర్ నాయకులు ఒర్రె సదయ్య,వీరబోయిన రాజమోళి,కోలిపాక సత్తయ్య,బూడిద రాజేందర్,గొట్టిముక్కల మల్లేష్ గౌడ్, ఆసం రాజు,జంగిలి సదానందం,మేకల మారుతి,మామిడి హరీష్ తదితరులు పాల్గొన్నారు.